# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




To All our YOUTH MEMBERS.

HAPPY HOLIDAYS

[redacted]


Non-Profit Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]


JUNE 1991

Address Correction Requested

# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సార్వత్రిక పత్రిక

సంపుటి: 8 జూన్ 1991 సంచిక: 6

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Srilata Rao - Shah
(718) 720-5632

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.

## మా మాట:

మన తెలుగు జ్యోతి సంపాదకులు, శ్రీ కిడాంబి రఘునాథ్ గారు. ఇండియా వెళ్ళిన కారణంగా, ఈ సంచికను ప్రచురించే బాధ్యత శ్రీ చారిగారు తీసికొనవలసి వచ్చింది.

June 16 న న్యూయార్క్‌లో శ్రీ శివప్రసాద్ గారి సంగీత కార్యక్రమాన్ని మీరంతా వచ్చి జయప్రదం గావిస్తారని ఆశిస్తున్నాము.

ఈ మధ్య అయిన, మన మాజీ ప్రధాని, శ్రీ రాజీవ్ గాంధీ హత్య, మన దేశంలో శాంతి పురోగమనం కోరుతానే మనకి చాలా బాధ కల్గించింది. ఈ హత్యకి కారణం తెలియ వచ్చు. హంతకులు పట్టు బడవచ్చు... కానీ పోయిన ప్రాణం తిరిగి రాదు. ప్రజా సామ్య ప్రభుత్వాలు, "ఎన్నికలు" అనే ఆయుధాన్ని ఇచ్చినప్పటికీ, ప్రజలలో కొందరు తుపాకుల ఉపయోగించాలనుకొండం శోచనీయం.

ఈ నెలలో మన సభ్యులు చాలా మంది ఇండియాకు వెళ్తున్నారు. అక్కడ అలజడులు లేకుండా, వారి ప్రయాణం సుఖంగా జరుగుతుందని ఆశిస్తున్నాము.

మూర్తి భవరాజు.

## విషయసూచిక

మా మాట . . . . . . . . . . . .
లక్కీ టికెట్ ... చెరుకు రంగ వేంకట శాస్త్రి . . . . . . . . 3
కళ్యాణ రేఖ ... మొవ్వ వృషాద్రిపతి - - - . . 5
ముక్కుతో తల్పం .... పులివెంటి కృష్ణశెట్టి - - - - . . 6
Telugu Jyothi 20 questions ... K.V. Rao - - - . . 9
సూర్యవిజయుడు --- మంచికంటి అన్నపూర్ణ - - - - 11
దారలబండ ---. గోపరాజు నాగేశ్వరరావు - - - - . 12
ఓ వారం కథ - - - - - - - - - - 13
జోహార్ వచన రచనకు మేస్త్రి --- ఎమ్వీయల్ - - - - - 17
news - - - - - - - - - 19
K. Sivaprasad's tour - - - - - - - 19
తలవంచుకోవడం --- Dr. M.N. మోహన్ - - . 20
వింత ప్రశ్నలు . - - - - - - - - . 20
ఉస్తైన నిధి --- K.V. మధుసూదనరావు --- 21
సొంత బుద్ధి ... P. జగన్నాధరావు - - - . 21
పొడుపుకథలు -- S.N. రసూల్ - - - - - - 21
పిల్లల లోకం ... K. వీరభద్రుడు — - . 23
భావయోగసిద్ధుడు - - - - - - 25
కలవరం --- ఒప్పిలి అర్జున్ - - - - - - 26
ప్రార్థన ---- E.V. రాఘవరావ్ - — - - 27
- - - - - - - - - - - - 29
Matrimonial - - - - - - 30
ముత్యాలవాన - - - - - - 31
[illegible]
ఆహుతి - — - (శ్రీ మధురిక - - - - . . 33
Answers to T.J's Questions ---- K.V. Rao - - - 37

EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

================================

ADVERTISEMENT DONATIONS:
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

******************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# ఖ్లీ డౌటిక్

నర్సింగ్ హోంలో ఫోన్ మోగింది.

"యస్. డాక్టర్ రమాకాంత్ స్పీకింగ్"

"నమస్కారం డాక్టర్, నేను శ్యామలరావు గారి భార్యని. మాలతిని" "చెప్పండి, ఏమిటి విషయం?"

"మీరొక్కసారి మా ఇంటికి రావాలి"

"ఇప్పుడా?"

"కాదు. మా వారు లేనప్పుడు రావాలి. అప్పుడైతే మనసు విప్పి..."

"మనస్సు విప్పి చెపుతారా- అంత సీక్రెట్ జబ్బా? సరే.. ఎప్పుడు రమ్మంటారు?"

"రేపు. వారు టూర్ వెళ్తున్నారు. వారం దాకా రారు. వారు వెళ్ళగానే మీకు ఫోన్ చేస్తాను"

"నాకు రాత్రి 9 తర్వాత గానీ వీలుపడదు"

"అప్పుడే రావాలి. పగలు నౌకరులు వాళ్ళు వుంటారు. అప్పుడయితే బాబు కూడా నిద్రపోతాడు"

"ఓ.కె. రేపు రాత్రి వస్తాను" ఫోన్ పెట్టేశాడు డాక్టర్ రమాకాంత్.

మర్నాడు భర్త వూరికి పోగానే మాలతి ఫోన్ చేసింది.

డాక్టరు బయల్దేరాడు. ఎన్నో వూహలు ఆయన్ను మెలికలు తిప్పుతున్నా, కారు మెలికలు తిరిగి యాక్సిడెంటు కాకుండా మాలతి వాకిట్లో ఆగింది. తెల్ల చీరె, మల్లె పూలతో వాకిట్లో నిలబడి స్వాగతం చెప్పింది మాలతి. మేడ మీదికి తీసికెళ్ళింది. హాల్లో సోఫాలో కూచున్నాడు. తలుపులు లోపల గడియ పెట్టింది. సినిమాలో రేపు సీను వూహిస్తున్నాడు డాక్టరు రమాకాంత్.

"ఛా, ఛా పెద్ద బిజినెస్ మాగ్నెట్ భార్య మాలతి. పైగా శ్యామలరావు చాలా అందమైనవాడు. ఇంత చదువు చదివి ఫూల్ లాగా ఆలోచిస్తున్నానేమిటి?" అనుకున్నాడు డాక్టరు. కానీ, విషయమేమిటి అని అడిగితే తన మగసిరి థర్మామీటరు 'జీరో'కి పడిపోతుందని వూరుకున్నాడు. తన కోటు గుండీలు మాత్రం తీశాడు.

"ఉక్క పోస్తోందా! ఏ.సి. రూంలోకి పోదాం." అంది.

"అక్కర్లేదు, చెప్పండి" అన్నాడు.

"ఏం లేదు డాక్టరుగారూ! బాబుకు అయిదేళ్ళు వచ్చాయి. మా వారు నేను కాపరానికొచ్చిన కొత్తల్లో ఒక ఫ్లాస్కు నిండా ద్రాక్ష, ఒక దాని నిండా బాదం ఖీరు, ఒక ఫ్లాస్కు నిండా 'టీ' బెడ్ రూం నిండా పెట్టుకుని, అత్రేయులా ఏదో సృష్టిస్తానని తాను నిద్రపోరు, నన్ను నిద్రపోనిచ్చేవారు కాదు. ఫలితం బాబు పుట్టాడు. ఈ మధ్య రెండు మూడేళ్ల నించి పడక మారింది. మూడో ఫ్యాక్టరీ కట్టి కోటీశ్వరుడనిపించుకున్నారు.

ఇప్పుడు రాత్రి వేళ కన్ను మూయరు, నన్ను మాత్రం మేలుకోనీరు. గంట గంటకీ కిందకి దిగి పెరట్లో గెస్ట్ హౌస్ పక్కన అవుట్ హౌసుకు వెళ్తారు. అలికిడికి నాకు మెలుకువ వస్తే పడుకునేదాకా చివాట్లు పెడ్తారు" అంది మాలతి.

"అవుట్ హౌస్‌లో వయసొచ్చిన సర్వెంట్ మెయిడ్ వుందా? లేక వుండేదా?" ప్రశ్నించాడు డాక్టర్.

"వుండేది. చాలా అందమైంది. అది ఇంట్లో పని చేస్తుంటే నాకే దాన్ని ముద్దెట్టుకోవాలని పించేది. ఏ వేళప్పుడు మా వారి గుండెల్లో గుడి కట్టుకుంటుందో అని పది వేలు ఖర్చు పెట్టి దాని పెళ్ళి చేసి 'పేదల పెన్నిధి' అని బిరుదు పొందాను"

"మీరు ఒకరాత్రి డిటెక్టివ్ లాగా ఏ పొదల చాటునో పొంచి చూడాల్సింది" అన్నాడు డాక్టర్.

"చూశాను. కాని ఒక్క పురుగు కనిపించలేదు. రాలిన పూలు లేవు. అక్కడున్న బెడ్ నలగలేదు, సెంటు వాసన రాలేదు. అగరు వత్తుల వాసన వుంది. ఒకటే వెలుగుతోంది" అంది మాలతి.

"అయితే తేలిపోయింది. అక్కడ ఖచ్చితంగా మరో స్త్రీ వుంది. శ్యామలరావు ఆమె వలలో చిక్కాడు. ఆమె పేరు లక్ష్మి."

"మీకు తెలుసా మా వారి కథ?"

"యస్. ఆమె మనిషి రూపంలో వుండదు. నల్లగా వుంటుంది. దాని పేరే బ్లాక్ మనీ.

ఆయన గుప్తంగా దాచి వుంటాడు. పిచ్చి మాలతి దేవి! గో అండ్ స్లీప్ హేపిలీ... హేవ్ స్వీట్ డ్రీమ్స్"

అని డాక్టర్ చెప్పి వెళ్ళాడు. మాలతి ఆశ్చర్యంలో మునిగింది. హాయిగా గుండె మీద దిండుతో నిద్ర పోయింది.

-చెరువు ఆంజనేయశాస్త్రి


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj
The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372

While You Are in India Visit:
JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636

Jewels de Paragon

JEWELRY PIONEERS IN U.S.A. & INDIA




**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

***The Fastest Way For Your Savings To Grow...***

**Earn highest interest**

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

**Fast, efficient service**

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

**It's easy to bank with SBI**

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

**You can benefit by banking with SBI**

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# The 8th North America Telugu Conference

## July 5 - 6, 1991

## The World Congress Center, Atlanta, Ga.

## మనసంస్కృతి - మనప్రగతి

## "Our Culture - Our Progress"

Keynote Speaker: Sri Ramoji Rao, Chief editor of *Eenadu*
Distnguised Guest: Hon'ble Abid Hussain,Indian Ambassador to USA
Visiting Movie Artists: Murali Mohan, Gummadi, Satyanarayana, Sarat Babu, Janaki, Rallapalli and others
Visiting Scholars and Poets from Andhra Pradesh; Music concert by Smt. Vedavathi Prabhakar and Party; *Ashtavadhanam* by Sri Medasani Mohan

*** Performances by Telugu artists from North America * Telugu America Pageant * Panel discussions for youth and Adults * Alumni Meetings * Youth Mixer * Exhibits ***

### Commercial Exhibits

The rental rates are $300,$500, and $1,000 per booth depending upon the size and location . Those who are interested in renting a booth to sell jewelry, sarees, arts and crafts can call Smt. Sheela Lingam at (404) 882-8596.

### Art Exhibits

Entries of paintings or drawings and photographs from youth and adults are invited . Prizes will be awarded for the best entries. For additional information, please contact Sri Rama Rao Meka at (404) 643-7576.

### Souvenir

Advertisements are invited for publication in the conference souvenir.The rates are as follows: Back Cover - $1,000, Inside front cover - $750, Inside back cover-$750, Full page - $350, Half Page - $200. Finished page size is 8.5" X 11". Please send the camera ready copy with a check payable to the 8th North America Telugu Conference. For further information on Souvenir, please call Sri P.Ravi Sarma (404) 491-9305

### Hotel Reservations

Please call the Omni Hotel directly at (404) 659-0000 or (800) THE OMNI and ask for special rates for TANA conference .

### Cultural Programs

Those who wish to particpate in the cultural programs must call as early as possible and make the necessary arrangements. We particularly solicit entries by our talented children and youth. For further Information, please call Smt. P. Seshu Sarma (404) 491-9305

### Registration and Donation

| | |
|---|---|
| Grand Benefactor(includes Registration): | $1000 or more |
| Benefactor(includes Registration): | $500 |
| Early Family Registration(post marked by 4/30/91) | $160 |
| Early Single registration(post marked by 4/30/91) | $50 |
| Family Registration(after 4/30/91) | $200 |
| Single Registration(after 4/30/91) | $60 |

For Further Information Call
**Convenor: Mangaraju Vanapalli (404) 471-7928**
**Co-Convenor: Ranakumar Nadella (404) 973-0436**
**Co-Convenor: T.Ramachandra Reddy (404) 863-5558**
P.O.Box 870250 Morrow, Georgia 30287-0250

## కల్యాణ రేఖ

పసిపాపల దరహాసము
పసివాడని దీపకళికా ప్రమదా కరయుగుల్
పసిమిగల లేత తీవియ
అసదృశముగ వెల్గు పర్వమమరుత సతమై.

జగతిని ముంచిన చీకటి
పొగ బాప మతాబు చిచ్చుబుడ్డులు వాలున్
వగ నీ హృదయము నిండిన
[illegible] చీకటి [illegible] దింకన్.

పారతంత్ర్య రక్షా బంధిత భారత
మాతా-దుఃఖ భరము మాసెగా
స్వేచ్ఛ పొందె శృంఖలాబద్ధయౌ
భరత మాత నవ ప్రభలి నేడు.

జగతి ముంచిన చీకటి పాయలేదు
వెలుగు దివ్వెల ముత్యాల జలుగు చాలు
నాయకుల తిట్లు జడివాన ప్రాయమదరు
చితుల చీకట్లు పొర్లేదు తెలుపు కందె?
మనల అరిన బ్రదుకు మంటలలోన
[illegible] ముధాకణం [illegible]
అపుడె దీపావళి పర్వ మవతరించు
నంతదాక అమావాస్య యగు నిజంబు.

రాజకీయపు వ్యాపార రంగమందు
మసిడి పూవులు పూయించి వానివేత
ప్రజల గొను నాయక రాజులిండ్ల
నిత్య దీపావళి శోభ నెగడుగాదె.

వారి యున్నతి కెల్ల నాధారమైన
బడుగు జీవుల బ్రదుకుల నడుగంటుగున
పరలు కడకండ్ల ముండ్లమ బావుదాక
రాదు దీపావళి అమావ రాత్రి యద్ది.

ప్రతి గృహంబున శాంతి సౌభాగ్యలక్ష్మి
వెలుగు పూవులు చిమ్ముచు నిలిచెనేని
దివ్య దీపావళి పోస భవ్య రేఖ
దినదినంబును కల్యాణ తిలక రేఖ.

—మొవ్వ వృషాద్రిపతి

## ప్రవాసి

అనంత
ఏకాంతవాసిని నేను
నిరంతర
నిశ్శబ్ద నివాసిని నేను
భాషరాని దేశంలో
ప్రవాసిని నేను

—జో[illegible]

# మా ఊరి తత్త్వం

● పులికంటి కృష్ణారెడ్డి

ఆ పొద్దు నాకొక జాబొచ్చింది.

"ఓ యబ్బా! ముంతకాళ్లొచ్చినట్టు దీన్నొక యింతల్లో యింతగా సెప్పకుంటా వుండావే? అప్పిటికి నీకొక్కడికేనా జాబొచ్చింది. నువ్వు పోస్టల్ డిపార్ట్‌మెంట్ దాంట్లో పన్జేస్తావుండే ఉద్దోగస్తులందురు నీ కోసరవే ఉణ్ణిట్టుగా వుండాదే? అంటా కేవలం జేసి పారేయబాకండి. అబ్బరంగా బిడ్డె పుట్టే గెడ్డపారెత్తుకోండి సెవులుకుద్దాం! అన్నెట్టుండాదని ఎక్కిరించబాకండి. సెప్పేది సెద్దగా యినిపించుకోండి. మల్లా గావాలంటే మీ యబ్బతోడు. మీ తలపాదు!



నువ్వు సెప్పేదేంది? మేవు యినిపించుకుండేదేందవి కొట్టి పారేయబాకండి. అయినా అదీ వాయువే గదా? వాదే వుండాది. ఈ పీవలో యారాళంగా వుండే రాళ్లా రప్పల్లో ఒక రప్పవు. వీళ్లే లేవి బాయిలో కప్పవు. తిండికి లేకండా 'అలో రావసెంద్రా'! అంటా అలవటించే బీదా బిక్కి సేతిలో దుంకపడివ సిప్పవు, పుడింగంటే అర్తం గూడా తెలవకుండా పాదు కూతలు కూసే పరుంబోకువు!

అటువంటోడి సేతి కొక్క జాబొచ్చిందంటే యింకేవుండాది? కుక్క వోటికి ఎవిక దొరికివట్టే గదా? అదా ఎవికవు యిడ్సిపెట్లేదు. అట్టవి కొరక లేందు. అందాజుగా ఆ కుక్క మాదిరైపోయ వాగెతి!

ఎవుడి కతవ్నా ఎట్టేవ్నా పోనీ గానీ మరీ ఆ పోస్టాపీసులో వుండాడొక వాయాలు. ఈడ్పీడ్పి కొలిస్తే జొవకు వాలుగడ్డేళ్ల తక్కువగావే వుంటాదు. పేరు సుబ్రాయపిల్ల. కర్న వోదుగదా వాయాలు. మణిపికి మాంత వయవ పెగ్గి. మల్లా అవుపిస్తే సాలు. మావా! అంటా శావా మరేద వొలకబోస్తాదు. ఈ ప్రెబుత్వం

ప్రైజు

"మమ్మీ నాకు స్కూల్లో కోడికి మూడు కాళ్ళు అవి చెప్పినందుకు ప్రైజ్ ఇచ్చారు"

"కోడికి రెండేనవి చెప్పలేకపోయావా?"

"అదెట్లా? అందరూ నాలుగవి చెప్పారు మరి"

హిమజారమణ

యాయంలకు వేయంలకు కూడా తోగ్గోసి మన్నం బెట్టంగా పరిపాయ. లేకుండా బోతే పట్టేదానికే పగ్గా లుండవనిపిస్తింది. మరీ వాడైతే - 'ఆ! నీ మొకానికి జాబెవుడు రాస్తాళ్లే? అట్టా మాదిర తల మాసినోడు ఎవుడైనా రాస్తే తెచ్చి మీ యింటి కాళ్లే యిస్తాం గదా? గవర్నమెంటోళ్లు మా కెందుకు జీతాలిస్తా వుండేది? మన్వెందుకు ఈన్నెగొడ్డు యింటిముట్టా పెళ్లు ముట్టా తిరిగినట్టు పోస్టాపీసు ముట్టూరా తిరిగేది? అంటా కసిరికొట్టావుండె.

అటుమంటోడు నేను పోస్టాపీసు కాడికి పొయ్యేకుందికి నవ్వతా కడగా ఎత్తి పెట్టుణ్ణె జాబొగిబెత్తి నాసేతికిస్తే యింక నేనేనయిపోవాల? ఆ పోస్ట్ మేన్ నాకంటి కొక సియుంమాదిరి అగుపిస్తా వుంటే ఆ జాబు ఆయన సేతులారా యిస్తావుండే సట్టిపికట్టు మాదిర్తో తీసుకుంటి.

ఆ జాబు సేతిలో కొస్తానే అట్టా యిట్టా కదలకుండా ఆణ్ణే నిలబడుకోని సదువుకుణ్ణా! దోవలో నడస్తానే సదువుకుంటా వొచ్చినా. ఇంటి కొచ్చినా కన్నా ఆడబారేసుంటే సరిపోలా? అదెట్టా పారేసేది? అప్పడే సెప్పనే సెప్తిని గదా? కుక్క నోటికి ఎనిక మాదిర్తో అయింది నా కతని!

ఇంట్లో కూసోని కూడా మాట మాటకు ఆ జాబెత్తి సదువుకుంటా వుంటే అది మా బాశాలి కంట్లో పడె!

బతుకులో అప్పిటికే ఆసె సందేహం నాకు సాణ సంగటంగా రూపకారం అయిపొయ్యుండాది. అందుకే —

"ఎవ్వు రాసిందా జాబు?" అనడిగె.

సెపేయచ్చుగదా? అహ! అడగతానే సెప్పేస్తే ఎట్టా? నాగిటని రొండని పించుకోకుండాబోతే అదొక జలమ్మా? జలమానికి పెన్నె సీడనా? అందుకే నీకెందుకు అంటా కసిరికొడ్తి.

మీరు నిజం జెప్పినా యింటారు. అపద్దం జెప్పినా యింటారు. ఆ మాట్తో గూడా ఆడెవురో ఒక యింటానె జగడ నెట్టొస్తింది. జంగనయ్యా? అంటే బిచ్చంబెట్టే బొచ్చు ముండా! అన్నాడంట. అట్టా మాదిరైపాయ నాగెతి!

"ఎట్టెట్టా? నాకెందుకా? నాకే గాకుండా బోతే యింకే నా సవతిగ్గానొల్సొచ్చిందే? మొగుడి కొచ్చిన జాబు కత పెండ్లానికి తెలనకూడ్దంటే నాడేం మొగుడు? అదేం పెండ్లానే? సెప్పే! ఏ నా సవతి రాసిందే ఆ జాబు? - అంత అక్కరగా సదవతా వుండావు?" అంటాలగుసుకుందె.

నేను యింకా కొంచిం బిగుసుకుంటి!

"అహ! నాకు తెలనకుండా అడగతా ఉండా. ఈ ప్రెబుత్వం ఆస్తి హక్కును ఆడోళ్లకందురికీ యిచ్చి నట్టుగా మొగుళ్ల కొచ్చిన జాబులన్నీ పెండ్లాలకు తెలవాలని పట్టం గిట్టం జేసిపారేసిందా? అట్టయితే ముందుగా నువ్వు ఎలబారు. మీ యమ్మగారింటి మింద సదు. ఆస్తిలో సగం సంచుకొ్రనా. మల్లా గావాలంటే ఈ జాబు సేతికిమ్మాడస్తా. నీ యిష్టం వొచ్చినంత సేపు సదువుకో. నాకే అబ్బెంతరం లేదు!"

> ఆ పిచ్చికుక్క ఊళ్ళో వుంటే మీరంతా ఏం జేస్తావుణ్ణేట్టురా? అసలు కుక్కలతో సదేదే అగ సాట్టుగా వుంటే! పిచ్చి కుక్కల్తో సదేదంటే మాట్లా? ఈ పొద్దు యీ పిల్లగాన్ని కరిస్తే రేపు యింగొకన్ని కరిస్తింది...

"నారె నారె నారె! మొగోడంటే మన్వేరా నా బంగారి మొగడా! నాగిటేసారిగా యాడికేడి కేసినావురా? అయినా యిన్నేండ్లు కాపరం జేసి యింత మంది బిడ్డల్ను కనుక్కోని యిప్పడు బొయ్ నాళ్లను ఆస్తి పంచీమని అడగాలంటే నీకు సిగ్గులేకుండా బోతే నాకన్నా సిగ్గుండక్కర్లే?"

"సిగ్గు! దాన్నిడ్సి పెట్టేసి ఎంత బాదపడ్తే యింత మంది బిడ్డలు ఈ దేశ జనాభాలో సేర్నారో నీకు తెలనదంటే? ఇంక నేనేడబోయ్ సావాల? ఎవుడ్తో బొయ్ సెప్పుకోవాల?" అని అందామనుకోని నోటి దాకా నస్తే మింగుకోని -

"ఈ లోకంలో సిగ్గిడ్సి పెట్టేసిన్నా కొడుకులేనే సీకు సింతా లేకండా బతకతా వుండేది. ఈదికి పెద్దోళ్లెవరే? యిడ్సేసినోళ్లే గదే! 'సిగ్గు... అబిమానపు ... మట్టూ మరేద ... అంటా మాట్లాడే యెదవలంతా ఆ పూట కాపూట లొట్టే గొట్టుకుంటా వుండార్లేయే!'

"ఇదే నన్నా కొంపా? కోరట్టా?" అంటూ మా సిన్నపిల్ల సీన్లో కొచ్చె.

ఆ షిన్న పిల్ల సీన్లోకొచ్చిందంటే తెరపడి పోవాల్సిందే! ఎందుకంటే -

దానికి ముక్కు మీదనే కోపం. ఒగిటంటే తక్కువ. రొండంటే జాస్తి. అబ్బని సూసేదిలే.

> **తేడా**
>
> పెద్ద మనిషి:—అప్పు ఇచ్చిన వాడికీ, పుచ్చుకున్న వాడికీ తేడా ఏమిటి?
>
> మరో పెద్ద మనిషి:—అప్పు యిచ్చిన వాడికి జ్ఞాపక శక్తి ఎక్కువ. పుచ్చుకున్న వాడికి జ్ఞాపకశక్తి తక్కువ.
>
> —భువన, మద్రాసు

అమ్మని ఎంచేదిలే. పట్టుకుణ్ణిందంటే సిన్నప్పుడు అమ్మలో అమ్మమ్మలో పోసిన వజతో కూడా నొదిలి పోవాల్సిందే! అందుకని ఆ అమ్మిని మంచి జేసుకుందామని-

"సూడమ్మా! ఎంగ్రెడ్డి జాబురాస్తే ఏ నా సవతి రాసిందని గిచ్చి జగడానికీడస్తా వుండాది. మీ యమ్మ! తెల్లార్తో యింకా సనీ పాటా లేనట్టుగా!"

మా బాశాలి కల్లా నొకమాదిర్జూస్తా పురెక్కించేకుందికి -

"ఆ మాట అప్పడే జెప్పి యాద్సుంటే పోలా?" అంటా మూతి ముప్పై ఆరు తిప్పలు తిప్పె మా బాశాలి.

కావాలనుకోని తిప్పినా మూతి అన్ని నొంపులెట్టా తిరిగిందబ్బా? అనుకుంటూనే మా బాశాలి కత ఆడికిడ్సి పెట్టేసి మల్లా జాబుమింద దుష్టి పెడ్తి.

"అన్నా! సిలగోణ్ణి కుక్క కర్సింది. అది గూడా పిచ్చి కుక్కంటా వుండారు. దానికేనో శానా సూదు లెయ్ సించాలంట్నే! నేనెలబారొస్తా వుండా. నువ్వొక ఏడూళ్ల మణిగోడివి. ఈ పొద్దు పుత్తూరంటే రేపు సిత్తూరంటావు. అట్టా మాదిరి యాడికీ పోవద్దు సామీ, నీకు పుణ్ణెవుంటింది. సిలగోడికి సూదులెయ్ సించె ఏర్పాటేందో సూసినాక మల్లా గావాలంటే నీ యబ్బతోడు. యాడికన్నాబో. నీకు తెలనన్దేవుండాది? ఉప్పు గల్లు మాదిరి నీడొకడే గదా? అటుమంటోడికి రారాని కష్టనొచ్చె. ఈ కష్టెమ్నుంచి ఎత్తట్టా గెడ్డన బారేస్తే సచ్చి నీ కడపన పుట్తా. నొస్తావుండ గదా? అన్నీ నేర్లో మాట్లాడుకుందాం!"

ఈ నాలుగ్గీట్లు నలబైమాట్లు సదినే కుందికి ఎంగ్రెడ్డి కత సప్పజల్లారిపాయ. వాడి కొడుకును కుక్క కర్సిన కత కప్పడిని పాయ. నా మణుసు మా ఊరికి మిందికి మల్లె!

మా ఊరంటే సటపట నయిన్దేనిగాదు!

ఆ ఊళ్లో మత్తేబులుంటారు. వాళ్ల మోసే తల కింద నీళ్లు తాగతావుండే మామూలు జనం వుండారు.

మేగాల్లో నీళ్లు దెచ్చే మొగలాయిలుండారు. ఎదిటోణ్ణడికి శారదంటే శారదు మంచినీళ్లు పుట్టించుకోలేని అంబేదుగులుండారు.

తడి గుడ్డల్తో గొంతులు కోసే మొగలాయిలుండారు. అట్టా కోస్తా వుంటే సూస్తా గమ్ముమండే కోసనాయాండ్లుండారు.

దేవుడేదుండాడని ఎగటాయించి మాట్లాడే వాళ్లుండారు. కనిపించిన రాతికి రప్పకు, పెట్టుకు పుట్టకు మొక్కే ఎర్రి ఎంగళప్పలుండారు.

నోట్తో నవ్వతా నొసిట్తో ఎక్కిరించే అతి తెలివి నాయాండ్లుండారు. నోరూ నాయీ రొండూ లేని దమ్మిడికి కొరగాని దద్దమ్మ లుండారు.

తంటలు బెట్టే వుంట తేరకతినే తగరారు మణసులుండారు. తగరారంటే ఆనడ దూరాన నిలబడి తనాసా జూసేవాళ్లుండారు.

మాటల్తోనే మసిబూసి మారేదు కాయజేసే

వాళ్లుండారు. మాయా మర్మం ఎరగని అమాయకులుండారు.

నీళ్లకవతలికి బొయ్ సెదివేసి వొచ్చినోళ్లుండారు. ఏలిముద్ర ఏసేత్తో ఎయ్యాల్నో తెలవకుండా మణిసిని ఎగాదిగా జూసే ఎర్రోళ్లుండారు.

ఓ యబ్బా! ఊరి మొగదాల గుంట కట్టు మింద సింత మానికింద నిలబడుకోని అయిద్రాబాద్ రాజకీయాలను అరిసేతల్లో డిల్లీ రాజకీయాల్ను ఆ సింత సెట్టుకే కాపుగాయించే సెట్టుకింద వకీళ్లుం దారు. సొగులు మాట్లు సన్నేటు రేత్రి మాట్లు నిద్దర సన్నేటని వైదొలికి పొయ్యే వాళ్లుండారు.

వంచిన నదువెత్తకుండా బూవమ్మతో సొరకలాడే వాళ్లుండారు.

వంచిన తలెత్తకుండా గుంట కట్టమింద, సలవ బండలమింద కూసోని పులిజూదం ఆడే పులవర్లుం దారు.

ఇన్దారం ఎందుగ్గానీ మా ఊళ్లో లేని మణిసి యింక ఈ ఎండలుగాసే బూమండలమ్మీద యాడ గానీ వుండడానికీల్లేదని రొమ్ము గుద్ది కావాలంటే సెప్పచ్చు.

అందుకే సింతసెట్ల కింద అయ్యిస్కూలు తెలుగులో సెప్పాలంటే ఉన్నత సొఠశాల గాలివాటంగా సాగిపోతా వుండాది. అయితే ఆ ఊళ్లో ఒక ఆసిపత్రి మాత్రం లేదు.

ఆసిపత్రి? ఎందుకుండాల? రోగాలు మణుసల గాక్కుండా మాకలకా వస్తాయి? వస్తాయి. వచ్చినవి వొచ్చినట్టే పోకుండా ఎల్లకాలం కూసోనుండ బోతాయా? అని ఆలోసించిన మహన్నబావులు పల్లెలు దేశానికి ఎన్నినికలని సాతంత్రం వొచ్చినప్పటు ౦ంచి సెప్తానే వుండారు. మనం యింటానే వుండాం.

సడేలే! ఆదేణ్ణో నొక మారుమూల కొంపలో ఆ దెవుణ్ణో ఒక ఎరిముండ మంత్రి కొదుగ్గాక పొయ. కదాన ఆ మంత్రికి సొయాన గాకుండా పోయ్‌నా ఏల్పిడిన అల్లుడైనా గాక పొయ. వాణ్ణి బొయ్ నొక కుక్క గరిస్తే దానికి ఈ దేశంలో వుండే జనమంతా ఎగబెట్టుకోని పోవాల్నా? పొయ్ ఏం జెయ్యాల? నువ్వు జెప్పేది బలే బాగుండాదే? మణుసులు మణుసుల్నే సంపుకోని సస్తావుంటే కుక్క కర్సిందానికి నువ్వేందో శానా వగస్తా సీది సీదేస్తావుండావే?'' అని మీరంతా అడగతారని నాకు తెల్సు.

మీరు నన్ను, నేను మిమ్మల్ను అడుక్కోవాల్సిందే తప్ప, మనమంతా వొగిటైై ఈ ప్రెబుత్వాల్ను నిల్దీసేటిగా వుంటే మన కర్మ యిట్టా ఎందుగ్గాల్తిందిలే?

అటువుంటి దినం వొగిటొస్తిందని నమ్మకం లేకుండా బొయ్‌నా నమ్మకంగా మా ఎంగ్రెడ్డి మాత్రం వొస్తాడని నాకు తెల్సు.

అయితే ఎప్పుడొస్తాడన్జెప్పేదే శానా కష్టం!

వస్తే ఎంటనే ఎలబారొచ్చేస్తాడు. లేకుండా బోతే ఆ మర్సటి దినం ఆ మర్సటి దినం ఎలబ్రారావచ్చు. అదే సెప్పేదానికిలే. తీరా వచ్చినాక ఏనిరా? యింతా లీశం జేస్తివే? అని అడిగినా నమకో—

''ఏం జెయ్‌మంటావ్ సెప్పన్నా? ఆకుతోట తీగ దించతా వుంటే పిలగోణ్ణి దానెమ్మా నాయాలి కుక్క గర్సె. ఈణ్ణి కుక్క కర్సిందని ఆ తోట్నట్టే నడిమింతరానయిడ్సి పెట్టేసొస్తే మల్లా మా బతుకులు కుక్కలపాలే గదా? అదట్టయ్ పొయ్యే కుందికి మిట్టబాయి కింద మిరప తోట మలమలా మాడిపోతా కంటబడె. దాని కట్టా తడింబుడింగా తడేసే టప్పిటికి దినం తిరిగె. రాగి సైరు నాట్నానికి దుక్కిజేద్దామని బీడు తడి పెట్టుంటినా? అదెండిపోతిందని దాంట్లో మడకలు గట్టే కుందికి యా యాళాయె!'' అంటా నొక రానాయిణం సదగతాడు.

వాడి యిబ్బందులు వాడివైతే యింక ఎదుర్జూసే వాడిబ్బందుండాదే? రావ! రావ! ఆ బాద సగోడిగ్గూడా వొద్దనిపిస్తుంది. అయినా నొక్క దినం పుట్టకుండా బొయ్‌నా అంతకంటే జాస్తిగా నొకిరి కొకరనుకుంటా బతికినోళ్ళం. ఇప్పుదు సనియానికి నొదక్కుండాబోతే ఎట్టని ఎంగ్రెడ్డి కోసరం ఎదుర్జూస్తా కూసుంటి!

''ఇదింకా బలే బాగుండాదే? వొచ్చినోళ్ళకు వండి పెట్టుకుంటూ, రానోళ్లకు ఎదుర్జూస్తా కూసుంటే యా కొంపింక కడతేర్నిట్టే! ఆదెవురో ఎప్పుడో దిగబడబోతాడని ఈ మొగోడు ఎదుర్జూస్తా కూసుండె. అయినా ఆ మాటన్నేల? దానికి రొండు రానేల?'' అంటూ మా బాశాలి శాట్లో గింజలు బోస్తే కోడి ముక్కుతో సొటిక్ సొటిక్‌మని సొడ్సి తిన్నెట్టు సొడస్తా వుండాది.

సీటికి మాటికి దేని మందనో సాటన బెట్టి సొడస్తా వుంటే మా బాశాలి సొదుపు మాట్లేంటా అదసొ దదసొ వాడు రాసిన జాబెత్తి సదువు కుంటా వుంటే వాడు రానే వొచ్చె!

వాడు అడుగు యింట్లో బెట్టానే నే నదుగ్గదిపి! సదరా అబ్బారే! అంటే ఏందన్నో? లేడికి లేసిందే సరుగన్నెట్టుందే యవ్వారం? ఆ ఎర్ర బస్సులో కూలబడొచ్చే కుందికి నదువులే నల్ల బాగులైపొయ. నువ్వు రొంచేపు తట్టుకో సామీ! నీళ్ళోసి నిప్పులో కాటు కొట్టుకోనీ! సొణవట్టా కుదట బన్లే! మల్లా గావాలంటే ఎలబార్దాం!'' అంటూ కూలబడె.

సరే! వాడి మాటెందుగ్గాదనాలని నేను గూడా వాడ్తోగూడానే కూలబడి అవున్రా? పిచ్చి కుక్క ఊళ్ళో వుంటే మీరంతా ఏం జేస్తా ఉన్నేట్టుర్రా? అసలు కుక్కల్తో సడేదే అగసాట్టుగ్గా వుంటే ! పిచ్చి కుక్కల్తో సడేదంటే మాట్లా? ఈ పొద్దు యా పిలగోణ్ణి కరిస్తే రేపు యింగొకణ్ణి ఆ మర్సటి దినం యింగొకణ్ణి కరిస్తింది. ఇట్టా మాదిరి కరస్తా వుంటే ఎంత కాలమని మీరు గాజులు తొడుక్కోని సూస్తా వుంటారా?'' అనడిగే కుందికి—

వాడు నిట్టూర్సెరా నా తండ్రీ! వాడి ముక్కుల్లో గాలి ఊదన బుర్లో ఎలబారి నట్టేల బారె! దగ్గిర దానాదంలో దీసెంగిసెం ఎలగతా ఉణ్ణుంటే మాటలో మలిగిపోను. అంతలావు నిట్టూర్సి మా బాశాలిచ్చిన మంచినీళ్ళు నొక్క గుక్కలో తాగేసి మొకానికి సట్టె సెనట్ను సై సనకంతో తుడ్సేసి! అన్నా! దానికి పిచ్చిగదన్నా? మదం! అనె.

''మదం ముదిర్తే పిచ్చిగానీ లేరా! మీ పిచ్చి గాకుండా బోతే పిచ్చి కుక్కను ఊళ్లో బెట్టుకుని ఎవురైనా కాపరం చేస్తారా?'' అని గూటెస్తి.

'నువ్వడగతా వుండేది బలే బాగుండాదన్నా!'' అయినా ఏం జెయ్‌మంటావు సెప్పు? పోనీ ఆ కుక్క ఊళ్ళో కెట్టొచ్చిందో తెల్సునా?'' అనడిగె.

నాకేం దెల్సు? నన్నెట్టుగ్గా మొకం బెట్టే కుందికి వాడు గెనవించి—

''అట్టా మాదిరొచ్చిన కుక్క యిట్టా మాదిరనితిందని ఎవుడూ కల్లో గూడా అనుకోలేదన్నా? తొలీతగా అది ఊళ్లో అడుగు బెట్నెప్పుదు పిలగోణ్ణి సూణ్ణీ పెద్దోణ్ణి సూణ్ణీ 'కుయ్ కుయ్' మంటా ముందురి కొచ్చేది. ముంగాళ్లను సొదాల మిండికి సొసేది. సాష్టాంగబడి దణ్ణం బెట్టా వుండానన్నిట్టుగా మణిసి మొకం కల్లా సూసేది.ఆ దెబ్బతో మణిసి గుమ్మయిపోతాడు. అయ్యోపాపం! అనుకుంటా దానికల్లా సొస్తే సాలు. ఎట్టా గెనవించేదో గెనవించేది. లేసి తోకాడిస్తా 'కుయ్ కుయ్' మంటా ప్రెదచ్చినం జేసినట్టు మణిసి సుట్టూరా సుట్టుకలాడేది!''

(see p. 11)

> ''మా ఊళ్ళో మత్తేబులుండారు. వాళ్ళ మోసేతల కింద నీళ్ళు తాగతావుండే మామూలు జనం వుండారు. మేగాల్లో నీళ్ళు దెచ్చే మొగరాయులుండారు. ఎదిటోణ్ణడిగి శారదంటే శారదు మంచినీళ్ళు పుట్టేంచుకోలేని అంబేదుగులుండారు.

## ప్రియురాలు

''ప్రపంచ పటాన్ని పట్టుకుని అలా ముద్దులు పెట్టుకుంటావేంటి?'' అడిగాడు 'యాసిన్' సంపత్‌ని. ''అవును. నా ప్రియురాలే నాకు ప్రపంచం'' జవాబిచ్చాడు సంపత్.

కె.ఎల్.డి.జి.గురుప్రకాష్

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi discusses a subject with some 20 interesting questions and answers. This month's subject is the Indian SAREE.(Indian women's typical dress). The saree is a tradition in India and is one of the oldest surviving women's costumes in the world. This lengthy material draped around the waist and passed oever the shoulder is an attire symbolic of the grace of an Indian woman.' Remarkable for its textile creativity, the saree has endured almost in its original form since ancient times and is an apparel of great fascination. The art of saree wearing is steeped in tradition. Saree is a most beautiful expression of elegance and modesty. The coins of King Kumaragupta give evidence that the saree was regarded as the national costume of Indian women. And now the questions on SAREE ......

1. How did the word 'saree' originate ?
2. When did it originate ?
3. Which is the precursor of the saree ?
4. How does the present saree differ from that of the past ?
5. Who wore the traditional Benarsi saree first ?
6. How do Rajasthani women wear the saree ?
7. How do Gujarathi women wear the saree ?
8. How do Tamil Brahmin women wear the saree ?
9. How do Keralites wear the saree ?
10. How do Coorgi women wear the saree ?
11. How do Bengali women wear the saree ?
12. How do Assameese women wear the saree ?
13. Sarees are best made up of what material(s) ?
14. What are Ajantha sarees and where are they from ?
15. Where in India, silk sarees are produced ?
16. What is special about Benarsi saree ?
17. What is special about Chikan saree ?
18. What is special about Kancheepuram saree ?
19. Name some special sarees from Andhra Pradesh.
20. Which is the 'queen' of Indian sarees ?

Answers on page no. 37......


# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles
Chains
Rings
Coins
Bars
Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)**
**Morristown**

## 539-7433

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

VISA




Open For Dinner 7 Days
• • • • •
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
• • • • •
We Arrange For Private Parties, Birthdays, Weddings
• • • • •
Full-Service On & Off-Premise Catering
• • • • •
Parties & Corporate Functions - All Occasions
• • • • •
Complete Take-Out Service

## 50% OFF

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

అదొక విశాలమైన గది. ఆ గదిలో ప్రఖ్యాత లాయర్లు షేర్‌ఖాన్, ఎస్.ఆర్. జైన్, రాజేంద్ర సమావేశమై లాయర్ల నైతిక విలువల మీద చర్చించుకుంటున్నారు. వారికి ఎదురుగా టేబుల్ మీద గాంధీగారి బొమ్మ, మూడు కోతుల బొమ్మ వున్నాయి.

"అసలు కేసులో న్యాయం లేదనిపించినప్పుడు వాడు ఎంత ఇస్తానన్నా సరే వినకుండా ఆ కేసు వదులుకుంటా" నన్నాడు షేర్‌ఖాన్.

"సెక్రటరీ చేత కేసు విని కేసులో న్యాయం ప్రతివాదిది అనిపిస్తే క్లయింట్ ముఖం కూడా చూడకుండా నేను తిరస్కరిస్తాను" అన్నాడు ఎస్.ఆర్. జైన్.

అసలు క్లయింట్ ముఖం చూడగానే కేసు ఎలాంటిదో తనకు తెలుస్తుందని, అది అబద్ధం కేసు అయితే కనీసం మాట్లాడకుండానే చేత్తోనే తిరస్కరించి పంపుతానని చెప్పాడు ప్రఖ్యాత లాయరు రాజేంద్ర.

"ఏం లాభం? కొందరు లాయర్లు పేరు గురించి, డబ్బు గురించి అడ్డమైన కేసుల్ని పట్టి అడ్డదారులు తొక్కుతుంటే మన నీతి ఎవడిక్కావాలి" అన్నాడు షేర్‌ఖాన్.

"అసలు ఈ అడ్డదారులు ముందు మంచి వున్నా కుండి. మా దేవుడు విష్ణుమూర్తి వద్ద జయవిజయులు అనే ద్వారపాలకులు వుండేవారు. వారి మీద మునీశ్వరులకు కోపం వచ్చి 'మీకు ఈ ఉద్యోగం ఊడిపోయి విష్ణుమూర్తికే దూరమగుదురుగాక' అని శపిస్తారు. ఆ సంగతి విష్ణుమూర్తికి విన్నవించుకుని కనికరించమంటారు జయవిజయులు. సరే "ఈ ఉద్యోగం మీకు తిరిగి రావాలంటే ఏడుసార్లు మంచివారుగా, నా భక్తులుగా భూలోకంలో జన్మిస్తారా? లేక మూడుసార్లు చెడ్డవారుగా, నా శత్రువులుగా జన్మిస్తారా?" తేల్చుకోమని వారికి ఒక అవకాశం ఇచ్చాడు.

"వారు వారి స్వార్థం గురించి మూడు జన్మల అడ్డదారినే ఎన్నుకున్నారు. దాని వలన ఎంత జన నష్టం ఎంత మంది బాధపడ్డారో మీకు తెలుసు కదా?"

[redacted]

అన్నాడు రాజేంద్ర.

అంతలో షేర్‌ఖాన్ సెక్రటరీ వచ్చి ఎవరో వచ్చారని చెబితే పంపించమన్నాడు. నలుగురు గెడ్డాలు, తలపాగాలతో వున్న వ్యక్తులు పెద్ద ట్రంకు పెట్టె పట్టుకొని లోపలికి వచ్చారు.

"ఏమిటి సంగతి?" అని అడిగాడు షేర్‌ఖాన్.

"మీకు తెలుసు కదా! మా వూరి మునసబుగారిని ఆయన అంగరక్షకులే చంపారు" అని చెప్పి ఆపాడు ఒకడు.

"ఆ సంగతి తెలియని వాళ్ళెవరుంటారు. వాళ్ళలో ఒకడు చావగా మిగిలిన వాడిప్పుడు జైల్లో వున్నాడు కదా! అయితే ఏమిటి?"

"ఎస్. వాడు నిర్దోషి అని మీరు వాదించాలి. మీరు ఎంత కావాలన్నా ఇస్తాం" ఇదిగో పెట్టెలోని-

"ఆపు! నువ్వు ఇంకేమీ చెప్పనక్కరలేదు. నేను వినను" అని చెవులు మూసుకున్నాడు షేర్‌ఖాన్.

"పోనీ, మీరు" అని ఎస్.ఆర్. జైన్‌ని ప్రశ్నించి పెట్టె మూత తీసి డబ్బు చూపించబోయారు.

"అక్కర్లేదు-వాడు నిర్దోషి అని వాదించి నేను ఆత్మవంచన చేసుకోలేను. నాకు ఆ డబ్బు చూపించనక్కరలేదు" అని కళ్ళు మూసుకున్నాడు జైన్.

"మీరూ" అని రాజేంద్రని అడగబోయి తమాయించుకున్నారు. అతను ఆ చనిపోయిన మహానాయకుడి చేత మతతత్వ పార్టీగా ముద్రపడిన ఒక పార్టీకి నాయకుడు. వాళ్ళే కాదంటే అతనెలా వాదిస్తాడని వెనక్కి తిరగబోయారు.

"ఆగండి నేను వాదిస్తాను. ఆ పెట్టె అక్కడ వుంచి రేపు నా ఆఫీసుకు వచ్చి కలవండి" అన్నాడు రాజేంద్ర. పెట్టె వదలి వాళ్ళు వెళ్ళిపోయారు.

'ఛీ-డబ్బుకు నేను గడ్డి తింటాను కాని, శవాల్ని తిననురా కుక్క' అనుకున్నాడు షేర్‌ఖాన్.

'అమ్మ వెధవా-జయవిజయుల కథలో నీతి ఇలా ఉపయోగించావా!' అని ఆశ్చర్యపోయి చూశాడు జైన్.

తనకు ఇవేమీ పట్టనట్టుగా, 'ఈ కేసుని ఎలా మలుపులు తిప్పి సాగదీసి ఇంకా డబ్బు ఎలా పిండాలా? అని ఆలోచిస్తున్నాడు రాజేంద్ర.

మదిలి: కాశీ అన్నపూర్ణ



వలు వ్యాకతల్వం
From P.8

ఇట్టా మాదిరి వారం తిరగకముందే ఊళ్ళో వాళ్ళందర్నీ మంచి జేసుకుండె!

ఆ ముదిగారంతో దగ్గిర జేర్పే కుందికి మూతుల్నాకేదానికి మొదలుబెట్టె!

"కుక్కలేగాదు యిట్టా జాతి మణుసులు గూడా వుండార్లేరా? నువ్వు జెప్పు!" అంటే—

"అదే గదా సెప్పేది. అయితే నాగటన్నో ముదిగారం కుక్క మూతుల్నాకేదే గానీ తింటా వున్నా అది సేతిలో వున్నా అంత పెత్తేగాని తినేది గాదన్నో!

ఆ దెబ్బతో దాని మంచితనం ఊరంతా యాపించిపాయ

"కుక్కంటే అట్టుండేట్రా? నట్టింట కూసొన బెత్తే ఏవుండాది. నంటింట్లో సొణుకోబెత్తే ఏం వుండాది? కన్నీరు కంటి సూపేగానీ కవళం ఆశిస్తుందా? మల్లా ఊళ్ళో ఉండాయి కుక్కలు! ఎందుకు? యావార్తే సాలు. ఎగరేసుకోని పోతాయి.'

ఊళ్ళో ఏ నోట్లో యిందానన్నా యిదే మాటన్నా!

దినాలు గడ్సె. వారాలు గడ్సె. నెలలు గడ్సె. ఊళ్లో వాళ్ళందురికీ ఆ కుక్కమింద శానా గురి కుదిరె. అది యింట్లో వుంటే తలుపులు మూసేది గూడా మర్సిపోతా వుండ్రి.

ఏంజెయ్ మంటావ్ సెప్పన్నా? దానెమ్మా నాయాల్ది యిట్టా మాదిరి నమ్మించి నమ్మించి తినే దానికి మొదలుబెట్టె ఆ యింట్లో ముద్ద పంకటి తినె. ఈ యింట్లో ముద్ద బెల్లం లగాయించేసె! అంటా వుండంగానే దాని రెట్ట మదం అట్టాసంగా పెరిగిపాయ. ఇప్పుడు సూస్తా సూస్తా వుండంగానే నువ్వు జూస్తే మాత్రం నన్నేం జెయ్‌బోతావులే? అన్నిట్టుగా దొరికింది దొరికినట్టుగానే నోటగ్గర్చుకోని పోతావుండాది. 'ట్టా మాదిరి తినితినీ దానికి బాగా మదనెక్క. నువ్వన్నెట్టుగా మదం ముదిరేకుందికి పిచ్చెక్కినట్టుండాది.

ఇప్పుడిట్టా మాదిరి నరసబెట్టె కరస్తా వుండాది.

"అదేరా నేను అడగతా వుండేది? నరసబెట్టె కరస్తా వుంటే నాయీ నోరూ రెండూ మూసుకని ఎట్టుండార్రా? ఊరాంతా నాగిబైతే 'అదెటువంటి పిచ్చి బట్టిందైనా తప్పించుకోని పోయ్యేదానికి దాని తరవవుతందంటావా?"

"అయితే ఆమాత్రం మాకు తెల్దంటావో?"

"తెలిస్తే ఎందుకు గమ్మునుండార్రా?"

"అన్నా! అది వాళ్ల కుక్కు యిళ్ళ కుక్క గాదన్నా! మన ఎమ్మెల్లే మేనల్లుడి కుక్క గదన్నా? లేకుండా బోతేనా?..."

ఆ మాటినేకుందికి నా నోట్లోమాట నానోట్లోనే వుండిపాయ. నాళ్ళట్నే వుడికిపాయ. అది ఎమ్మెల్లే మేనల్లుడి కుక్క గాకుండా బొయ్యుంటే. ఈళ్ళ ప్రెతాపం. సెనవూరు పేట దాటి పొయ్యుండు. లేకుండానే పాపం! నర్సబెట్టె కరిపించుకుంటా వుంటారు. ఈళ్ల కెట్టా జెప్పాల్నో తోసక రొంచేపు ఆలోసిస్తి! ఆమిందట—

"నిజినే! నిజినేరా ఎంగ్రబెడ్డీ! అది ఎమ్మెల్లే మేనల్లుడి కుక్క గాకుండా యింకెవురి కుక్కయినా అయ్యుంటే దానిగెతి కుక్కల గెతయ్యుండు. ఆడిదాకా బాగానే వుండాది. అయితే యిప్పుడొక సిన్న లిటిగేసనొచ్చి పడెగదరా!"

"లిటిగేసనా? యిప్పుడు మనకేనన్నా బూవులు బావులు కొంటా వుండావా? అమ్మతా వుండావా? పిచ్చి కుక్క గరిస్తే సూది మొందు కేందన్నా లిటిగేసన్!"

"నారే అబ్బోడా! పిచ్చి కుక్క కరిస్తే సూది మొందు లుండాయ్. ఇది సాదారాణ నయిన పిచ్చి కుక్క కాదుగదరా? దీనికి రాజకీయం గాల్దిగిలిందే! ఈ గాల్దిగిల్నె పిచ్చికుక్కలకు సాదారణ పిచ్చి కక్కుల మందు పన్జెయదు గదరా? ఆ మొందు కనిపట్టే దానికి శానామంది శతపోర్తా వుండారు. ఆయరన దాకా వుండాలంటే అబ్బోడిగెతి ఏవయితిందో! ఏవో గదరా? అంటి.

ఎంగ్రబెడ్డి మొకాన కత్తేటుకు నెత్తురు సుక్క లేదు.

నేను మాత్రం కలిగినోడి కుక్క జోలి గ్గూడా పోలేని మా ఊరి తత్త్వానికి రొందు సేతులెత్తి దణ్ణం పెడ్తి!

## వింటాను

నీవెప్పుడూ మీ భార్య మాటే వింటావటగా! అడిగాడు రావుశ్రీ కరుణశ్రీని. "ఎవరన్నా రామాట! నేను టి.వి., రేడియో మాటలు కూడా వింటాను" అమాయకంగా చెప్పాడు కరుణశ్రీ.

కె.ఎల్.డి.జి.గురుప్రకాష్

# దొరల బండ

గోపరాజు నాగేశ్వరరావు.

అన్ని పల్లెటూళ్ళకు మల్లేనే ఆవూళ్ళోనూ ఇంకా ఓ బండరాయుంది. దాన్ని ఎప్పుడు, ఎవరు,ఏ ఘడియలో పాతేరో తెలీదు కానీ తర తరాల పెద్దల్ని మోసి బాగా అరిగి పోయి నునుపుదేలి నిగనిగా మెరుస్తోంది.

స్వతంత్రం రాక పూర్వం ఆ ఊరికి గుర్రాల మీదొచ్చే ఇంగ్లీషుదొరలు చల్లని వేళల్లో ఆ బండరాయి మీదనే కూర్చుని - బండరాయి చుట్టూ నేల మీద కూర్చొని దొరలు చెప్పేది శ్రద్ధగా వింటూ తల లాడించే 'ఇండియా నెధవల' తగవులు తీర్చి తీర్పులు చెప్పేవారట. దాంతో ఆ బండరాయికి 'దొరలబండ' అన్న మరో పేరు స్థిరపడి పోయింది.

ఏ మాటకామాట చెప్పొద్దూ? ఇంగ్లీషు దొరలు అలా ఆ బండరాయి నుంచి ఎన్ని తీర్పులు చెప్పినా న్యాయానికి అన్యాయం చెయ్యలేదనీ, ఇండియావాళ్ళను నెధవలని ఎప్పుడూ అన్లేదనీ - ఆ రోజులు జ్ఞప్తికి తెచ్చుకుంటూ చెప్పేవాడు; రాలిపోయినవాళ్ళు రాలిపోగా వృద్ధులై ఇంకా బతికుండి మూడు కాళ్ళ మీద నడుస్తున్న అప్పటి తరం వాళ్ళు చెప్పే దాని ప్రకారం తెల్లోడు మంచోడు...

బస్తా బియ్యం ఆర్రూపాయిలకు అమ్మించాడనే కాదు 'తమ్ముడు తన వాడైనా ధర్మం చెప్పే 'వాడని మెచ్చుకుంటారు.

అప్పుడెప్పుడో పంటలు కళ్లాల మీదుండగానే శిస్తు వసూళ్లకొచ్చిన రెవిన్యూ దొరవారు పగలంతా ప్రభుత్వ కార్యంలో అలసిపోయి రాత్రికి మాత్రం నరాల తీట తీర్చుకునేందుకు కామాక్షి కూతుర్ని కదిలించేట్ట. ఆ విషయం తెలిసిన కామాక్షి అగ్గి మీద గుగ్గిలమై సదరు విషయాన్ని గ్రామ పెద్ద రంగారావుకు చెప్పిందనీ, దాంతో ఆయన చిరునవ్వు నవ్వి "ఇంగ్లీషు దొరల కంటికి నచ్చడమే మహద్భాగ్యమైతే ఇక వాళ్ళ బాహువుల్లోనే నలగడానికి బ్రహ్మరాతుండాలని" నన్న చెప్పేడు - తనకు అందమైన కూతురు లేనందుకు లోలోపలే ఆనూయపడ్తూ.

రంగారావు చెప్పింది విని కామాక్షి కాండ్రించి ముఖం మీద ఉమ్మింది. అయినా "నెధవ ఇండియా బుద్ధులు" అని సరిపెట్టుకున్నాడు కానీ కామాక్షిని కించిత్తు మాట కూడా అన్లేదు రంగారావు.

వారం రోజులు గడిచాయి.

ఓ రోజెవరో రెవిన్యూ శాఖ జిల్లా దొర మళ్లీ ఆ ఊరొచ్చాడు. అలవాటు ప్రకారం దొరల బండ మీద కూర్చుండి గ్రామస్తుల కష్ట సుఖాలు విచారించాడు.

అత్తెసరు అన్నంలా లోలోపలే కుతకుతా ఉడికి పోతున్న కామాక్షి తాలూకా స్థాయి ఇంగ్లీషు దొర చేసిన ఘనకార్యాన్ని జిల్లా దొరకు మొరపెట్టుకుంది.

అప్పుడు అక్కడే వున్న రంగారావు కామాక్షి కేసి గుర్రుగా చూశాడు.

కామాక్షి కుటుంబానికి ఓ దారి చూపించేందుకు కూతుర్ని దొరతో తొంగో బెట్టమని జాత్యభిమానంతో సలహా ఇస్తే, ఆ ముండ కేకరిచ్చి ముఖం మీదే ఉమ్మేసి పోయింది! అసలీ ఇండియా నెధవలకు విశ్వాసమన్నదే లేదు...

'అయినా... కామాక్షి పిచ్చి కానీ తెల్లోళ్ళకు మాత్రం జాత్యభిమానం వుండదూ? తెల్లవాడి మీద తెల్లవాడు చర్యలు తీసుకుంటాడా...?' అనుకుంటూ రంగారావు దొర చూడకుండా పక్కకు తిరిగి కిసుక్కున నవ్వేడు.

కానీ -

రంగారావు అంచనాలు తప్పని తెలీడానికి ఎంతో సేపుపట్టలేదు. కామాక్షి ఫిర్యాదు అందుకొన్న జిల్లా తెల్ల దొర అక్కడి కక్కడే తాలూకా దొరను సస్పెండు చేసి విచారణకు ఆదేశాలిచ్చాడు.

రంగారావుకు మాత్రం బోల్డు కోపం వచ్చింది. తెల్లవాళ్ళ మీదున్న గౌరవం మొత్తం తడి బట్టతో తుడిచి నట్టు మటుమాయమైంది. 'ఇలాంటి జాత్యభిమానం లేనివాళ్ళకంటే ఆ పార్టీవాళ్ళే నయం' అనుకొని సభ ముగించి దొరవారు పట్నానికీ, ప్రజలంతా ఇళ్ళకూ వెళ్ళిందాకా అక్కడే నిలబడి ఆటు తరువాత మెల్లిగా వెళ్ళి బండరాయి మీద ఠీవిగా కూర్చుని తీవ్రంగా ఆలోచించాడు రంగారావు.

మరి రెండో ప్రపంచ యుద్ధంతో బలహీనపడో, లేక 'క్విట్ ఇండియా' అన్నారని సిగ్గుపడో తెలీదు కానీ తెల్లవాడు మాత్రం ఇండియాను వదలి పెట్టి జండా ఎత్తేసేడు.

1947 ఆగస్టు 15 పొద్దున్నే దేశం మొత్తం స్వేచ్ఛావాయువుల్ని పీల్చుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకుంటుంటే కామాక్షి కూతురు భారతమ్మ మాత్రం పిడకల పేడకోసం గేదెల్తో కలిసి పొలం వెళ్ళింది - మళ్ళీ తిరిగి రాలేదు.

భారతమ్మ కోసం కామాక్షి ఎంత వెతికినా ప్రయోజనం లేక పోయింది. కానీ మూడ్రోజులకు కాబోలు... పొలానికి కొంచెం దూరంగా వున్న పాడు బడ్డ బావిలో భారతమ్మ నగ్న శరీరం శవంలా పైకి తేలింది.

పొలానికి మరి కొంచెం దూరంలో అంటే పాడు బడ్డ బావికి ఉత్తరం వైపు పగిలిపోయిన గాజులు, చిరిగి పోయిన లంగా, ఓణీ ముక్కలూ పొదల పక్కనే కనిపించాయి. వాటిని, భారతమ్మ శవం తీరునూ బట్టి 'భారతమ్మను పాడు చేశారు' అని నిర్ధారణ అయింది.

భారతమ్మ విషయంలో ఆరా తీయగా, తీయగా కామాక్షికి కాటికాపరి చెవిలో చెప్పిందాని ప్రకారం -

భారతమ్మ పాడు చెయ్యబడిన సమయంలో రంగారావు పంచె సవరించుకుంటూ, బిత్తర చూపులు చూస్తూ ఆ పొదల్లోంచి లేచి వస్తూ కనిపించాడు!

కామాక్షి మళ్ళీ అగ్గిమీద గుగ్గిలం అయింది. కాని అప్పటికే రంగారావు జాతీయ పార్టీలో చేరిపోయి చాలా పెద్ద లీడరయ్యాడు.

అయినా కడుపుకోత భరించలేక కామాక్షి ఒంటరి గానే రంగారావును నిలదీసి అడిగింది.

రంగారావు అప్పుడూ కోపగించనే లేదు. కోర మీసాల్లోంచి వంకరగా నవ్వుతూ "నేను భారతమ్మను పాడుచేసి చంపుతానా? నెధవ ఇండియా బుద్ధులు కాకుంటే..." అని మందలించి పంపేడు.

యథాప్రకారం కామాక్షి తన గోడును పై అధికారు లకు, జాతీయ కాంగ్రెస్ నాయకులకూ వెళ్ళబోసు కుంది.

కామాక్షి నించి రిపోర్టు అందగానే పోలీసులు, రెవిన్యూ అధికార్లు, కొంతమంది నాయకులూ ఆఘ మేఘాల మీద ఆ వూరొచ్చి పడ్డారు.

ఆ రాత్రి రంగారావింట్లో విందు జరిగింది. గ్లాసుల గలగలలతోపాటు పొందుకోసం పట్నం నుంచి రప్పించిన వెరజాణల చిలిపి నవ్వులతో రంగారావింట్లో ఆ రాత్రి స్వర్గం దిగి వచ్చినట్టయింది.

పొద్దున్నే అధికారులు వెడుతూ, వెడుతూ కాలు జారి పొరబాటున బావిలో పడి మృతిచెందిన భారతమ్మకు సంతాపం తెలిపారు. అంతేకాకుండా కామాక్షికి సానుభూతితో జాతీయ ప్రభుత్వం మాట పదహారు రూపాయిలు ఇవ్వబోయింది.

కామాక్షి అందుకుంటేనా? దాన్ని తిరస్కరిస్తూ భోరున ఏడ్చింది.

ఆ రోజు - బండరాయిని చూస్తూ గత జ్ఞాపకాల వలయంలో మళ్ళు తిరిగి అలసి పోయిన కామాక్షి భారతమ్మ గుర్తొచ్చి మళ్ళీ ఏడ్చింది.

ఆ రోజు ఆగస్టు 15. భారతమ్మ చనిపోయి చాలా కాలమైంది. కామాక్షి కూడా చావు కోసమే ఎదురు చూస్తోంది. కానీ పాడు చావు వచ్చి చస్తేనా? అయినా చచ్చేదాకా పొట్ట పోసుకోవాలి కనుక అంత వృద్ధాప్యం లోనూ కామాక్షి ఇంకా పేడకళ్ళు తెస్తూనే వుంది. పిడకలు చేసి అమ్మి బతుకు నావ ఈదుస్తూనే వుంది.

ఎండమండిపోతోంది. నీరసంగా మళ్ళీ తలెత్తి దొరల బండ కేసి చూసింది కామాక్షి. అది నిగనిగా మెరుస్తూనే వుంది.

గ్రామానికి అది ధర్మపీఠం. దాని మీద గతంలో తెల్లదొరలు కూర్చుండేవాళ్ళు. వాళ్ళు వెళ్ళిం దగ్గిర నుంచీ రంగారావే కూర్చుని తీర్పులు చెప్తూనే వున్నాడు. తెల్లవాడి కాలంలో ఆ బండ చెప్పిన న్యాయం అది. మన వాడి కాలంలో ఆ బండ చెప్పిన న్యాయం ఇది...

భారతమ్మ మళ్ళీ గుర్తొచ్చి ముసలి నగ్గు కామాక్షి రెండు కళ్ళలో కన్నీళ్ళు తళుక్కు మన్నాయి. "నెధవ ఇండియా' బుద్ధులు కావురా... 'ఇండియా నెధవ' బుద్ధులు" అప్రయత్నంగానే అంది కామాక్షి. ఆమె చేతులు పక్కనే వున్న పేడబుట్టలోకి వెళ్ళి పేడను చిన్న చిన్న ముద్దలు చేశాయి. ఒక్కో ముద్దా తీసి బండరాయి మీద పేడకళ్ళు కొట్టింది కామాక్షి. బండరాయి చుట్టూ పేడ కళ్ళు కొట్టడం పూర్తయిం తరువాత "ఛూ..." అని ఉమ్మేసి తీరిగ్గా పిడకల్ని లెక్కేసింది.

మొత్తం 42!

PLEASE RENEW YOUR MEMBERSHIP

ఈ వారం కథ

"ఈ రాత్రిక తెల్లారేట్టు లేదు. మళ్ళీ పగల్ని చూసే జాతకం మనకుందో లేదో!"

అక్కడున్న అందర్లోనూ ఇదే భయం, ఇదే వణుకు...

ఇల్లు కూలిపోతే మళ్ళీ కట్టుకోవచ్చు. పంట కొట్టుకుపోతే మళ్ళీ ఏడాది పండించుకోవచ్చు.

ఆస్తులూ, అంతస్తులూ, గొడ్డూ గోదా... సర్వం నాశనమైనా మనిషనేవాడు బతికుంటే మళ్ళీ పోయినవి సంపాదించొచ్చు.

అలా అనుకుని బతుకు మీది తీపితో ఇల్లూ వాకిలీ వదిలిపెట్టి అందరూ ఆ ఇంట్లో చేరేరు.

గురవయ్య తాత తన ముఖమ్మీదున్న గజనిమ్మకాయంత కణితి బుడిపెను ఒకసారి తడుముకుని, భుజాల మీది దుప్పటిని చెవుల చుట్టూ మరింత గట్టిగా బిగించుకుని ముడుచుక్కూర్చున్నాడు. తలుపు తట్టిన శబ్దం విని ఆయన "తలుపులు తియ్యండెహె! ఎవుల్లో వచ్చినట్లుంది" అని అరిచేడు.

తలుపులు తియ్యడానికెడుతున్న చాకలి కోటిలింగాన్ని "చిన్నగారో! గాలిని లోనికి జొరబడనియ్యమాక" హెచ్చరించేరు గుంపులోంచి ఎవరో.

తలుపులు కొద్దిగా తెరుచుకోగానే "బొయ్యి"మని గాలిమిద్దెలోకి ఊదుకుంటూ ఒక ముసిలోడూ, ఒక ఆడమనిషీ, ఇద్దరు పిల్లలూ తడిసి ముద్దయి లోనికొచ్చేరు. పెద్ద వత్తితో వెలుగుతున్న ఆముదం దీపం ఆరిపోయేట్టుగా వణికింది. మూసుకున్న తలుపుల వెనక చెట్లన్నీ నగ్నంగా కొమ్మలు విరబోసుకుని వజవజమని వణుకుతూ గడగడమని ఊగుతూ ఫెళఫెళమని విరుగుతూ బీభత్సం సృష్టిస్తున్నాయి.

"ఒరే రాముడూ! ఊరంతా ఇక్కడున్నట్టేనా?" అడిగేడు గురవయ్య తాత.

తండ్రి మంచం దగ్గర నుంచున్న వెంకట్రాముడు అందర్నీ ఒకసారి చూచి "ఆ ! ఉన్నట్టే" అన్నాడు.

'ఎప్పుడూ కరువులూ కాటకాలే గాని ఇంత గాలోనను ఎప్పుడన్నా ఎరుగుదుమా' స్వగతంలో అనుకున్నాడు గురవయ్య తాత. కొత్తగా వచ్చినవాళ్ళు తడి బట్టలతోనే కింద కూర్చున్నారు.

ఇప్పుడా గదిలో ఇరవై కుటుంబాలవాళ్ళు — ముసలీ ముతకా, పిల్లాజెల్లాతో సహా అందరూ వణుకుతూ కూర్చున్నారు. వాళ్ళకు పదడుగుల దూరంలో వెంకట్రాముడి తండ్రి సీతయ్య రెండు ఘూడు దుప్పట్లు కప్పుకున్నా చలికి ఆగలేక వణుకుతున్నాడు. ఆయన మంచం పక్కనే ఆయన భార్య సుబ్బమ్మ పైట చెంగును నెత్తిమీది నుంచి ముసుగేసుకుని కూర్చుంది. ఆ గుడ్డి వెల్తుర్లో కూడా ఆమె నుదుటి మీది అర్థరూపాయంత కుంకుం బొట్టు మిలమిలమని మెరుస్తూంది. మంచానికీ, కింద కూర్చున్నవాళ్ళకూ మధ్య నాలుగైదు పొగాకు బేళ్ళు బరువుగా పడున్నాయి.

ఆ గదంతా రొచ్చు రొచ్చుగా తయారై చాలా సేపయింది. ఎవరి చంటిపిల్ల గుడ్డలు పాడుచేసిందో కాని ముట్ట వాసన, కంపువాసన కలగలసిపోయింది. ఎటునుంచో చొరబడుతున్న గాలి చెట్టంత మనుషుల్ని మంచుకొండల్ని చెయ్యాలన్న తపనతో వుంది.

బయట వాన తగ్గే సూచనేమీ లేదు. రాత్రి ఏ జామైందో తెలీడం లేదు. గాలి అంతకంతకూ పెరుగుతోంది. చిన్నపిల్లలు భయం భయంగా తల్లుల ఒళ్ళోనో, తాతల తండ్రుల తొడల మీదనో గువ్వల్లా ఒదిగి కూర్చున్నారు.

'ఈ గండం గడిచి గట్టెక్కి అవతల పడితే అంతే చాలన్నట్లుంది' అక్కడి అందరి పరిస్థితి.

సీతయ్య మంచంలో చలికి వణుకుతూనే వున్నాడు.

గురవయ్య చిన్నగా లేచి సీతయ్య మంచం దగ్గరకు వచ్చేడు. సీతయ్య పెదనాయన కొడుకే గురవయ్య. సీతయ్య ముఖమ్మీద నుంచి దుప్పటి తొలగించి చూసేడు. ఆయన ముఖమ్మీద పాయలు పాయలైన ముడుతలు ఆయన వృద్ధాప్యాన్ని సూచిస్తున్నాయి. కళ్ళ కింద నల్లని గోతులు ఆయన వారం రోజుల అనారోగ్యాన్ని గుర్తుతెస్తుంది. గురవయ్య ఆయన మీదకు వంగి "అన్నా! అన్నా!!" అని రెండు సార్లు కేకేసేడు. మొదటి కేకకు ఆయన ఒళ్ళు కదిలింది. రెండో కేకకు ఆయన కళ్ళు ఒదులై తెరుచుకున్నాయి. ఏమిటన్నట్టు ఆయన కళ్ళు చూసేయి.

"చలిపుట్టడంలా! అసలే నీ ఒంట్లో బాగోలేదు. ఇక్కడంతా నేల తడిసిపోయింది. పరమటింట్లో పడుకుందువుగాని లేచి నిలబడగలవా?" అడిగేడు.

సీతయ్య తల అడ్డంగా ఊపి గురవయ్యకు తన పక్కనే మంచమ్మీద చోటు చూపించి కూర్చోమన్నాడు.

"వాన తగ్గిందా!" అడిగేడు సీతయ్య.

"ఇది తగ్గే వాన గాదు. గాలోన!" అరిచేడు గురవయ్య. ఆ ఇంట్లో ఇప్పుడెంత అరిచినా ఆ అరుపులు గాలీవాన హోరులో గుసగుసగా కలుస్తుంది.

సీతయ్య కుడిపక్కకు తిరిగి అందర్నీ ఒకసారి చూచి "మనోల్లందరున్నారు గాని, వందనంగాడు లేడేందిరా గురవయ్యా!" అడిగేడు.

ఉలిక్కిపడ్డాడు గురవయ్య.

"అవును. వందనంగాడి కుటుంబం గాలోనలో ఇరుక్కుపోయింది" చిన్నగా అన్న ఆ మాటలు సీతయ్య చెవిన పడనే లేదు.

గురవయ్య ఆలోచనలో పడ్డాడు.

ఊరి చివర తాటాకుల ఇల్లు... అదేమంత గట్టిదీ కాదు.

పాపం వందనమూ, వాడి కొడుకు తిరుపాలూ, బాలింత కోడలు సరస్వతీ, నెలల పసికందూ... ఎలా వున్నారో ఏమో?

బయటేమో భీకరంగా గాలోన...

గురవయ్య మనసు మనస్సులో లేదు.

*   *   *

పాతిక ఏళ్ళ వెనక...

ఒంగోలు చుట్టుపక్కల ఊళ్ళల్లో కరువొచ్చి జనం తిండికి మాడతా వుంటే అర్ధరేత్రి దొంగల బండెక్కి బిట్రగుంటలో దిగేరు సీతయ్యా, గురవయ్యా, సీతయ్య జీతగాడు మాదిగ వందనమూ. రైలు వ్యాగన్లు దోచుకున్న సెటిల్మెంటోల్లు అక్కడకు జొన్నలు తెచ్చి చవగ్గా అమ్ముతారని విన్నారు వాళ్ళు. తెల్లారి జొన్నలు కొని స్టేషన్‌కు తెచ్చేరు. స్టేషన్ నిండా ఎటు చూచినా తెల్లగుడ్డల చెక్కింగోళ్ళున్నారు. వీళ్ళ దగ్గరా ఛార్జీలకు డబ్బుల్లేవు. అప్పుడే ఎవరో చెప్పేరు వాళ్ళకు — కావలిదాకా వెళ్ళగలిగితే చెకింగు అక్కడ నుంచి వుండదని.

అంతే! ముగ్గురూ నెత్తిన జొన్నల బస్తాలుంచుకుని అడివికి అడ్డంబడి వాగులూ వంకలూ, చెట్లూ పుట్టలూ దాటేరు.

సగం దూరం నడవగానే అలవాటు లేని పనిగావడాన సీతయ్య అన్నాడు —

"ఒరే వందనమా! నాలుక పిడచగట్టకపోతుంది. నడిచే ఓపిక లేకుండా పోయింది. ఏమీ తినకుండా ఇక మీద నేనొక్క అడుక్కూడా కదపలేనురా!"

చుట్టూ అనంతంగా పరుచుకున్న జపాన్ తుమ్మ చెట్లు... దూరదూరంగా ఊరిస్తున్న ఎండమావుల జలలు... ఎండాకాలం మిట్ట మధ్యాన్నం సైనికుల్లా మోరలెత్తి కదుల్తున్న వలసొచ్చిన ఆవుల మంద...

"కాపా! ఇక్కడ ఆవుల మంద తిరుగాడుతుందంటే ఏడనో మంచినీళ్ళ కుంట వుండే వుండాల. అదే జాడ తెలుస్తే నీళ్ళు తాగైనా పాణం నిలుపుకోవచ్చు" అన్నాడు వందనం.

వెతగ్గా వెతగ్గా మంచినీళ్ళ కుంట కనబడింది వాళ్ళకు. తేలిపోతున్న ప్రాణం తిరిగొచ్చినట్టయింది. ముగ్గురూ కడుపారా నీళ్ళు తాగేరు. ఆనందంగా ఆ నీళ్ళల్లో మునిగేరు. వందనం కుంటలో దొరికినన్ని బురద మట్టలు పట్టేడు. చిదుకులు పోగేసి మంటలో కాల్చేడు. ఆవురావురుమంటూ తిని బ్రేవ్‌మని తేన్చేరు వాళ్ళు.

అదుగో అప్పుడు చూచేడు సీతయ్య సాగులో లేకుండా పడున్న భూముల్ని. మట్టిని ఆరాగా పిసికి చూచేడు. సాగులోకి తెస్తే ఈ నల్లమట్టిలో మణులూ మాన్యాలూ తీయొచ్చనుకున్నాడు. ధర విచారం చేసేడు. ఉత్తరాదిన నాలుగెకరాలు అమ్మితే ఇక్కడ ఇరవై ఎకరాలు కొనొచ్చునని లెక్కలు కట్టేడు.

తనకున్న నాలుగు గొర్ల పొలమూ అమ్మి అక్కడ పొలం తీసుకున్నాడు. తనతోపాటు తోబుట్టువున్నీ, చిన్నాయన, పెదనాయన కుటుంబాల్నీ వెంటతెచ్చుకున్నాడు. గుడ్డలుతకడానికి చాకలి కోట్లింగాన్నీ, చాకిరీ చేయడానికి దిక్కులేని మాదిగ వందనాన్నీ రమ్మన్నాడు.

ఆ మంచినీళ్ళ కుంటకు కాస్త ఎగదాల్ని ఇరవై కుటుంబాలవాళ్ళూ గుడిసెలు వేసుకున్నారు. చాలా ఏండ్లదాకా ఎవరూ గట్టి ఇల్లు కట్టుకోలేదు. తర్వాత పదిహేనేండ్లకు పుగాకు బాగా పండి విపరీతమైన లాభాలు రాగానే సీతయ్య తెంపుచేసి ఆ ఎడారిలో మిద్దె ఇల్లు కట్టేడు. ఆయన్ని చూచి మిగతావాళ్ళు ఆలోచనలో పడ్డారు.

"దిక్కుమాలినూరు దిక్కుమాలిన సంత ఒక గుడా, ఒక బడా? ఏముందని ఈడ? ఈ అడవిలో ఏ

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

## LAKSHMI PALACE

**********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi
Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

అపరాత్రో నలుగుర్రొచ్చి హాలుగు బ్బాది ఉన్నది కాస్తా లాక్కుని పోతే దిక్కేముంది? ఎవుడికన్నా పాణమ్మీది కొచ్చి చావుబతుకుల్లో వుంటే ఒక డాక్టరా? ఒక రోడ్డా? అడివిలో దీపం బెట్టినట్టు ఈ ఎడారిలో అంతంత ఖర్చుపెట్టి ఇల్లెందుకు" అన్నారు కొందరు.

"ఊరు ఎల్లకాలం ఇట్టానే వుండుద్దా? మనం ఇండ్లు కట్టుకున్నాక ఎవల్లో ఒకళ్ళు రాకుండా వుంటారా? మనకున్న ఆస్తులన్నీ ఈడనే వున్నప్పుడు ఇంక ఎటు పోతాం? ఉత్తరాది నుంచి పత్తి ఎయ్యడానికి పొలాలు కావాలని నిరుడు నలుగురైదుగురు తిరిగిపోలేదూ?" మరికొందరు ఇలా వాదించేరు.

చివరికి ఎవరి తాహతుకు తగ్గట్టు వాళ్ళు గుడిసెలు తీసేసి వాటి స్థానంలో గట్టి ఇండ్లు కట్టుకున్నారు. ఆఖరుకు ఒంటరోడు సాకలి కోట్లింగం కూడా! అక్కడ ఇల్లులేంది ఒక్క మాదిగ వందనానికే.

వాడు కట్టుబట్టల్తో పెళ్ళాం పురుట్లోనే పోతే మూడేళ్ళ కొడుకుని సంకనేసుకుని సీతయ్యతో పాటు దిగేడు. వాడు గంజే తాగేడో, పాయసమే తిన్నాడోగాని చాకిరి దగ్గర మాత్రం కాడెడ్ల బలంతో చేసేడు. సీతయ్యకు ఆ ఊళ్ళో అందరి కంటే నాలుగెకరాలు ఎక్కువ పుట్టడానికీ, నాలుగు గొడ్లు ఎక్కువ కావడానికీ- అంతెందుకు? మిగతా అందరికంటే సీతయ్య ఉన్న తంగా వుండడానికి వాడి కండలూ, శ్రమా, చెమటా, నెత్తురూ సమస్తం ఊపిరిగా పోసేడు. వాడెప్పుడూ ఒళ్ళు దాచుకుని ఎరగడు.

కొడుకు చేతికంది పెద్దోడయ్యేకొద్దీ వాణ్ణి తనతో సమానంగా చాకిరీ చేయించేడు వందనం. తిరుపాలు మనసు ఎదిగి "అందర్కీ ఇల్లుంటె మన కెందుకు లేదు. మనమీ గొడ్ల కొష్టంలో ఎందుకుండాలి?" అనడిగితే—

"ఒరే తిరుపాలూ! మనం మాదిగోళ్ళంరా! మనకు మడులూ మాన్యాలూ వుండవు. ఎప్పుడైనా, ఎక్కడైనా మనం కాస్త భూమీ, బలమూ వున్న కాపును కనిపెట్టుకు మండాల్సిందే" అనేవాడు వందనం.

చిన్నప్పుడు ఎప్పుడైనా సీతయ్య కొడుకు వెంకట్రాముడూ, మిగతా పిల్లలూ కోతికొమ్మచ్చో, బచ్చాలాటో ఆడేప్పుడు తిరుపాలు వెడితే వాడిని ఒక పురుగుని, అదీ గొంగళి పురుగుని చూచినట్టు చూచేవాళ్ళు. ఒకసారి వెంకట్రాముడు మిగతా పిల్లల్తో నడిచి పక్కూరికి బడికి వెళుతుంటే వీడూ బడికెడతానని వందనాన్ని అడిగితే—

"ఒరేయ్ మేము నీకు కాపులంరా! అయినా జీతగాడి కొడుకు ఎద్దుముడ్డి పొడుచుకోవాలేగాని చదూకొమ్మని ఎవుడ్రా నీకు చెప్పింది?" అన్నాడు వెంకట్రాముడు.

అది విని తిరుపాలు కోపంగా "ఒరేయ్! నువ్వేరా ఒరే!" అని వెంకట్రాముడి చెయ్యిని గట్టిగా కొరికి తూరుప్పొలం తాటి చెట్ల గుంపులోకి పరుగెత్తేడు.

ఇదంతా చూచిన వందనం "ఆ అయ్యా, నేనూ ఎంత ఒద్దికగా వున్నామో! పిల్లనాయాలు పిల్ల చేష్టలూ" అంటూ కోపంగా తిరుపాలు వెంట పరుగెత్తేడు.

వెంకట్రాముడికి చదువబ్బక పది ఫెయిలవగానే స్కూలు మానిపించేడు సీతయ్య.

"వాడేమన్నా చదివి ఊళ్ళేలాల్నా ఏంది? నాకున్నది వాడొక్కడే నలుసు. నేను సంపాదించింది కాలు మీద కాలేసుకుని కూకుని తిన్నా వాడి తర్వాత మూడు తరాలు బతకొచ్చు" అనేవాడాయన.

ఇప్పుడు సీతారామయ్య పొలమంతా వెంకట్రాముడే దగ్గరుండి చేయిస్తున్నాడు. వందనం రెక్కలు విప్పుకుని చాకిరీ చెయ్యలేని స్థితికొచ్చేడు. ఊరి బయట పోరంబోకులో వాడికో తాటాకుల గుడిసె వేయించి ఇచ్చేడు సీతయ్య. వందనం స్థానాన్ని తిరుపాలు తీసుకున్నాడు.

అదే సంవత్సరం ఉత్తరాదినున్న మేనకోడలు సమర్తాడిందని తెలిసి వందనం తన కొడుక్కి పెళ్ళాంగా తెచ్చుకున్నాడు. వాళ్ళిద్దరూ మొగుడూ పెళ్ళాలని ఎప్పుడో చిన్నప్పుడే ఆ పిల్ల పుట్టకముందే అనుకున్నారట.

మరుసటి ఏడు వానలు బాగా కురిసి పచ్చజొన్నలు రాశులు రాశులు పండేయి. ఎవరి ఇంటి ముందు చూచినా పాతర్లలో జొన్నలు నిలవబోసేరు. మెట్టవరి విపరీతంగా పండి కోతలప్పుడు వరికంకులు బరువుగా భూమ్మీదికి వాలేయి. వెంకట్రాముడు కలగన్నట్టుగా ఆ ఏడు పది ఎకరాలు బుడమ వడ్లు నారు పోసేడు. కోతలు పూర్తయి కుప్పలనాటికి కల్లంలో చేరిన వరి మోపుల్ని చూస్తుంటే అంతా కళ్ళు తిప్పుకోలేకపోయారు.

అదుగో సరిగ్గా అప్పుడే అక్కడే వచ్చింది పేచీ వెంకట్రాముడికీ, తిరుపాలుకీ.

ఆ రోజు కల్లం దగ్గర కాపలా పండుకోవాలన్నాడు వెంకట్రాముడు తిరుపాలుని.

"వీలుకాదు బాబూ! ఇంటికాడ నా ఆడిది ఒక్కతే వుండుద్ది. దానికిప్పుడు నిండు నెలలు. ఏ నిమిశాన ఏం జరుగుద్దో? రాత్రిపూట అవసరమైతే నలుగు రాడోల్లని పిలవడానికి మనిషి వుండాల. అంతగా అయితే మా అయ్యొచ్చి కల్లం దగ్గర పండుకుంటాడు" అన్నాడు తిరుపాలు.

"మీ అయ్యకా చూపు సరిగ్గా ఆనదు. అంత పంటను కల్లంలో వదిలి పెట్టి నువ్వు పెళ్ళాంతో కులకడానికి వీలు కాదన్నాడు." వెంకట్రాముడు.

"మాటలు మర్యాదగా రానియ్యండే! మీ క్కావలసింది కావిలి పడుకోవడమే అయితే నేనైతే ఏంది? మా అయ్యయితే ఏంది" అన్నాడు తిరుపాలు.

మాటా మాటా పెరిగింది. నువ్వెంతంటే నువ్వెంతనుకున్నారు.

వందనం కొడుక్కి ఏం నచ్చ చెప్పేడో ఎంత బతిమాలాడాడో కాని కల్లం కాడికి తిరుపాలే చేరుకున్నాడు. తిరుపాలు రాడేమోనని అంతకుముందే వెంకట్రాముడు అక్కడకు చేరేడు. ఇద్దరూ ముఖాముఖాలు చూచుకున్నారు. వెంకట్రాముడు తన మాటే నెగ్గినందుకు లోలోన సంతోషించేడు. తిరుపాలు చుట్ట కాల్చుకుని ఎద్దులకు ఎండు గడ్డి వేసొచ్చేడు. నీళ్ళు పుక్కిలించి ఊసి గొంతు తడుపుకున్నాడు. మంచం కల్లం మధ్యలో వేసుకు పడుకుని కాస్సేపు బిగ్గరగా డ్రామా పజ్జాలు పాడి అలాగే నిద్రలోకి జారిపోయేడు.

బుర్రు పిట్ట బుర్రు బుర్రుమని కూస్తూ ఆకాశంలో కలియ తిరుగుతోంది. రాత్రంతా ఆదమరచి నిద్రలో ఊగుతోంది. పైన మేఘాలు ఎగిరే కొంగల నృత్యంలా కదుల్తున్నాయి. అమృత మంత స్వచ్ఛమైన చల్లగాలి శరీరాల్ని ఆప్యాయంగా పెన వేసుకుంటోంది. గలగలమని పారుతున్న సెలయేటి నీటిలో పామొకటి అతి సునాయాసంగా ప్రవాహం వాలులో జారుతోంది. ఆ వాగొడ్డున ఎర్రగా పండిన టమాటో తోటలో రెండే రెండు నక్కలు ముద్దులాడుకుంటున్నాయి.

సరిగ్గా అప్పుడు జరిగిందది.

తిరుపాలు మంచానికి తూరుప్పక్కన కల్లంలోని వరి మోపుల్లోంచి హఠాత్తుగా భగ్గున మంట లేసింది. ఆ మంట అలవోకగా అలా అలా వ్యాపిస్తూ తిరుపాలు నిద్రని తినేసింది.

"అయ్యయ్యో! మంటలు మంటలు" అని అరిచేడు తిరుపాలు. మంచం దిగి కొష్టం ముందుకు పరుగెత్తేడు. ఆ మంటలు ఆ ప్రశాంత వాతావరణంలో కడుపుతో నిండిన వరికుప్పల కల్లాన్ని తనలోకి రారమ్మని ఆహ్వానించింది. కొష్టాల కాడి నుంచి జీతగాళ్ళు పరుగెత్తుకొచ్చేరు. వెంకట్రాముడూ లేచేడు.

"మంటలు, మంటలు" అని అప్పటికీ కళ్ళం చుట్టూ వెర్రిగా అయోమయంగా తిరుగుతున్నాడు తిరుపాలు. వెంకట్రాముడి నిద్ర దిగిపోయేసరికి పది ఎకరాల నిండైన పంట మసి అయింది.

అప్పుడు అరిచేడు వెంకట్రాముడు ఆ ఎర్రికేక. "అమ్మ లంజకొడకా! ఎంత పని చేసేవురా" అంటూ.

తిరుపాలు పరుగెత్తడం ఆపేడు. వాడికేమీ అర్థం కాలేదు. అర్థం అయ్యేసరికి "నీ కళ్ళ నిండా విషమేరా!" అంటూ వెంకట్రాముడు ముల్లు గర్ర అందుకుని నుంచున్నాడు. కాస్సేపటికి తిరుపాలు తల చిట్లిపోయి ఒళ్ళంతా గాయాల చీకట్లైపోయాడు. ఆపేడే తిరుపాలు సీతయ్య కమతంలోంచి తప్పుకున్నాడు.

రావాల్సిన డబ్బులు గానీ కొలవాల్సిన వడ్లు గానీ వీళ్ళడగా లేదు వాళ్ళియ్యాలేదు. అంతటితో సీతయ్యకూ వందనానికీ ఉన్న ఏభై ఏళ్ళ బంధం తెగిపోయింది.

తిరుపాలిప్పుడు వాళ్ళ పొలంలోనూ వీళ్ళ పొలంలోనూ ఊళ్ళోనే కూలి పని చేసుకుంటున్నాడు. మళ్ళీ ఏరువాక నాటికి ఈ ఊరిడిచి పెట్టి వేరే ఊళ్ళో జీతానికుండాలని నిశ్చయించుకున్నాడు వాడు. ఇది జరిగి మూడు నెల్లయింది.

* * *

వాన జోరు తగ్గిందీ లేనిదీ అంతుబట్టడం లేదు. గాలి


**Special offer: Get $5 off regular price of $29.95 per tape up to 3 hrs. with this coupon (limit 1 coupon per conversion. Offer expires 3/31/91). Extra copy $15.00 only.**

R.K VIDEO DUB
PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

**DIGITAL SYSTEM**

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")**

**ASK FOR BELANI**

**R.K. VIDEO DUB, INC**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

**(718) 639-2881 • 1-800-734-0880** (Within N.Y.S.)

**1-800-851-8514** (Outside N.Y.S.)

Or visit any of our following locations

**QUEENS:** R.K. VIDEO DUB. INC at SAM & RAJ
37-08 74th St., Jackson Heights, NY 11372 (718) 803-1013. Ask for LILU

**MANHATTAN:** 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001
(212) 213-8457 11AM-5PM

**BOMBAY, INDIA:** 483832, 481468. Ask For PRATAP

మాత్రం గుండెల్ని హడలెత్తిస్తూంది. ఎక్కడ్నో "ఢఢేల్ ఢఢేల్" అన్న రేకుల శబ్దం గాల్లో వినబడింది. అందరూ తల్లడిల్లిపోయారు.

"కాపా! ఏడనో పుగాకు బ్యార్నీల రేకులు గాల్లోకి లేచినట్టుంది." అన్నాడు సాకలి కోటి లింగం.

"ఒరేయ్! ఏమీ భయపడమాకండి. ఎన్ని కూలి పోయినా ఈ ఇంటికేమీ కాదు." అరిచేడు గురవయ్య.

ఇంకెవరో గురవయ్యను అడిగేరు.

"ఎగదాల ఊళ్ళల్లో పంట చెర్వులు తెగి మనూరి మీదకు ఎల్ల వొచ్చి పడితే ఎట్టా?"

"ఎవడ్రా ఆ ఎర్రి గొడ్డు! చుట్టూ ఉన్న ఊళ్ళకన్నా మనూరే మిట్టమీదుంది. ఊళ్ళన్నిట్నీ ముంచిగాని మనూర్ని ముంచదు వరధ" గురవయ్య కంఠం వణికింది.

ఆ ఇంట్లో వాళ్ళందరికీ ప్రాణాల మీద ఆశ పోయింది. సీతయ్య వణకడం కూడా ఎక్కువైంది.

వెంకట్రాముడు లాంతరు తీసుకొచ్చి తండ్రి ముఖమ్మీద వెల్తురు పడేట్టు పెట్టేడు. ఆ వెల్తురికి సీతయ్య కళ్ళు తెరవకుండానే "వెంకట్రాముడూ" అని పిలిచేడు. పిలిచి జవాబు కోసం చూడకుండా.

"ఈ సలి నన్ను బతకనిచ్చేట్టు లేదురా! ఇదే ఆఖరు గాలోన కామాల నా జీవితానికి. ఈ కట్టె నుంచి జీవి ఎగిరిపోయే సమయం వచ్చినట్టుంది." అని ఆగి "మీ అమ్మ ఏదుందిరా?" అడిగేడు. సుబ్బమ్మ నీళ్ళు నిండిన కళ్ళతో సీతయ్య మంచమ్మీదకు వంగింది.

"ఏమేవ్! నాదో కోరికుంది తీరుస్తావా? నా కిప్పుడు బాగా నిప్పుల్లో కాల్చిన ఎండు చేప ముక్కలు తినాలనుందే" అన్నాడు సీతయ్య. ఆ మాట చెప్పినప్పుడు ఎందుకనో దెయ్యపు గాలి కూడా కాసేపు ఆగి వింది.

సుబ్బమ్మ నిర్ఘాంతపోయి మంగళ సూత్రాన్ని మరోసారి కళ్ళకద్దుకుంది.

"వీడికి చిన్నప్పటి నుంచీ నీసంటే ఎంతిష్టమో! చావబోతూ కూడా దాన్నే కోరుతున్నాడు." అని తలచేడు గురవయ్య.

"అవిప్పుడు ఎక్కడ దొరుకుతాయే నాయనా?" అడిగేడు వెంకట్రాముడు. సీతయ్య నోరిప్పలేదు.

కింద కూర్చున్న జనంలోంచి ఎవరో ఎవర్నో అడిగేరు, వాళ్ళు ఇంకెవర్నో అడిగేరు

అడిగి "లాభం లేదు ఇక్కడ ఎవరింట్లోనూ దొరక"దని తేల్చేరు. తర్వాత చాలా సేపటికి సాకలి కోట్లింగం అన్నాడు.

"వినకాపా! మాదిగోడు వందనం లేడూ! వాడైతే నీసు లేందే ఒక్క పూటా గొంతులోకివేళ్ళ పోనియ్యడు. వాడికి ఎండు చేపలంటే అంత పిచ్చి. వాడి దగ్గర దొరుకుతాయి"

అంత భయంలోనూ సుబ్బమ్మ కళ్ళు మిల మిలా మెరిసేయి. "విన్నావా!" అన్నట్టు కొడుకును చూచింది వెంకట్రాముడు తల దించుకున్నాడు.

తిరుపాలు కమతం మానేసిన దగ్గర్నుంచీ వాళ్ళెప్పుడూ ఒకరి కొకరు ఎదురు పడి ఎరగరు. వందనం కూడా రావడం మానుకున్నాడు. ఇప్పుడేమో ఎప్పుడూ నోరు తెరిచి నాకిది కావాలని అడగని తండ్రి కోరిన కోరిక.

బయట మళ్ళీ ఏదో కూలిన శబ్దం......

'అంబా' అన్న పశువు కేక......

మళ్ళీ అందరూ ఉలిక్కి పడ్డారు.

అప్పుడు అనుకున్నాడు వెంకట్రాముడు "ఈ రాత్రి ఎలానూ సవ్యంగా తెల్లారేట్టు లేదు. ఈ మిద్దె ఉండేదీ తెలవదు. కూలేదీ తెలవదు. తెల్లారిందాకా ఎవరు బతికేదీ ఎవరు పోయేదీ అసలే తెలీడం లేదు. దీనికంటె తండ్రి కోరిక తీర్చడం సబవుగా తోచింద తడికి"

"నాతో ఎవరన్నా వస్తారా?" అడిగేడు వెంకట్రాముడు గొడ్ల మెడ తాళ్ళు విప్పడం మర్చిపోయి వచ్చిన రాఘవులు నేనూ వస్తానన్నాడు.

"నేను కూడా......" అన్నాడు గురవయ్య మనవడు.

ముగ్గురూ గోనె సంచులు చుట్టుకున్నారు." జాగ్రత్తరా రాముడూ! అని "మీతో పాటు వాళ్ళనూ ఇక్కడికి తీసుకురండి." అంది సుబ్బమ్మ.

మళ్ళీ "బొయ్యి"మని పెనుగాలి ఆ ఇంట్లో బీభత్సం చేసింది.

గాలోన వాళ్ళను ముందుకు నడవనీయకుండా వెనక్కి తోస్తూంది. వాన చినుకులు పెద్ద పెద్ద రాళ్లతో బాదినట్టు బాదుతున్నాయి. చెరువు కట్ట మీది గంగిరేగు చెట్టు ఎప్పుడో నీళ్ళల్లోకి వాలింది. రెండు మూడు బ్యార్నీలు కూలిపోయాయి. చెరువు కట్ట ఇప్పుడో ఇంకా స్సేపట్లోనో తెగేట్టుంది.

రాఘవులు కాలికేదో చుట్టుకుంది. కెవ్వుమని అరిచేడు. ఎవరూ చూడకముందే పెద్ద పామొకటి జరజరా జారిపోయింది. "ఏమీ లేదులే". అనుకున్నారు వాళ్ళు. రాఘవులు ఇంటి ముందాగేరు. గొడ్లన్నీ ఎప్పుడో కట్టు గొయ్యల్ని తెంపుకున్నాయి. నాలుగు నెలల దూడ మాత్రం కట్టుమట్లోనే వుంది. దాని తల్లి బర్రె కాబోలు భీతావహంగా దూడ చుట్టూ తిరుగుతోంది. రాఘవులు దూడ మెడతాడు విప్పేడు. బర్రె దూడ చెంగున చీకట్లో కలిసేయి.

వందనం గుడిసె ముందాగేరు వాళ్ళు. వెంకట్రాముడు రెండు మూడుసార్లు తలుపు నెట్టగానే కొద్దిగా తెరుచుకుంది. ఏవో మసక ముఖాలు మెరుపు వెల్తుర్లో మెరిసేయి. ఒక్కొక్కరే లోపలికెళ్ళగానే మళ్ళీ మూసుకున్నాయి.

లోపలంతా చీకటిగా వుంది. వెంకట్రాముడు టార్చి లైటు వేసేడు.

అప్పటికే గుడిసెలోకి నీళ్ళొచ్చేయి. ఉన్న ఒకే ఒక మంచాన్ని వాల్చుకుని తండ్రీ కొడుకు లిద్దరూ తలుపు పక్కన కూర్చుని దాన్ని గాలికి తెరుచుకోనీయకుండా గట్టిగా పట్టుకున్నారు. తలుపు ఊడిన మరుక్షణం ఆ గుడిసె గాలి నిండిన బెలూన్లా ఎప్పుడో లేచి పోయేది. నిట్టాడుకు కట్టున్న గుడ్డ ఉయ్యాల్లో నెలల పసికందు కదలక మెదలక పడుకుంది. వందనం కోడలు సరస్వతి ఆ ఊయ్యాల్ని గట్టిగా పెనవేసుకుని మంచునుంది.

"ఏం బాబూ! ఇటొచ్చేరు?" అన్నాడు వందనం తేరుకుని.

ఈ గాలోన నుంచి వాళ్ళను తీసుకెళ్ళడానికి వచ్చేరని తలచేడు అతను. వెంకట్రాముడు ఏమీ మాట్లాడలేదు.

"సీతయ్య పెద బాబుకు వంట్లో ఏమీ బాగోలేదు." అన్నాడు గురవయ్య మనవడు.

"ఏమైంది బాబూ!" అతృతపడ్డాడు వందనం.

"ఏమో వందనమా! నేనిక బతకనని గిలిగిలిగా మాట్లాడుతూ ఏవేవో కలవరిస్తున్నాడు. నీదగ్గరుంటే రెండు ఎండు చేపలు కావాలని కోరేడు" వెంకట్రాముడి కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి.

"ఉన్నయ్యో లేవ్లో! నేను కమతం చేసేప్పుడు మాది గొన్నని కూడా చూడకుండా ఎండు చేపలు నాతో కాల్పించుకుని ఎవరికీ తెలవకుండా తినేవాడు." అని పైకి లేచేడు వందనం.

ఆయన లేవగానే తలుపును మరింత గట్టిగా పట్టుకున్నాడు తిరుపాలు.

సరస్వతి తడిసి ముద్దై ఉరుము ఉరిమి నప్పుడూ మెరుపు మెరిసినప్పుడూ ఊయ్యాల్లోని పసి కందును ఆందోళనగా చుట్టుకుంటూంది.

వందనం మూలన ఒక దాని మీదొకటి నిలబెట్టిన మట్టి కుండల్ని ఒక్కొక్కటే దించి అడుగు కుండలో నుంచి ఏదో బయటకు తీసేడు. అది పాములాగా చుట్టలా చుట్టుకుని మెలికలు తిరిగింది. అంత చలిలోనూ వెచ్చటి ఎండు చేప వాసన ఆ గుడిసెలో రహస్యంగా అల్లుకుంది.

"ఇదుగో బాబూ! ఒక్కటంటే ఒక్కటుంది. తీసుకెళ్ళు" అన్నాడు వందనం. తీసుకున్నాడు వెంకట్రాముడు. దాన్ని బనీను లోపల దాచి పెట్టేడు.

"వందనమా! అందరం మా ఇంటికి పోదాం పదండి. ఊరంతా అడ్నే ఉన్నారు. గాలికి ఈ గుడిసె ఆగేట్టు లేదు." అన్నాడు వెంకట్రాముడు.

వణుకుతూ మంచున్న సరస్వతిలో బతుకు మీది ఆశ తొలిసారిగా విచ్చుకుంది. వందనం తిరుపాలుని చూచేడు. వాడు విసురుగా తల పక్కకు తిప్పుకున్నాడు.

వందనం ఆలోచనలో పడ్డాడు.

ఎప్పుడో ఈ ఎడారిలో బియ్యపు బస్తాలు మొయ్యడం...... సీతయ్య పొలాలు కొనడం...... ఆయన మిద్దె కట్టడానికి తనే ఒక్కొక్క ఇటుక బెడ్డ పేర్చడం...... పొద్దస్తమానం చాకిరీ......

కోడలు రావడం... కొడుకు తల పగలడం......

ఆ ఒక్క నిమిషంలోనే అన్నీ గుర్తొచ్చేయి. వాడికి ఒక్కసారిగా ఏం చెప్పాలో అర్థం కాలేదు.

"వందనమా! నీ కోడలేమో పచ్చి బాలింత. ఉయ్యాల్లో పసికందును చూసైనా నువ్వు రావాల్సిందే. ఇది పంతాలకూ పట్టింపులకూ పోవాల్సిన సమయం కాదు" అన్నాడు రాఘవులు.

వందనం మనిషి నిలువెల్లా ఊగుతూ పూనకం వచ్చినట్టు "వద్దు బాబూ! మమ్మల్నిలా సావనియ్యండి నాయన్లారా! ఇది ఊరు కావడానికి మీరు పెద్ద మదుసులు కావడానికీ నా నెత్తురూ నా కొడుకు సగం నెత్తురూ మీ దోసిల్లలోనే పోసేం బాబూ! దిక్కు లేనోల్లం కదా మీరే దిక్కని మా రెక్కల్ని మీకేనరికిచ్చేం నాయనా! ఆకరుకు నాకు మనుషుల మీదే కాదు బాబూ! ఈ పెపంచికం మీదే బెమలు సచ్చేయి నాయనా! నువ్వేనాడైతే నా ఒక్కగానొక్క కొడుకు తల పగలగొట్టేవో ఆయాలే దేవుడు నన్ను కళ్ళు తెరిచి చూడమన్నాడయ్యా! కాని బాబూ!......"

ఎక్కడో ఫెళఫెళమని ఉరుము ఉరిమింది. దాని వెనకే! "ఛళుక్"మన్న మెరుపు. సరస్వతి కళ్ళల్లోనూ వందనం కళ్ళల్లోనూ నీటిజల......

"కాని బాబూ! మేము పంటలు పండిచ్చి నలుగురి పాణాలు నిలబెట్టే వాళ్ళమే కాని గొడ్డలితో చెయ్యి నరికి నోటికాడి బువ్వ ఎగర గొట్టే వాళ్ళం కాదయ్యా! మాకూ మనసులుంటాయి నాయనా! సచ్చేటప్పుడైనా అందరం కల్సి సస్తామయ్యా. సావో బతుకో నా గుడిసెలోనే తేల్చుకుంటాం కాని మీరెల్లిపొండి బాబుల్లారా!" అని వందనం కొడుకునూ కోడల్నీ గుడ్డల ఊయ్యాల్నీ చూచేడు.

కొద్ది సేపటి తర్వాత ఇందాకటి ముగ్గురూ ఎండు చేపతో సహా గాలి వానలో తేలుతూ ఊళ్ళోకి నడుస్తున్నారు.

ఎవరి ప్రాణాలుంచేదీ ఎవరి ప్రాణాలు తీసేదీ తెలీకుండా గాలోన మరింత ఎక్కువవుతోంది.

---

"నువ్వు అన్నం తినేముందు దేవుణ్ణి ప్రార్థిస్తావా?" ప్రశ్నించింది టీచర్ రామూని.

"అవసరం లేదు టీచర్. మా అమ్మ చాలా బాగా వంట చేస్తుంది" చెప్పాడు రాము.

— గొల్లపూడి శైలజ

# ఓహో! వచన రచనకు మేస్త్రి
# సాహో! రామకృష్ణ శాస్త్రి

— ఎమ్వీయల్




"రామకృష్ణశా[illegible] వాడు. తవ[illegible] వంటూ [illegible] శాస్త్రిగారు అగ[illegible] సాగర[illegible]. శాస్త్రి గారు [illegible] తవలోవే విలపెట్టు కున్నారు. [illegible] రామకృష్ణశాస్త్రిగారికి అంజలి ఘటించారు [illegible]

[illegible] గుమగుమల వడి వింటూ, బంగారం [illegible] శిఖరం చూస్తూ [illegible] గట్టి కట్టిన సాని [illegible] ఆ అల్లో, తర తర[illegible] శాస్త్రిగారి కథలు [illegible] పారిజాత వృక్షాన్ని [illegible] అల్లాగే [illegible] [illegible] శ్రీ[illegible] [illegible] తోడు [illegible] పాముల కథలు చెప్పిన ఆసామి.

దేవుళ్లయినా రారా! నాన్నా! అని పిలిచే ఆత్మీయతతో పాటలు రాసిన మల్లాది - శ్రోతలకు [illegible] గల చింత చిగురు, పొగరు గల చిలదాని [illegible] రుచి చూపించారు. "నారీ నారీ నడుమ మురారీ! హరికీ హరికీ నడుమ వయారి" అని శ్రోతల మీద పన్నీటి జల్లు కురిపించారు.

కన్యాశుల్కం చిత్రంలో తన లెక్చర్లకు లొంగని బుచ్చమ్మ కోసం విచారించే గిరీశాన్ని ఓదారుస్తూ "పక్కన మెలిగే చక్కని చుక్కకు చక్కిలి గింతా లేదేం గురుడా - కంచు మోతగా కనకం మోగదు విదారించరా వరుడా! పండంటి పిల్లకు పసుపు కుంకం ఎందు కున్నదేం గరుడా- దేవుడు చేసిన లోపాన్ని నీవు దిద్దుకు రారా వరుడా" అని దిద్దడం' మీద అందమైన 'పన్నే'శారు.

"వెన్నెల దీవల్లే - మెరుపూ తీవల్లే ఏదు మల్లె [illegible] ఎత్తు తూగే బంగారు పాప- ఎక్కడిదీ అందం ఎవ్వరిదీ ఆనందం"!

"[illegible] పావురమా! గడుసూ పావురమా; [illegible] తీరుగా పావురమా"

"ఒంటరి [illegible]గా పోయేదానా ఒక మాటా [illegible]"

"ఆ నాగవేమో, ఆ మనసేమో" వంటి చిక్కటి చక్కటి పాటలు "రేచుక్క" చిత్రంలో [illegible] 'పందిరి'లో "చక్కిలి గింతల [illegible] యింపు" అందించారు. "[illegible] కథ"లో "పాల కడలిలో పాల [illegible] జవరాలు పరువవ విలువగ - [illegible] ఏ పరుపానికి దీనవ కావలె- [illegible]" అనే మంచి

సన్నజాజిలా, సంపెంగలా
మత్తెక్కించే రచయిత
స్వర్గీయ మల్లాది రామకృష్ణశాస్త్రి
జయంతి జూన్ 15వ తేదీ
ఆ సందర్భాన్ని పురస్కరించుకొని
ఎమ్వీయల్ రాసిన
వ్యాసాన్ని పునర్ముద్రిస్తున్నాం.

[illegible] చిత్రంలో "యక్షగానం" [illegible] చేశారు.

[illegible] మల్లాది

[illegible]" చిత్రంలో మల్లాది "[illegible] ముక్క" కలిపి [illegible] రాశారు.

[illegible] అంటూ [illegible] కలవారి [illegible] వాటిన కొమ్మకు [illegible], మాటొక్క చివురుకు [illegible] ఎంచక్క ఎంచక్క" అన్నది [illegible] "చిలిపింత చిగురు సంపంగి గుబురు [illegible] - మనసైనా చినదానికి,

[illegible] మీద మనసు" అన్నది అంచ [illegible] వాడిపోయి, ఆ సంపెంగ రాలి [illegible].

"కనుపాప కరువైన కనులెందుకో - తనవారు కరులైన బ్రతుకెందుకో విరజాజి శిలపైన రాలేందుకే మల్లెలెందుకూ గాలి కలిసేందుకే" అని గుండెలతో పాటు రాబండలు కూడా కరిగే పాట రాశారు.

"తెల్లవార వచ్చె తెలియక నా
సామి మల్లి పరుండేవు లేరా" అనే పాట - వెన్నెల రేల రెల్లు వెన్నల గాలి వెల్లువ చూపినట్టు తెల్లారు జాముల దూరంగా ఆ వేణుగోపాలుని ఆలయంలో వేణువుతో పాటు ధ్వజస్తంభం మీద [illegible] చిరుగంటల గలగలలు విన్నట్టు - [illegible] గుసగుసమన్నట్టు వుంటుంది.

"మల్లి పరుండేవు మనలుతు
ఫుండేవు మారాము చాలింక
లేరా-
కలకలమని పక్షి గణములు
[illegible] కల్యాణ గుణధామ
లేరా-
తరుణులందరు దధి చిలికేటి
వేళాయె దైవ రాయా
నిదుర లేరా-"

అనే ఈ పాట చివరి వాక్యం తెలుగు భాషకు కాలికి పూవ-

"వల్లనయ్యా రార; నమగన్న వాడా
బుల్లి తండ్రి దారా బుజ్జాయి రారా
నాన్నా; మీ అమ్మ గోపెమ్మ
పిలిచేను - వెన్న తిందువు
గాని రారా..."

మీగడ [illegible] తోడుపెట్టినట్టున్న ఈ పాట మల్లాది రచనకు [illegible].

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**The Tour of "Whistle Wizard" K. Siva Prasad, Classical Musician and "Madhura Lasya Kalanidhi" Kala Krishna, Perini Nritya Exponent, accompanied by Peri Sriramamurthy on Violin, D.V.S. Sairam on Mridangam and M. Srinivasa Rao on Tabla. Organized by The Telugu Fine Arts Society.**

| Date | Place | Contact Person | Phone No. |
|---|---|---|---|
| 4/27/91 | Edison, NJ | Dr. Murthy Bhavaraju | (201) 334-4586 |
| 4/28/91 | Washington, DC | Dr. Sarma Modali | (301) 262-5891 |
| 5/02/91 | Madison, WI | Dr. Narayana Rao Velcheru | (608) 274-0726 |
| 5/04/91 | Chicago, IL | Mr. Ramachandra R. Hejeebu | (708) 798-6794 |
| 5/05/91 | Pittsburgh, PA | Dr. Sundararaman | (412) 367-3592 |
| 5/10/91 | Jacksonville, FL | Dr. Subban | (904) 721-2185 |
| 5/11/91 | Tampa, FL | Dr. K. S. Rao | (813) 863-8810 |
| 5/12/91 | Miami, FL | Dr. Bose | (305) 753-3039 |
| 5/17/91 | Indianapolis, IN | Ms. Moorthy | (317) 291-4246 |
| 5/18/91 | St. Louis, MO | Ms. Shantha | (314) 458-1840 |
| 5/19/91 | Memphis, TN | Dr. Padigipati | (901) 754-6673 |
| 5/24/91 | New Orleans, LA | Dr. Pratap Reddy | (504) 469-0769 |
| 5/25/91 | Houston, TX | Mr. Babji | (713) 240-3545 |
| 5/26/91 | Dallas, TX | Ms. Sandhya Reddy | (214) 423-6775 |
| 5/27/91 | Temple, TX | Mr. Vijay | (817) 773-5490 |
| 5/31/91 | Phoenix, AZ | Mr. Desiraju | (602) 992-0419 |
| 6/01/91 | Los Angeles, CA | Mr. K.C. Seshagiri Rao | (818) 349-4254 |
| 6/02/91 | San Francisco, CA | Mr. D.V. Sastry | (415) 992-1414 |
| 6/07/91* | Milwaukee, WI* | Ms. Rajani | (414) 529-5730 |
| 6/08/91* | Chicago or Detroit | | |
| 6/09/91* | Detroit or Cleveland | | |
| 6/14/91* | Connecticut | Ms. Usha Ramakantha | (203) 397-1784 |
| 6/15/91* | Philadelphia or Boston | | |
| 6/16/91* | Queens, NY | Dr. Murthy Bhavaraju | (201) 334-4586 |

**For further information and for arranging a program by these artistes, please call Dr. K.V. Rao (718) 886-4647, Dr. Murthy Bhavaraju (201) 334-4586 or Mr. Mahesh Saladi (718) 956-9151. * means program not confirmed as of 4/29/91.**

Congratulations!

Narasimha Rao, son of our members Lakshmi & Parinam Srinivasa Rao, married Romette Ramsuchit on May 25, 1991.

Bhavani, daughter of our members Prabhavati and Ammiraju Pemmaraju, married Vijayakumar Tammana on May 26, 1991.

Both the weddings were attended by a large number of TFAS members who enjoyed the feast and the social events.

May God bless both the couples with health, wealth & happiness.

FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS.
INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

CALL: 1-800-457-5646
FOR OUR SPECIAL REPORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

# ముల్లా నసీరుద్దీన్ కథలు



ఒకనాడు మౌల్వీగారి పెరటి దొడ్లో ఎవరిదో ఎద్దు చొరబడి, కూరపాదులు, పువ్వుల మొక్కలు అన్నీ తినేసింది. అది చూచి మౌల్వీ దానిని తరిమి వెయ్యబోయాడు. కాని, కొమ్ములు విసురుతూ, బుసలు కొడుతూ అది మౌల్వీని దగ్గరకు రానిచ్చింది కాదు. సమయానికి చేతిలో కర్ర లేకపోయింది. మొక్కలన్నీ తినేసికాని అది బయటికి పోలేదు. అది ఎవరి ఎద్దో కూడ మౌల్వీకి తెలియలేదు.

ఇది జరిగిన కొద్ది రోజుల తరవాత ఆ ఎద్దుని బండికి పూన్చి, దాని యజమాని తోలుకు పోతూవుండగా మౌల్వీ కంటబడింది. వెంటనే

## తలవంచుకోవడం

దారి పక్క నున్న చెట్టు నుంచి బడితె విరుచుకు వచ్చి, బండికి కట్టి వున్న ఆ ఎద్దుని కొట్టడం మొదలు పెట్టేడు.

"అయ్యో! అయ్యో! నిష్కారణంగా నా ఎద్దుని కొడుతున్నావేమిటయ్యోయ్!" అని బండి వాడు కేకలు పెట్టేడు.

దానికి మౌల్వీ ఇల్లా సమాధానం ఇచ్చాడు.

"నేను కారణం వుండే కొడుతున్నాను. ఆ కారణం నీ ఎద్దుకి బాగా తెలుసు. అందుకనే కొడుతూ వుంటే తలవంచుకుంది చూస్తున్నావుగా!"

## డాక్టర్ మహీధర నళినీ మోహన్

## సామెతలు

పెద్ద చెట్లకు సుడిగాలి పెనుభూతమే — చైనా సామెత

పంజరం చక్కదనం పక్షికి వచ్చదు — ఫ్రెంచ్ సామెత

అరగనిదే ముత్యాలకు మెరుగుండదు — జపాను సామెత

— భానుకుమార్

## వింత ప్రశ్నలు — ఒకే జవాబు

1. పాట పాడయ్యింది ఎందుకు?
ఇంట్లో దోపిడీ జరిగిందెందుకు?
జ: తాళంలేక

2. చెట్టెక్కే వారికి కావల్సింది ఏది?
కంచికి పేరు తెచ్చింది ఏది?
జ: పట్టు

3. పంట పండితే చేసేదేమిటి?
అబద్దాలకు చుట్టాలు ఏవి?
జ: కోతలు

4. చేతిలో కొలిచే కొలతను ఏమంటారు?
చాలా తెలివైన వాళ్లని ఏమంటారు?
జ: జాణ

5. బొమ్మ గంధం తీసిందెందుకు?
బావగారు కలం అడిగిందెందుకు?
జ: రాసేందుకు

6. నదిలో దిగే వారికి ఏం తెలిసి వుండాలి?
ఎడారిలోనైనా బ్రతికే చెట్టు ఏది?
జ: ఈత

—వై. శరచ్చంద్రశేఖర్, కర్నూలు


MOVIE TIME

42-92 Main ST., FLUSHING, N.Y. 11355

718 539 2214

ORIGINAL

TELUGU MOVIES

WE DO CONVERSION:

PAL ↔ NTSC

WITHOUT COLOR DROP

WE CARRY

TAMIL, MALAYALAM & KANNADA ALSO

WE SHIP BY U.P.S.



# అసలైన నిధి

రంగాపురం గ్రామం కరువు కాటుకాలతో ఎండి పోయింది. గ్రామంలో పొలాలన్నీ బీడువారి పోయాయి. కారణం గ్రామంలో మంచి నీటి సౌకర్యం లేదు. ప్రజలలో ఎక్కువ మంది బద్ధకస్తులు కావడంతో తమ ఆస్తు లను అమ్ముకొని ఇతర గ్రామాల నుండి సరుకులు తెచ్చుకుని జీవిస్తున్నారు తప్ప, పొలాలకు నీటి సదుపాయం గురించి ఎవరూ ఆలోచించలేదు. వ్యవసాయమే మానేశారు.

గ్రామంలో సోమరితనం పెరిగి పోవడం చూసిన గ్రామ పెద్దకు విచారం కలిగింది. ఎన్నో రకాలుగా ప్రజలను మార్చాలని ప్రయత్నించినా ఫలితం కన బడలేదు.

ఒక రోజు గ్రామంలో జాతర జరుగు తోంది. ఆ జాతరలో గ్రామ పెద్ద భార్యకు పూనకం వచ్చింది. ఆ పూన కంలో గ్రామ దేవత పోలేరమ్మ వచ్చి "ఒరే మీ గ్రామంలో మీ అందరికీ మంచి చేయాలని తూర్పు వైపు వున్న దారిలో బంగారపు నిధి వుంచాను. మీరంతా కలసికట్టుగా దానిని తీసుకుని సుఖందా వుండండి" అంది.

విన్న వెంటనే గ్రామస్థులందరు గున పాలు, పారలు తీసుకుని ఊరు చివరకు చేరుకొని తవ్వకం ప్రారంభించారు. అలా తవ్వకం చాలా దూరం సాగింది. ఓ వారం రోజులు గడిచింది. సుమారు ఓ పదిమైళ్ళ దూరం తవ్వారు. బంగారపు నిధి కనబడలేదు. ఇంకా తవ్వకం సాగిద్దా మన్నా వారికి చెరువు అడ్డం రావడంతో వెనక్కి వచ్చేశారు. గ్రామదేవత తమను మోసం చేసిందని గ్రామాధికారితో అన్నారు.

దానికి గ్రామాధికారి నవ్వుతూ "నిధీ లేదూ, బంగారం లేదు. మీ అందరిలో మార్పు రావాలని నేనే ఈ నాటకం ఆడించాను. మీ అందరూ నిధిపై ఆశతో పది మైళ్ళ దూరం [illegible] వున్న ఆ చెరువు వరకు కాలువ తవ్వారు. ఇప్పుడు ఆ చెరువులో నీళ్ళు కాలువ ద్వారా గ్రామంలోనికి తెస్తే మీ పొలాల్లో బంగారం పండుతుంది. అదే అసలైన నిధి" అన్నాడు.

గ్రామస్థులందరూ నిజం తెలుసు కుని చెరువు నీళ్ళను వారు త్రవ్విన దారి ద్వారా గ్రామంలోకి రప్పించి వ్యవసాయం చేయడం మొదలెట్టారు.

—కె.వి. మధుసూదనరావు

అబద్దీకుని ఇల్లంటుకొందంటే అదీ అబద్ధమే అంటారు - టర్కీ సామెత

అరటి చెట్లు రెండుసార్లు కాయవు- మలయా సామెత

ఆహారం అమృతమైనా తినే వారు తనదే - ఆఫ్ఘన్ సామెత

కాలమును పోలిన ఘన బోధకుడు వుండడు - పర్షియా సామెత

భల్లూక సరసము, బరకడం పీకడమే- ఆఫ్ఘన్ సామెత

-భానుకుమార్.

# సొంతబుద్ధి

పట్నం నుంచి సరుకులు తెచ్చి పల్లెలో తిరిగి అమ్ముకునే సారయ్యకి ఆడంబరా లెక్కువ. ప్రతిదీ సాధించాలని ఎవరూ వూహించనంత గొప్పవాడయిపోవాలని ఉబలాటం. అస్తమానం కోయ దొరలు, మంత్రాలు, మూలికలు అంటూ వెంప ర్లాడుతుండేవాడు.

ఓ రోజు పట్నం నుంచి వస్తుండగా చిట్టడవిలో దారి తప్పాడు సారయ్య. కనుచీకటి పడింది. తిరగ్గా తిరగ్గా అడ విలో ఒక శిథిలాలయం కనిపించింది. బిక్కు బిక్కు మంటూనే అక్కడకు చేరాడు. ఎలాగైనా ఆ రాత్రికక్కడ కాల క్షేపం చేస్తే పొద్దునే తన వూరికి వెళ్ళి పోవచ్చని అతడి ఉద్దేశం.

తన వెంట తెచ్చిన రొట్టెలు తిని,



సరుకుల మూట పక్కనే పెట్టుకుని పడుకు న్నాడు. దూరంగా అక్క డక్కడ జంతువుల అరుపులు వినబడు తున్నాయి. మొదట్లో కాస్త భయపడ్డా నెమ్మదిగా ధైర్యం పుంజుకున్నాడు. అట్లాంటి శిథిలాలయాల్లోనే విచిత్రమైన శాసనాలుకానీ, నిధి రహస్యాలుకానీ వుంటాయని విన్నాడు. తెల్లవార్లూ అదే ఆలోచిస్తున్నాడు సారయ్య.

పొద్దునే లేచి ఆలయ మంతా బాగా చూశాడు. మంటపంలో ఒక శిలా శాసనం కనిపించింది. అది కూడబలు క్కుని చదివి ఎగిరి గంతేశాడు. ఆ ఆలయంలో వరసగా మూడు రాత్రులు ఎవరైనా జాగారం చేసి ప్రార్థిస్తే దేవి ప్రత్యక్షమై వరమిస్తుందని రాసి వుంది అందులో. ఎలాగో ఒక రాత్రి జాగారమై పోయింది. మిగిలిన రెండు రాత్రులూ మేలుకుంటే దేవి వరం అందుకోవచ్చు.

అలా ఆలోచించి కష్టంమీద మిగిలిన రెండు రాత్రులూ జాగారం చేశాడు సారయ్య. మూడు రాత్రులూ గడిచాయి. ఉదయాన్నే సాష్టాంగపడ్డాడు. అంతలో దేవి ప్రత్యక్షమై వరం కోరుకోమంది. మతి పోయినట్లయిన సారయ్యకు ఏం కోరుకోవాలో వెంటనే తట్టలేదు. కానీ చప్పున తన ఊళ్ళో ప్రతివాళ్ళకీ సలహా ఇచ్చే పెద్దలు గుర్తొచ్చారు. వెంటనే అతడి బుర్రలో మెరుపు మెరిసింది.

"తల్లీ ఊళ్ళోకి ఓసారి వెళ్ళొచ్చి వరం కోరుకుంటా" నన్నాడు. దేవి మాయమైంది.

ఆఘమేఘాల మీద పరుగెత్తు కెళ్ళాడు. సారయ్య విడివిడిగా పెద్దలను కలుసుకుని "ఏం వరం అడిగితే బాగుం టుంది?" అని ఆరాతీశాడు.

"డబ్బుంటే సాధించలేనిదేమీ లేదు. కాబట్టి అదే కోరుకో"మన్నాడు ఒక పెద్ద.

"మంత్రశక్తి వుంటే డబ్బూ సాధిం చవచ్చు. కాబట్టి దాన్నే అడుగు" అన్నాడు మరో పెద్ద. నిదానంగా ఆలో చించుకున్నాడు సారయ్య.

శిథిలాలయం దగ్గరకు వెళ్ళి సాష్టాంగ పడి "తల్లీ, నాకు డబ్బూ, మంత్రశక్తి రెండూ కావాలి" అని మొక్కాడు. దేవి ప్రత్యక్షమై అలాగే అని వరమిస్తుందను కున్న సారయ్యకు ఆశాభంగ మయింది.

"మూర్ఖుడా! నీకేం కావాలో తెల్సు కోలేనివాడివి వాటితో మటుకు ఏం చేస్తావు? ముందు సొంత బుద్ధి ఉపయో గించడం నేర్చుకో" అనే మాటలు విని పించాయి కూడా. *

— ప్రభల జగన్నాథరావు

# పొడుపు కథలు

* పొయ్యి మీద పప్పు, అది ఉడికితే ముప్పు.
* పొట్టిదానికి పుట్టెడు బిడ్డలు
* నడవలేని ఆవు నాలుగు శేర్ల పాలిచ్చు
* చుట్టు కంప, కంపకు పెంకు, పెంకులో శంఖు, శంఖులో తీర్థం.
* తల్లి గయ్యాళిగంప, బిడ్డలు రత్నమాణిక్యాలు
* మేసేది కాస్తంత మేత, కూసేది కొండంత మోత
* మోకాటి బురదలో మొండివాడు దిగబడ్డాడు

* మేము గూళ్ళలో వుంటాం. కాని పక్షులం కాదు. మరెవ్వరమో?

—ఎస్.ఎన్.రసూల్

[illegible]

[illegible]

*INCREDIBLE & ADMIRABLE "HUMAN FLUTE"* *RECEIVED STANDING OVATIONS IN U S A.*

# TELUGU FINE ARTS SOCIETY, INC.

(A not for profit Organization)
*proudly presents a DOUBLE FEATURE*

## CLASSICAL MUSIC
by

# 'HUMAN FLUTE' SIVA PRASAD

Accompanied by
P SRIRAMA MURTHY on VIOLIN
D V S SAIRAMAM on MRIDANGAM
M SRINIVASA RAO on TABLA

and

## PERINI NATYAM
by

# 'K A L A K R I S H N A'

## AT 2 PM ON SUNDAY, JUNE 16, 1991
at
P S 22 – THOMAS JEFFERSON SCHOOL, FLUSHING, NEW YORK

SUGGESTED DONATIONS
Adults: MEMBER: $ 5.00; NON–MEMBER: $ 8.00
YOUTH $ 3.00

*Encouraged by Sri M. Balamuralikrishna and Ustad Bismilla Khan K. Siva Prasad became a " HUMAN FLUTE " and gives concerts both in Carnatic and Hindustani styles. Prime Minister Mrs. Indira Gandhi heard his "youthful, charming and enthralling" three hour concert at her residence in 1983. He presented more than 1000 programs in India and abroad.*

*KALA KRISHNA: Rolla Kistayya is known to be the ONLY artist who can perform the complete NAVA JANARDHANA PARIJATHAM in the present time. He is a disciple of Kalaprapurna Nataraja Ramakrishna and received titles 'ABHINAVA SATYA BHAMA' and 'MADHURA LASYA KALA NIDHI' and many honors in India. He also toured abroad under various ICCR cultural programs. He will give lecture demonstration of Perini Natyam and few items.*

*This group is visiting us under a partial travel grant from the INDIAN COUNCIL FOR CULTURAL RELATIONS (ICCR) and being sponsored by Telugu Fine Arts Society.*

THIS GROUP HAS ALREADY GIVEN MORE THAN 30 PERFORMANCES IN THEIR CURRENT US TOUR

*For further information, please call:*
Dr. Murty Bhavaraju: (201) 334–4586; Mr. Mahesh Saladi: (718) 956–9151
Dr. K V Rao: (718) 886–4647; Mr. Venkata N Meka (212) 293–8070

**Directions:**

THOMAS JEFFERSONS SCHOOL IS ON SANFORD AVENUE BETWEEN MURRAY STREET & 155TH STREET
DIRECTIONS FROM HINDU TEMPLE: PROCEED ALONG BOWNE STREET GOING NORTH TILL YOU SEE SANFORD AVENUE (ABOUT 5 OR 6 BLOCKS). MAKE A RIGHT ONTO SANFORD AVENUE AND AFTER ABOUT 8/9 BLOCKS LOOK FOR SCHOOL AFTER MURRAY STREET



కన్నడ కథ

# పిల్లల లోకం

మూలం: అనుపమా నిరంజన్
తెలుగు: వాడ్రేవు వీరభద్రుడు

టాంగా గేటులోపలి కొచ్చింది. బయట చీకటి, ఇంట్లో వెలుగు. పదహారు మెట్లెక్కాలంటే శక్తి చాలక ఆమె 'ఉస్స్' అంది. పక్కనే వున్న భర్త ఆమె రెక్క పట్టుకొని మీది కెక్కించడానికి సిద్ధపడుతూ "సరూ, జాగర్త!" అని నెమ్మదిగా అన్నాడు.

చీకట్ని చీలుస్తూ కళ్ళు జిగేల్‌మనే వెల్తురొచ్చింది, కారు హెడ్ లైట్ల నుంచి. కారు ఆగింది. ఆగిన తర్వాత కూడా కారు కళ్ళు కొంచెం సేపు వెలుగుని విరజిమ్మాయి.

కారులోంచి ఓ యువతి దిగింది. ఆమె వెనక నలుగురైదుగురాడవాళ్ళు. రెండు మూడు గొంతుక లొక్కసారే "నెమ్మదిగానెక్కు సుమిత్రా!" అన్నాయి.

ఇద్దరి పరిస్థితీ ఒక్కటే! పండ్లతో నిండుగా విరగ కాచిన కొమ్మల్లాగ ఓ అడుగు వెయ్యడమంటే కష్టంగా వుంది. తెల్లని దుప్పట్లు పరిచిన మంచాలు ఎదురుగా వున్నాయి, వాళ్ళు పడుకోడానికి.

నిద్రపోగలరా?

దొరికిన ప్రాణిని బలవంతంగా దగ్గరకు లాక్కొని భక్షించే ఆక్టోపస్ సముద్రంలో భయంకర మైన కెరటాల్లాగ లేస్తూ లేస్తూ కిందికి దిగుతూంది. ఒక సారి, రెండుసార్లు, మూడు సార్లు. ఒంట్లోని శక్తి యినక లాగ ఆ కెరటం కింద జారిపోతూంది.

"అయ్యో దేవుడా!"

"అదేంటి సుమిత్రా, ఓర్చుకోవాలి."

(భరించలేని ఈ బాధని ఓర్చుకోవాలా? దీనికి అం తంటూ వుందా? ఓర్చుకొని బతికుంటానా? ఏంటి పరిస్థితి!)

పళ్ళ బిగువున నొప్పిని భరిస్తూ మంచం మీదున్న సరోజ వుబికే కన్నీటిని ఆపుకుంది. ఆమె నోదార్చే వాళ్ళు లేరు. భర్త బయటే వుండి పోయాడు. అయినా ఈ మాటలవల్ల నొరిగే దేముంది గనక?

నేలమీదకి దిగిన ఇద్దరి పిల్లల ఏడ్పులూ 'కేర్'మని ఒక్కసారే వినిపించాయి. తెల్ల దుస్తుల వాళ్ళు ఒకటే హడావుడి. కత్తెరల శబ్దం, మందుల వాసన.

"ఏ బిడ్డ?" ఆత్రుతతో కూడిన ప్రశ్న.

"పాప!"

"అయ్యో!"

ఈ వార్త కోసం ఎదురు చూస్తున్న కారు నిరాశతో వెను తిరిగి పోయింది. అంతవరకూ ద్వారం దగ్గరే నిల్చున్న వ్యక్తి అడిగాడు— "మా ఆవిడకో?"

"బాబు."

"సరోజ బాగుందా?"

" ఆ, నార్మల్ డెలివరీయే"

తేలికపడిన గుండెలతో హాయిగా వూపిరి పీల్చేడు.

ఒకమ్మాయి - ఒకబ్బాయి

దగ్గర్లోనే పడుకొని వున్న ఆ పసివాళ్ళిద్దరూ ఒకర్నొకరు చిరునవ్వుతో పలకరించుకున్నారు.

"ఇక్కడ చలి బాగా వుంది. కదూ?" బాబడిగాడు.

"అవును, అమ్మ కడుపులో వెచ్చగా వుండేది."

పాప అంది. కరెంటు దీపాల వెలుగు చూడలేక పసివాళ్ళిద్దరూ కొంచెం సేపు కళ్ళు మూసుకున్నారు. కాని వెంటనే మెలకువ వచ్చేసింది.

"ఆకలేస్తుందబ్బాయ్, ఏం చెయ్యనూ?"

"అప్పుడే ఏం పెడతారూ? నోట్లో వేలు పెట్టుకొని చప్పరించు." అమ్మాయి వేలిని నోట్లో పెట్టుకొని చుట్టూ చూస్తుంది.

మర్నాడు.

స్నానానికి యిద్దర్నీ ఒకే చోటుకి తీసుకొచ్చారు. కలకలమంటూ పడుతూన్న గోరు వెచ్చని టాప్ నీళ్ళు. తెల్లని బేసిన్, వాసన సబ్బు. వాటన్నిట్నీ చూసి "స్నానమంటే నాకు బలే సరదా" అని అబ్బాయన్నాడు.

"నాకస్సలు పడదు" అమ్మాయంది.

"నీళ్ళలో కాళ్ళూ చేతులూ కొట్టుకుంటూ స్నానం చేస్తే ఎంత మజాగా వుంటుందో! కంటిలో సబ్బు నురగ పడితే బాధగా వుంటుందనుకో!"

"అలాంటి స్నానం ఎవరిక్కావాలి బాబూ?"

"నువ్వు విచిత్రమైన పిల్లవి! స్నానం చెయ్యడానికి అసలు నీకు శక్తేదీ. అమ్మ కడుపులో వుపవాసమున్నావో ఏమో?"

"దేనికి లోటని ఉపవాసముండడానికి? కావల సింది క్షణాల్లో నాముందు వాల్తుం***ది!"

అవును! కోరడమే తడవుగా సుమిత్ర ముందు ఆ వస్తువులొచ్చి పడేవి.

ధనవంతుల యింటిలో ఒక్కగా నొక్క కోడలు. ఐదేళ్ళయింది పెళ్ళయి. ఇంకా తల్లి కాలేదు. అందరూ లోలోనే ఆడిపోసుకుంటున్నారు. కాలంగడుస్తున్నకొద్దీ వారసుడు లేడనే చింత సుమిత్ర భర్తకి ఎక్కువ కాసాగింది. మనవడ్ని ఎత్తుకోవాలనే ఆత్రం అత్తలో కనిపిస్తూంది.

అలాంటి సమయంలో సుమిత్ర తల్లి కాబోతూందనే మాట ఆమె భర్తకి తెలిసింది. లేడీ డాక్టర్‌కి చూపించ మని తల్లితో చెప్పాడు. డాక్టరమ్మ పరీక్షచేసి "కంగ్రాచ్యు లేషన్స్" చెప్పింది. ఈ వార్తకి రెక్కలొచ్చి క్షణంలో ఊరంతా వ్యాపించేసింది. సుమిత్ర భర్త ఆనందం పట్టలేక పోతున్నాడు——"సుమీ, యివాళ రాత్రికి పిక్చర్ కెళదాం తయారవు" అని సుమిత్రతో అన్నాడు.

సుమిత్ర చెవుల్లో అమృతం కురిసింది. పెళ్ళయాక భర్తతో కలిసి సినిమా కెళ్ళడం యిది రెండవసారి. ఇన్నాళ్ళ గుండెల్లో గూడు కట్టుకొన్న బాధ తొలగి పోయింది. చీకట్లు పోయాయి. ఆనందం వెల్లి విరిసింది. సంతోషంతో ఊగిపోయింది. గంతులు వేసింది.

ఏనాడూ తనతో ముచ్చటగా ఒక్కమాట కూడా మాట్లాడని భర్తసినిమాకుతయారుకమ్మని అడిగాడు. తయారై వచ్చిన తనని చూసి "సుమీ, నువ్వెంత అందంగా వున్నావు!" అని అన్నారు. ఓహో..సుమిత్ర ఆనందానికి అవధి లేదు....

ఆ రాత్రి సుమిత్ర తనని తాను మర్చిపోయింది భర్త కౌగిట్లో...

"సుమీ నాకు బాబు కావాలి."

సుమిత్ర కూడా ఆశించేదదే.

వారసుడి కోసం మాత్రమే ఆత్రుతతో ఎదురు

చూస్తున్నాడతను. సుమిత్ర మీద చూసిన ప్రేమ క్షణికమే అయింది. అతనికి పనులు బాగా ఎక్కువై పోయాయి. ఇంటిక్కూడా రావడం మానేస్తున్నాడు. ఖాళీ కారు చూడగానే సుమిత్ర మనస్సు చివుక్కుమనేది. బాధతో విలవిల్లాడి పోయేది. అలాంటప్పుడు నేనున్నాను సుమా అని గర్భంలోని శిశువు సుమిత్రని హెచ్చరించేది.

భర్త తన దగ్గరుండాలని, అతనితో హాయిగా కబుర్లు చెప్పుకోవాలని సుమిత్ర ఆరాట పడేది. అతను రాడని కబురు రాగానే ఆమె హృదయం శూన్యమై పోయేది. అందుకే రకరకాల వంటకాలు, అనేక రకాల ఫలజాతులు తన ముందు వున్నా తినాలని పించేది కాదు సుమిత్రకి.

"గర్భిణీ స్త్రీ కోరికల్ని అణుచుకోకూడదు. నీకు కావలసినవి అడిగి తిను. నువ్వు పుష్టిగా వుండాలి" అని అత్త సలహా యిచ్చేది. సుమిత్ర మాత్రం పుష్టికరం కాలేకపోయింది.

టానిక్కులు, మాత్రలే ఆమెకాహారమయ్యేవి.

సుమిత్ర పంజరంలోని చిలుక. బయటికి, షికారు కెళ్ళాలని వుండేది - అలా చల్లగాలికోసం. అయితే గర్భిణీ స్త్రీ సంధ్య వేళ అప్పుడు తిరక్కూడదనేది ఆమె అత్త. సుమిత్రతో బాటు ఆమె కోరికలూ బందీ అయిపోయాయి.

సుమిత్రకి తల్లి లేదు. అంచేత సీమంతం అత్తే చేసింది. ఇల్లు అలంకరించేరు. బంధువర్గం, మిత్రులు అంతా వచ్చేరు. విలువైన చీరలొచ్చాయి. షాపులో చీరలు కొనేటప్పుడు భర్త దగ్గరుంటే బావుండునని పించింది సుమిత్రకి. కాని అతను రాకుండానే "నీకు కావలసి నన్ని తీసుకో, డబ్బు బాధ్యత నాది" అని అన్నాడు. ఇంతేనా అతని బాధ్యత. అందమైన చీరలో భార్యని చూడాలని వుండదా?

సుమిత్ర సీమంతం నాడు కూడా ఆమె భర్త యింట్లో లేడు. అత్త కొడుకు మీద మండిపడింది. ఎలాగో ఆ కార్యక్రమం పూర్తయింది. అందరికీ కంటి పాప లాంటి సుమిత్ర ఆనాళ సాయంకాలం ఒంటరిగా తన గదిలో వెక్కి వెక్కి ఏడ్చింది. అన్నీ వున్నాయి. తిండికీ బట్టకీ లోటు లేదు. కాని ప్రేమ అనే అమృతపాత్రే ఖాళీ!

సుమిత్ర కిప్పుడు తొమ్మిది నెలలు నిండాయి. అందరూ ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. మనవడి కోసం అత్త ఎన్నెన్నో ఏర్పాట్లు చేసేస్తూంది.

***

"బావుంది; అయితే నీకోసం అంతా ఎదురు చూసారన్నమాట. ఎంతో సంతోషించి వుంటారు, అవునా" బాబన్నాడు.

"ఏమని చెప్పను. నేను పుట్టక ముందు నిండా జనంతో కారు వచ్చింది. అమ్మాయని తెలియగానే నన్ను చూడ కుండానే వాళ్ళంతా తుర్రుమన్నారు" పాప అంది.

అబ్బాయి పకపకా నవ్వాడు.

***

ఏడుస్తూన్న పాపనెత్తుకొని నర్సు వరండాలోకొచ్చింది. అప్పటికే అక్కడో ఆయా బాబు నెత్తు కొని వుంది. ఆ బాబు పాపని చూసి— "ఏమిటలా ఏడుస్తున్నావ్, పొట్ట నిండలేదా?" అని అన్నాడు.

"నన్నెత్తుకోడ మెందుకూ, నా వొంటినిలా నలిపేయడ మెందుకు? నన్ను పిండి పిండి చేసేస్తున్నారు."

"చాల్లే, ఎత్తుకుంటే ఎంత బావుంటుందని! అందులోనూ మా నాన్న ఎత్తుకుంటే ఎంత ఆనందంగా వుంటుందో తెల్సా."

"ఆనందమో, సుఖమో నాకేం తెలుసు? మా నాన్న నన్ను ముట్టుకోనే లేదు."

"ఏం మీ నాన్న యిక్కడికి రాలేదా?"

"నాన్న కెన్నో పను లుంటాయుట అమ్మ అంటూంది. మీ నాన్న రోజూ వస్తారా?"

"మరేంటను కున్నావ్. వచ్చీ రాగానే నన్నెత్తుకుంటారు. ముద్దుల్లో ముంచేస్తారు... అమ్మతో కూడా ఎంతో సరదాగా వుంటారు...."

***

భార్య సరోజని అతను ప్రాణాధికంగా చూసుకుంటాడు. అంత వరకూ పరిచయమే లేని ఆ అమ్మాయి తన యింటికి యిల్లాలుగా వచ్చింది. సరోజ అందమైనది, గుణవతి కూడా. ఒక్క నెలలోనే యిద్దరూ పాలూ చక్కెరలాగ కలిసిపోయారు.

నిజానికి వాళ్ళది ఇల్లు కాదు, ఓ చిన్న గూడు. అయినా అనంత్‌కి అందులోనే ఏదో ఆకర్షణ. వాళ్ళు పేద వాళ్ళే. అయినా అతనికోసం ఎదురు చూసే అర్ధాంగి. వేడిగా, రుచికరంగా పెట్టిన ఆ యిల్లాలి భోజనం, మురిపాలొలికించే ఆ ముద్దుగుమ్మ మాటలు- సరోజే అనంత్‌కి సర్వస్వం.

"సరూ, నీలాంటి భార్య దొరకడం పూర్వ జన్మలో నేను చేసుకున్న పుణ్యఫలం."

"ఈ మాట అనవలసింది నేనండీ." అంటూ సరోజ ఆనందబాష్పాలురాలుస్తుంది. వాళ్ళ జీవితంలో అనురాగం ఎప్పుడూ పచ్చగానే కనుల పండువుగా వుంది.

సరోజొకనాడు సిగ్గుల మొగ్గయి అనంత్ కో కొత్త మాట చెప్పింది. పట్టరాని ఆనందంతో అనంత్ ఆమె చెయ్యిపట్టు కొని "నిజమేనా...నిజమేనా..." అంటూ ఆమెనలా చూస్తూ వుండి పోయాడు. మొగ్గ వికసించి పువ్వయితే ఆ అందాన్ని చూడ్డానికి రెండు కళ్ళూ చాలవంటారు. అనంత్ పరిస్థితి అంతే అయింది. భార్యనలా చూస్తూనే వుంటాడు, ఆమెకు సేవలు చేస్తూనే వుంటాడు, అయినా అనంత్‌కి తృప్తి తీరదు.

కాని సరోజ మాత్రం— "ఇంటి పనుల్లో శ్రీవారు చేతులు పెట్టడానికి వీల్లేదు" అని ఆజ్ఞ జారీ చేసేసింది.

"చిత్తం దేవీ! కనీసం మీ అమ్మా నాన్ననిపిలిపిస్తే..."

"నాకే మయిందని... ఎవ్వరూ అక్కర్లేదు."

ఎన్నిరకాల పళ్ళో తెస్తాడు అనంత్. వద్దంటూనే అన్నీ తినేసేది సరోజ. 'బాబు, సరోజలా అందంగా ముద్దు గా వుండాలి...' ఇలాంటి ఆలోచనల్తో అనంత్ పులకిస్తూ వుంటాడు.

రోజూ సాయంకాలం సరోజనలా ఊరవతలి చెరువు గట్టుకి షికారు తీసుకెళ్తాడు— మంచి గాలి కోసం. చుట్టూ పచ్చని పొలాలు. ఇంటికి వచ్చే ఆలమందలు. ఆ పక్కనే పచ్చని గడ్డి మైదానంలో కేరింతలు కొడుతూ ఆడుకొనే చిన్నారి పాపలు. ఈ దృశ్యాలన్నీ కనుల పండువుగా చూస్తూ, వీనుల విందుగా కబుర్లు చెప్పుకుంటూ సరోజా అనంత్ లుకొంత సేపు అక్కడున్న దిబ్బమీద కూర్చుంటారు.

"మీకు బాబు కావాలా, పాపా?" సరోజ ప్రశ్న.

"ఎవరయినా ఒకటే. మరి నీకో?" అనంతడిగాడు.

మాట్లాడకుండా సరోజ నవ్వేసింది. ఆమె చేతివేళ్ళు పట్టుకొని "మనమొకసారి డాక్టర్ దగ్గరి కెళ్ళాలి సరూ" అని అన్నాడు.

"అలాగే."

"అన్నట్టు, మీ వాళ్లింటికి ఎప్పుడు వెళ్తావట?"

"నే నొక్కర్తినే వెళ్ళను! మీరూ వస్తేనే."

"పనొదిలేసి ఎలా వచ్చేది చెప్పు?"

"అయితే నేనూ వెళ్ళను... మీరొస్తేనేనూ..."

తనను వదిలి పెట్టి వెళ్ళలేక పోతున్నందుకు సరోజమీద అనంత్‌కి మరింత అనురాగం కలిగింది. ఆనందించేడు. ఆమె చూపెట్టేపట్టు దలకి కోపగించుకోలేదు.

చీకటి పడగానే ఇంటికి బయలు దేరారు. ఎత్తు పల్లాలొచ్చిన చోట ఆమె చెయ్యి పట్టుకొని మరీ నడిపించే వాడు.

మర్నాడు డాక్టరు దగ్గరి కెళ్లారు. పరీక్ష చేసాక- "హెడ్ ఫిక్స్ కాలేదు. డెలివరీ కష్టం కావచ్చు. హాస్పిటల్ లో జాయిన్ చేస్తే మంచిది" అని డాక్టరన్నాడు.

అనంత్‌కి బెంగ పట్టుకుంది.

చీరకావాలని సరోజంటే యిద్దరూ బట్టల కొట్టుకి వెళ్ళేరు. సరోజ ఓ చీర తీసింది. "నూట ముప్పయ్య"ని షాపు వాడు చెప్పాడు. ఇంకా తక్కువ ధరది కావాలని చెప్పింది.

"డెలివరీ కని నూటయాభై వుంచాం కదా, ఆచీరే తీసుకో" అనంతన్నాడు.

"వద్దండీ" అని సరోజ నెమ్మదిగా చెప్పింది. "పురిటి సమయంలో కట్టడానికి. ఆ తర్వాత దాన్నొదిలెయ్యాలి. డబ్బు ఎక్కువగా వుంటే మీ బాబుకి పనికొస్తుంది దాచండి" అనురాగం ముందు ఆడంబరం తల వంచు కొంది.

"మీ నాన్న చాలా మంచివారు" కథంతా విన్నాక అమ్మాయి అంది.

"మా అమ్మ మంచిది కాదా?" అలిగినట్టుగా అబ్బాయడిగాడు.

"అమ్మ ఎప్పుడూ మంచిదే. వేరే చెప్పనక్కర్లేదు."

ఔనన్నట్టు అబ్బాయి తల ఆడించేడు.

ఆయా, నర్సుల సంభాషణ యింకా ఓ కొలిక్కి రాలేదు.

****

పదకొండో రోజు!

ప్రసూతి గృహం ముందు ఓ కారు, ఓ టాంగా నిల్చున్నాయి.

బాబు నెత్తుకొని సరోజ నెమ్మదిగా బయటి కొచ్చింది. పదహారు మెట్లు! దిగడం తేలికే. టాంగాలో బాబుతో పాటు కూర్చుంది. టాంగాలో సామాన్లు వేయిస్తున్నాడు అనంత్.

ఇంతలో—

వొంటి నిండా శాలువా కప్పుకొని సుమిత్ర బయటికొచ్చింది. ఆమె వెనక పాపనెత్తుకొని నర్సు వచ్చింది.

ముఖం చుట్టూ వున్న బట్టని తొలగించి— "ఏ అబ్బాయ్!" అంటూ పాప పిల్చింది.

అప్పుడే ముందుకి కదిలిన టాంగాలో అమ్మ వొడిలోంచి ఆ కేక విని— "వస్తున్నావా, మా యింటికి?" అంటూ బాబు అడిగేడు.

కార్లోకి యిష్టం లేనట్టుగా వెళ్తూ, ఆ అమ్మాయి తన అందమైన లేతపెదవుల్ని ముద్దుగా కదుపుతూ "ఓ! వస్తాను, పెద్దయ్యాక!" అంది.

తెలుగుజ్యోతి సభ్యత్వానికి మీ మిత్రులను ప్రోత్సహించండి!!



# 'భావయోగ' సిద్ధుడు

అనుష్ఠాన వేదాంతి శ్రీ రామకృష్ణ పరమహంస 154వ జయంతి సందర్భంగా ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్

ఆధునిక భారతదేశపు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, రాజకీయ, సాహిత్య రంగాలను ప్రభావితం చేసిన మహనీయులెందరో పందొమ్మిదవ శతాబ్దంలోనే జన్మించడం ఆనాటి కాల ప్రభావం అనాలి. చారిత్రక అవసరం అనాలి. అటువంటి మహనీయులలో శ్రీ రామకృష్ణ పరమహంస ప్రాతః స్మరణీయుడు.

వేదకాలం నుంచి వేల ఏళ్ళుగా వస్తున్న వేదాంతాన్ని, తాత్విక సాధనను ఆధునిక మానవుడికి అరచేతి నవనీతంగా అందించినవాడు శ్రీ రామకృష్ణ పరమహంస.

ఆయనలో నవవిధ భక్తులు, జ్ఞాన వైరాగ్యతత్వాలు, ఉపాసనా రీతులు సంగమించాయి. అందుకే విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ ఆ పరమహంస జీవిత మహత్వాన్ని గురించి ఒకసారి ఇలా అభివర్ణించాడు:

"మానవ జీవిత పరిపూర్ణత్వ సాధనకై భారతీయ ఆధ్యాత్మం అందించిన అన్ని ఉపాసనా మార్గాలు శ్రీ రామకృష్ణ పరమహంస ధ్యాన సాగరంలో లీనమై వున్నాయి. బ్రహ్మానంద తేజం అనేక రీతులలో ఆయన నుంచి ప్రస్ఫుటం అయింది".

అవును. రామకృష్ణ పరమహంస మానవుల మధ్య నడిచిన దివ్య పురుషుడు. దైవ సాక్షాత్కారం పొందిన ఆధ్యాత్మిక తేజో సంపన్నుడు.

ఆయన అనుష్ఠాన వేదాంతి. ఆచరణసాధ్యమైన రీతిలో జీవన పరతత్వాన్ని ఉపదేశించిన దేశికోత్తముడు. భావయోగసిద్ధుడు.

శ్రీ రామకృష్ణుని తండ్రి పేరు క్షుదిరాముడు. తల్లి చంద్రమణీదేవి. ఆయన అసలు పేరు గదాధర్. చిన్నప్పుడు ముద్దుగా 'గదాయ్' అని పిలిచేవారు. రామకృష్ణుడు 1836 ఫిబ్రవరి 18వ తేదీన కామార్పుకుర్‌లో జన్మించాడు. ఆనాటి తిథి, వార, గ్రహ, నక్షత్రాలను బట్టి ఆ శిశువు లోకారాధ్యుడవుతాడని దైవజ్ఞులు పేర్కొన్నారు.

గదాధరుడు పెరిగి, పెద్దవాడై విద్యాభ్యాసానికి వెళ్ళేవాడు. మిగిలిన పిల్లల వలె కాక అతను ఎప్పుడూ దైవ ధ్యానంలో గడిపేవాడు. దేవతా విగ్రహాలు సంపాదించి పూజలు చేస్తుండేవాడు. పురాణ ప్రసిద్ధి చెందిన ధర్మమూర్తుల, మహావీరుల చరిత్రలను ముత్యాల కోవ వంటి స్వదస్తూరీతో వ్రాస్తుండేవాడు.

చిన్నతనంలోనే తల్లీ దండ్రీ మరణించారు. మొదటి నుంచి వేదాంత ధోరణిలో వుండే గదాధరుడు త్వరలోనే కోలుకొని, దైవారాధనలో నిమగ్నుడయ్యాడు.

గదాధరునికి తొమ్మిదవ ఏట ఉపనయనం అయింది. తనకు బొడ్డు కోసి లాలించిన మంత్రసాని 'ధని' దగ్గర మొదటి భిక్ష స్వీకరించి గదాధరుడు తన అలౌకిక దృష్టిని ప్రదర్శించాడు. గదాధరుడు ఎక్కువగా దేవపూజలో, భజన గానాలలో గడిపేవాడు. చదువు మానివేసేవాడు.

'కామార్పుకుర్' మకాం అంతా ఒక ఎత్తు. అక్కడైన, ఆయన దక్షిణేశ్వరంలోని కాళికాలయం పూజారిగా చేరి, చేసిన సాధన అంతా ఒక ఎత్తు.

ఇక్కడ గదాధరుడు దివ్యమైన అనుభూతులు పొందాడు. జగజ్జనని సాక్షాత్కారానికై అశ్రులు చాచినది ఇక్కడే.

ఈ సాధనలో గదాధరుడు ఉన్మాదివలె ప్రవర్తించేవాడు. ఇదేదో పిచ్చి అని, పెళ్ళి చేస్తే నయం అవుతుందని భావించారు పెద్దలు. ఆ ప్రకారం జయరామ వాటిలో 1859 మే నెలలో గదాధరునకు శారదా దేవితో వివాహం అయింది. అయితే గదాధరుడు శారదను ఎన్నడూ భార్యగా చూడలేదు. తాను ఆరాధిస్తున్న దివ్యజననిగా సంభావించాడు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా చెప్పినా నమ్మని శిష్యులు ఒకరిద్దరు పరీక్షించి ఆయన నిగ్రహాన్ని, కఠినమైన సాధనను చూసి సాష్టాంగపడ్డారు... సాధ్రాంతులయ్యారు.

తంత్ర విద్యలలో దేవీ సాక్షాత్కారానికై స్త్రీ పూజ ఒక పద్ధతి. అయితే సాధకులు చాలామంది ఆ పూజలో నిగ్రహాన్ని కోల్పోయి యోగభ్రష్టులయ్యారు. గదాధరుడు అలాకాక భార్యను సైతం జగజ్జనని రూపంగా ఆరాధించి దివ్యమాత కరుణకు పాత్రుడైన సాధకుడుగా నిలిచాడు.

అనంతర కాలంలో నరేంద్రుని వంటి ఉద్దండ శిష్యునికి దైవ సాక్షాత్కారానుభూతిని కలిగించడంలో ఆ సాధనయే ఆయనకు ఉపకరించింది.

రాసమణిదేవి, హలధారి, భైరవి బ్రాహ్మణి మొదలైన ఎందరో ఆయన దివ్య విభూతిని ప్రత్యక్షంగా చూసి చేతులు జోడించారు.

ఎవరు తన దగ్గరకు వచ్చినా వాత్సల్యంతో, మధుర భావనతో వశం కరించి, వారిని స్వస్థ చిత్తుల్ని చేసే సాధనాయన.

గదాధరుడు విశేషంగా తీర్థయాత్రలు చేశాడు. బ్రహ్మ సమాజ ప్రముఖులతో చర్చలు, వాదాలు సాగించాడు. ఈ స్థితిలోనే ఆయనకు శ్రీ రామకృష్ణుడు అనే పేరు వచ్చింది. పరమహంస అనేది సన్యాసులకు ఇచ్చే ఒక గౌరవ నామం.

1881వ సంవత్సరం శ్రీ రామకృష్ణ పరమహంస జీవితంలోనే, ఆ మాటకు వస్తే భారతీయ వేదాంత శాస్త్ర చరిత్రలో ఒక మను పర్తెం.

ఆ సంవత్సరమే నరేంద్రుడు (వివేకానందుడు) శ్రీ రామకృష్ణ పరమహంస దగ్గరకు శిష్యుడై వచ్చాడు.

హరిద్దరి సమాగమాన్ని, సమావేశాన్ని వేద గురువు దగ్గర ఉపనిషత్ శిష్యుడు సంశయం నివృత్తి చేసుకున్నట్లు వర్ణించవచ్చు.

"నువ్వు నన్ను ఎలా చూస్తున్నావో నేను ఆ దివ్య మాతను అలా చూస్తున్నాను" అని రామకృష్ణ పరమహంస నరేంద్రునికి చెప్పి, దైవ సాక్షాత్కారం చేయించాడంటారు విజ్ఞులు.

ఆ గురుశిష్యుల సంబంధం తత్వభాష్యాల వంటిది. రామకృష్ణ పరమహంస వంటి గురువు లభించినందు వల్లనే తాను విశ్వమత మహాసభలో విజేతనై, అద్వైత వేదాంత భేరిని మ్రోగించగలిగానని వివేకానందుడు పలు సందర్భాలలో ప్రకటించాడు.

మిత్రులతో, శిష్యులతో, సాధకులతో కాలం గడుపుతూ పరమహంస నిర్వికల్ప సమాధికై సాధన కొనసాగించారు.

1884లో రామకృష్ణ పరమహంస, ఆలయంలో క్రింద పడిపోవడంతో ఎడమచేతి ఎముకలు దెబ్బ తిన్నాయి. నాటినుంచి ఆరోగ్యం క్షీణించసాగింది. పైగా గొంతు నొప్పి ప్రారంభమై తీవ్రం అయింది. అల్లోపతి వైద్యం, హోమియో వైద్యం చేయించారు. శారదామాత కూడా వున్నారు. దక్షిణేశ్వరం నుంచి శ్యామపుకుర్‌కు మకాం మార్చారు.

గొంతు పుండుతో తీవ్రమైన బాధను అనుభవిస్తున్నా శ్రీ రామకృష్ణుడు తన ధ్యానాన్ని, ఉపదేశ కార్యక్రమాన్ని విడిచిపెట్టలేదు. 1886 ఆగస్టు 16వ తేదీన ఆ దివ్య పురుషుడు పరంజ్యోతిలో లీనమైనాడు.

అనుష్ఠాన వేదాంతం, వివేకానందుడు రామకృష్ణ పరమహంస మన కందించిన దివ్య వరాలు.

ప్రసిద్ధ రచయిత రోమే రోలా శ్రీ రామకృష్ణ పరమహంస జీవిత చరిత్రని అద్భుతంగా వ్రాశాడు. ఆయన శ్రీ రామకృష్ణుని గురించి అనిన మాటలు:

"స్వభావంలో బాలకుడు, విషయ విమర్శలో ఋషి. ఆయన నిర్మలంగా నవ్వేవాడు. కాపట్యం లేని ప్రేమికుడు. ప్రస్ఫుటంగా పరిశీలించేవాడు. మానవ స్వభావ సిద్ధమైన లోపం ఏమీ లేని పరిపూర్ణుడు. స్వచ్ఛంద వర్తనుడు. అదే ఆయనలోని మనోరంజకత్వం". ఇంతకన్న శ్రీ రామకృష్ణ పరమహంస దివ్య స్మృతికి అక్షరాంజలి ఏం వుంటుంది?

# కలహం

ఆగ్రహంతో గౌతమ్ అణువణువు మండిపోతోంది. నెల క్రితం భార్య చేతికి అయిదు వందలు ఇచ్చాడు దాచిపెట్టమని. ఇప్పుడా డబ్బుతో అవసరం వచ్చి అడిగితే పట్టుచీర కొనుక్కున్నానని కులుకుతూ చెప్తుంది. చెల్లెలి పెళ్ళికయిన అప్పు సగమయినా తీరక తను సతమతమవుతున్నాడు. మనం అతి సామాన్యులం. ఆకాశానికి కోరికల నిచ్చెన వేయక వున్నదాంతో తృప్తిగా జీవించడం నేర్చుకోవాలని ప్రతినిత్యం చిలక్కి చెప్పినట్లు చెప్తూనేవున్నాడు బాధ్యత ఎరిగిన గృహిణి అయితే ఇలా చేస్తుందా? డబ్బు కళ్ళజూడగానే ముందువెనుకలు చూడకుండా చీరకొనేయడమేనా? ఇప్పుడు ఉన్నపళంగా అంత డబ్బు ఎక్కడనుంచి తేవడం?

కోపంతో మండిపడ్తూ అభోజనంగా ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

లంచవర్లో అందరూ టిఫిన్‌బాక్సులు తెరచి టిఫిన్ మెక్కుతుంటె సీరియస్‌గా ఫైలు చూస్తున్నట్లు నటిస్తూ తన సీట్లోనే కూర్చుండిపోయాడు. అసలే ఆకలికి తాళలేడేమో శోషవచ్చేలాగుందతడికి. కాంటీనుకి వెళదామంటే పొద్దున కోపంలో పర్సు మరచిపోయి వచ్చేశాడు. ఎవరినయినా అడుగుదామంటె మొహమాటం. ఆకలి పేగుల్ని మెలితిప్పేస్తుంటే భార్య మీద కోపం రెట్టింపయింది. ఎలాగో అయిదు గంటలయింది. ఆఫీసునుంచి బయటపడ్డాడు. రోజూ చేతిలో మల్లెపూలతో హుషారుగా వెళ్ళేవాడు ఆ రోజు చిటపటలాడుతూ ఇంట్లోకి అడుగుపెట్టాడు. లోపల పేము కుర్చీలో కూర్చుని ఉన్న తండ్రిని చూడగానే అతడి మొహంలో విసుగు కోపం మంత్రించినట్లు మాయమయింది.

"ఎప్పుడొచ్చారు నాన్నా?" ఆప్యాయంగా అడిగాడు.

"నేనొచ్చి ఇలా కూర్చున్నాను. నువ్వొస్తున్నావు. నువ్వేమిటి అలా నీరసించిపోయావు. ఆఫీసులో పని ఎక్కువయిందా?" అని కొడుకుని పరామర్శించి. "అమ్మాయ్. రేణూ, అబ్బాయి వచ్చాడు. చూడు." అని కోడల్ని కేకేశారు.

రేణుక రెండు ప్లేట్లలో సమోసాలు, కాజూ పకోడీలు తెచ్చి పేము టీపాయ్ మీద ఉంచి. "తీసుకోండి మామయ్యా!" అంది.

గౌతమ్ భార్యను చూశాడు.

ఆమె కళ్ళల్లో దైన్యం చూసి అతడి మనస్సులో కాఠిన్యం కొద్దిగా తగ్గింది.

తండ్రీ కొడుకులు మాట్లాడుతూ టిఫిన్ తిన్నారు. తండ్రి రాకుంటె ఎంత ఆకలిగా ఉన్నప్పటికి గౌతమ్ టిఫిన్ ప్లేటుకేసి అసలు కళ్ళెత్తి చూసి వుండేవాడు కాడు. ఇప్పుడు తండ్రికోసం అన్నట్లు కోపాన్ని దిగమ్రింగి తనకెంతో ఇష్టమయిన సమోసాలు, పకోడీలు మామూలుకంటె ఎక్కువే తినేశాడు

కాఫీ తాగాక బలరామయ్యగారు. "ఇహ నేను వస్తానర్రా. కోర్టు పనిమీద వచ్చాను. మిమ్మల్ని చూసిపోదామని ఇలా వచ్చాను" అని లేచారు.

గౌతమ్ వున్న టౌనుకి పది మైళ్ళ దూరాన వున్న గ్రామంలో అతడి తల్లిదండ్రుల నివాసం.

"ఎప్పుడొచ్చినా కాళ్ళమీద తడి ఆరకుండా బయలుదేరి వెళ్ళిపోవాలా మామయ్యా?" నిష్ఠురంగా అంది రేణుక.

"ఏం చేయనమ్మా. నేను వెళ్ళకుంటె మీ అత్తయ్య ఒక్కత్తి కష్టపడుతుంది."

"పద్మ ఉందిగా. ఒక్కరోజు ఎలాగో సర్దుకుంటారు." అని ఒక విధంగా బలవంతంగా మామగారిని ఆపుచేసింది రేణుక. గౌతమ్‌కి కోపం వస్తే ఒక పట్టాన శాంతించడు. అతడిని ప్రసన్నం చేసుకోవడం అంత సులభం కాదని ఆమెకు తెలుసు. మామగారు ఉంటే ఆయన కోసమైనా భర్త తనతో మామూలుగా ఉండవచ్చునన్న ఆశాభావంతో మామగారి ప్రయాణం ఆపుచేసింది.

ఆమె ఆంతర్యం పసిగట్టాడు గౌతమ్. లోలోపల నవ్వుకున్నాడు.

తండ్రీ కొడుకులు మాట్లాడుతూ ఆరుబయట కూర్చున్నారు.

"మామయ్యా, వంటయింది. లేచి స్నానం చేయండి మళ్ళీ చల్లారిపోతే మీకు బాగుండదు" రేణుక అంది.

మాటలు చాలించి లేచారు తండ్రీ కొడుకులు. ఇద్దరికీ కొసరి కొసరి వడ్డించింది రేణుక.

ముద్ద ముద్దకు కోడలి వంటను మెచ్చుకుంటూ తృప్తిగా భోంచేశారు బలరామయ్యగారు. గౌతమ్ కూడా సుష్టుగా భోంచేశాడు. రేణుక వదనం వికసించింది తనూ భోంచేసి వంటిల్లు సర్ది మామగారికి పక్కవేసి ఆయన పడుకున్నాక గోడగడియారం పది గంటలు కొడ్తుండగా గదిలోకి అడుగుపెట్టింది.

ఆమె రాకకోసం అసహనంగా ఎదురుచూస్తున్న గౌతమ్ ఆమె గదిలోకి అడుగుపెట్టగానే నిద్ర నటించసాగాడు.

రేణుక వెళ్ళి పక్కనే పడుకుని మీద చెయ్యివేస్తూ. "అప్పుడే నిద్రా?" అంది గోముగా. ఆమె చేతిని విసిరికొట్టి అటు తిరిగి పడుకున్నాడు గౌతమ్.

పొద్దున్నుండి గుండెల్లో అణచిపెట్టుకున్న దుఃఖం ఏడుపురూపంగా బయటికి తన్నుకు వచ్చేసింది రేణుకకు. దిండులో మొహం దాచుకుని వెక్కివెక్కి ఏడ్వసాగింది. ఆమె దుఃఖం చూసి విచలితుడయాడు గౌతమ్. దగ్గరికి లాక్కుంటూ. "ఛ. ఏమిటిది. పిచ్చిదాన్లా? ఊరుకో!" అన్నాడు లాలనగా.

"మీరు నామీద ఉంచిన నమ్మకం వమ్ము చేశాను. నన్ను క్షమించండి" వెక్కుతూ అంది రేణుక.

"నువ్వే నన్ను క్షమించాలి. కోరికలు నిగ్రహించుకోమని హితబోధలు చేయడమే తప్ప పెళ్ళయి ఇన్నాళ్ళయినా ఒక్క జాకెట్టుముక్క కొనిపెట్టలేదు నీ అంతట నువ్వే కొనుక్కుంటే ఇంత రభసచేశాను." ఆమె వెన్నునిమురుతూ లాలనగా అన్నాడు గౌతమ్. "లేదండీ. నేను తప్పుచేశాను. మన స్థితిగతు లెటువంటివో తెలిసికూడా ఇరుగమ్మ పొరుగమ్మలతో పోటీపడి ఖరీదయిన చీరకొని మిమ్మల్ని చిక్కుల్లోకి తోశాను...." "జరిగిందేదో జరిగిపోయింది. మరోసారి ఇలాంటి బాధ్యతా రహితమయిన పనిచేసి నాకు కోపం తెప్పించకు" అవకాశం జారవిడుచుకోకుండా భార్యకు హితబోధ చేశాడు గౌతమ్.

ఆ రాత్రి అనురాగ వర్షంలో తడిసిపరవశించారు ఇద్దరూ.

తృప్తిగా భర్త గుండెలమీద తలపెట్టి పడుకున్న రేణుకకు ఈనాటి మాధుర్యానికి పరోక్షంగా తన మామగారే కారణం అనిపించి ఆయన పట్ల కృతజ్ఞతతో హృదయం నిండిపోగా. "మామయ్యకు థాంక్స్ చెప్పాలండీ!" అంది

ఆమె ముంగురులు సవరిస్తూ, "ఎందుకో?" అన్నాడు గౌతమ్.

"సాయంత్రం మామయ్య రాకుంటె కొండెక్కి కూర్చున్న మీరంత సులభంగా దిగి వచ్చేవారేనా? ఈ రాత్రి ఇంత మధురంగా గడిచేదేనా?"

"ఊరికే థాంక్స్ చెప్పడం కాదు. పండంటి మనవడినిచ్చి మరీ థాంక్స్ చెప్పాలి!" చిలిపిగా అన్నాడు గౌతమ్.

ఎర్రబడిన మొహం అతడి గుండెల్లో దాచేసుకుంటూ. "పొండి!" అంది గారాబంగా రేణుక. ఆమెను మరింతగా తనకేసి హత్తుకుని తృప్తిగా నిద్రకుపక్రమించాడు గౌతమ్.

(క. ఒప్పిలి అప్పన్.రాసిన ఒక తమిళ కథకు స్వేచ్ఛానుసరణ.)



# ప్రార్థన



ఈ దేశం... నీ దేశం...
నా దేశం... మన దేశం...
మన మానం మన ప్రాణం
మన స్వర్గం మన దైవం...

ఈ బంగారపు మట్టిని
మెట్టిన ప్రతి ధన్యజీవి
తరాలుగా వరాలడిగి
సాధించిన సొత్తు "సమత"...

హిమగిరి శిఖరాల నుండి
కన్యాకుమరిని వరించి
భాషలలో భూషలలో
ఇంద్రధనుస్సును మించిన
రంగులతో హంగులతో
'ఏకమైన అనేకత'ను
మూకంగా హర్షిస్తూ
వాత్సల్యం వర్షిస్తూ
మతం-జాతి భేదాలను
మనసారా ఖండిస్తూ
ఆది అంతులే యెరుగక
అనంతమై అఖండమై
అందరికీ మనమంటే
ఆదర్శంగా చేసిన
ఈ భూమిని- మన తల్లిని
మన భ్రాతలు- మన ప్రజలే
చేసిన పుణ్యం చాలక
చేశారెన్నో ముక్కలు...

ఇది చాలక - అజ్ఞానపు
మద మాత్సర్యాలు పొంగి
మతి భ్రమించిన కొందరు
మతం పేరుతో ప్రజలను
హతం చేసి వీథికెక్కి
మాతృ భూమి గుండెల్లో
మర తుపాకి గుండ్లు పేల్చి
"మరో తునక మా కిమ్మ"ని
మాటిమాటికీ కూస్తూ

"హక్కుల పోరాటమిద"ని
బుక్కులు వల్లించే- ఈ
దేశాన్నే భక్షించే
దేశద్రోహులను నిత్యం
చూస్తూ కూడా కదలక
చూడనట్టు వర్తించే
నోరులేని దేవుళ్ళను
కోరకండి న్యాయ భిక్ష...
ఈ దేశపు — నీ దేశపు
నా దేశపు — మన దేశపు
మనమంతా — కోటి కోట్ల
జనమంతా — యేకంగా
రాముణ్ణే, రహీమునూ
కృష్ణుణ్ణే, క్రీస్తునూ
నానక్‌నూ, కబీరునూ
తులసీని, మీరానూ—
మతం-గీతం- మాట మరిచి
మనసారా ప్రార్థిద్దాం

"ముందూ వెనుకలు కానక
మూఢులైన దానవులకు
జ్ఞాన భిక్ష ప్రసాదించి
మానవులను చెయ్యాల"ని...

ఈ దేశం... నీ దేశం...
నా దేశం... మన దేశం...
మన మన కొట్లాటలతో
ఘల్బీ ముక్కలు చేస్తే
ఘన దుఃఖం అనివార్యం
ఇక నరకం అనవరతం...

—ఏల్చూరి విజయరాఘవరావు


ITS

**Independent Travel Services**

We Handle:

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant



YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

**PACIFIC CONTRACTS, INC**

* Imports/Exports
* Offshore Manufacturing
* Offshore Film Production

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

Current Effective FCNR Rates (In US$)

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

**MATRIMONIALS:**

**M9105172:** Alliance from charming girls for a 6 ft. tall, good looking, talented Telugu Brahmin gentleman in early 30's, PR. Comfortably settled in Northeast. Call sister at (908) 469-2476 after 5 PM.

**M9105182:** A 6'0" professional B.E., M.S., working as a transortation engg. consultant, 26 yrs, is looking for alliance from at least 5'4" girls (preferably Vysya), cheerful, outgoing with at least a Bacherlor's degree in such as accounting, hotel mgt., engg. or medicine) Please write to the following address.

**M9105192:** For a Brahmin Gentleman, 29 yrs, 6'2", Ph.D., employed in US from Tall educated Brahmin girls. Call Dr. Nandivada (718) 948-2301 after 7 PM E.S.T.

**M9105202:** Correspondence invited from Brahmin girls for a 5'11", 26 yrs, Engineer gentleman working in Vizag Shipyard. Pl. call sister Sujata at (517) 278-7559.

**F9105252:** Correspondence invited for alliance here or in India for a beautiful Telugu Brahmin Girl, 23 yrs. Post-Graduate in Mathematics, currently employed by a major corporation in India. Please call (404) 448-4109.

**F9105262:** For a Brahmin Lady, 34 yrs. 5'4", Ph.D., Employed in USA from educated Brahmin gentlemen. Pl.call Dr. Nandivada, (718) 948-2301 after 7 PM E.S.T.

F9106271: Suitable match in United States or India for Telugu Brahmin niece, 33 years old, 5'4", fair, currently a school principal in Hyderabad, M.Sc., M.Ed., divorced, no encumbrances, willing to settle abroad. From well settled men, 34-40 years. Contact Mr. Ananda Murthy, Tel No: (817)560-4722.

****************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

****************************

PR=Permanent Resident

CT=Citizen of US

------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.




## మోహం

అలల రెక్కలతో ఆకాశానికి లేచిన
నదీ కన్యలా
యౌవనోత్సాహంతో
గింగుర్లుపోతో
పొంగిపొర్లే కామావేశంతో
కవ్వించాలని వడగట్టిన
నిన్ను చూస్తే.
వెక్కిలిగే భయం క్షణకాలం.
వివశం చేసే సౌందర్యం
జిలుగు కౌగిలిలో
తీరని దాహం-యుగ
యుగాల మోహం.

—ఎస్. ఎ. కపూర్, మెదక్



మళ్ళీ అమరావతి కథలు

సత్యం శంకరమంచి

ఊళ్ళో ఎక్కడో పెళ్ళి బాజాలు మోగుతున్నాయి.

రెండు రోజుల నుంచి వొంటిపూట గంచి తాగుతూ, నీరసంగా గోడకానుకుని కళ్ళు మూసుకుని పడుకున్న సంగడు ఉలిక్కిపడి లేచాడు.

మళ్ళీ దూరంగా సన్నాయి మోత. రండోల్ మోత. "పెళ్ళే! పెళ్ళి జరుగుతంది!..." సంబరంగా లేచి నుంచున్నాడు. ఎదురుగుండా మాసి, చివికిపోయిన పెళ్ళి పల్లకీ వైపు చూశాడు. దిగాలుగా మోడులా వుంది పెళ్ళి పల్లకీ. నలభై ఏళ్ళయి ఆ పల్లకీని ఎవరూ వాడడం లేదు. పల్లకీకి చుట్టిన పీలికలు మాసిపోయి ఎండకు ఎండి వానకు తడిసి నల్లగా వికృతంగా వున్నాయి. మళ్ళీ దూరంగా పెళ్ళి బాజాలు.

సంగడు పల్లకీ దగ్గరకు వెళ్ళి బొంగు నిమిరి "మాసిపోతేనేం! సాపుచేసి కుచ్చులు కడితే గుర్రంలా ఉండదో" అనుకుంటూ పొంగిపోతున్నాడు.

ఇంతలో అడుక్కోడానికెళ్ళిన, నడ్డి వంగిపోయిన సంగడి పెళ్ళాం సుబ్బి ఖాళీ బొచ్చెతో వచ్చింది. "నీకెప్పుడూ పల్లకీ పిచ్చే" అని దెప్పుతుందని, పల్లకీ విడిచిపెట్టి ముందుకొచ్చి "ఏమే! గంజి దొరకలేదా?" అన్నాడు. ఖాళీ బొచ్చె నేలను పడేసి "లేదురా మావా" అంటూ చతికిలబడింది.

దూరంగా పెళ్ళి సన్నాయి.

"పెళ్ళవుతున్నట్టున్నది. ఎళ్ళొద్దావంటె?" అన్నాడు సంగడు. "ఆళ్ళు భోజనాలయిన తర్వాతగాని ముద్దెయ్యరు గదయ్యా. మనకి సందేళే మింగమెతుకు."

వాళ్ళిద్దరికీ మెతుకు సంగతి సరేసరి రెండు రోజుల నుంచీ ఒంటిపూట గంజే. సంగడు పాతపల్లకీ వైపు ఆశగా చూశాడు. "ఉండవే నే యెళ్లొస్తా" అంటూ లేని ఓపిక తెచ్చుకుని హుషారుగా వీధిలోకొచ్చాడు.

దూరంగా పెళ్ళి సన్నాయి.

ఆ సన్నాయి మోత వింటూంటే సంగడిలో ఎంత ఉత్తేజమో! పెళ్ళి సంబరంతో ముందుకు నడిచాడు. ఠీవిగా పెళ్ళి పెద్దలా అడుగులు వేశాడు.

తను ఎన్ని పెళ్ళిళ్ళు చూశాడుకాదు! యాభై ఏళ్ళ నుంచి ఆ ఊళ్ళో ఏ పెళ్ళి జరిగినా సంగడింట్లోవున్న పల్లకీలోనే పెళ్ళి ఊరేగింపు. సంగడి పదేళ్ళ వయస్సులో సంగడి తండ్రి, అశ్వంలా చుట్టాలు పల్లకీ మోస్తుండగా తాను పక్కనే వుండేవాడు. పల్లకీకి రంగు రంగుల కుచ్చులు... గలగలలాడే గాజు పూసలు...పల్లకీ కొమ్ముకి పట్టు తురాయి. పారశీకాశ్వంలా వుండేది పెళ్ళి పల్లకీ. ఏనుగంబారీలా వుండేది పెళ్ళి పల్లకీ. అందులోకి వచ్చి కూర్చునేవారు కొత్త పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు. సంగడు చిన్నవాడవడంచేత నెత్తిన గాస్‌లైట్ పెట్టేవారు. ఆ లైటుతో పెళ్ళికొడుకు పెళ్ళికూతురు దగ్గరనుంచునేవాడు సంగడు. మధుపర్కాలు కట్టుకున్న పెళ్ళికొడుకు పెళ్ళికూతుళ్ళ నుదుట బాసికాలు లైటు వెలుతురులో తళుక్కున మెరవగా, పెళ్ళికూతురికి చిరుచెమట పట్టి కళ్యాణ తిలకం కరిగిపోగా, బుగ్గనున్న చాదుచుక్క పెద్దదవగా ఆ దృశ్యాన్ని కళ్ళు విప్పుకు చూసేవాడు సంగడు.

ఎవరూ చూడకుండా పెళ్ళికొడుకు పెళ్ళికూతురు చెయ్యి గిల్లితే ఆ పిల్ల చిరుకోపంతో వారచూపులు చూస్తే కిసుక్కున నవ్వి "అమ్మదొంగ" అనుకునేవాడు సంగడు. అలా ఎన్ని పెళ్ళిళ్ళు చూశాడో! ఎప్పటికైనా తనూ పెళ్ళిచేసుకుని వాళ్ళలాగే పల్లకీలో వూరేగాలని కలలు కనేవాడు.

సంగడికి వయసొచ్చింది. పల్లకీ ఊరేగింపు సంగతి దేవుడెరుగు కాని, అసలు పిల్లనిచ్చేవాడే దొరకలేదు.




కానీపరక లేనివాడికి, కాయకష్టంతో బతికేవాడికి పిల్లనెవరిస్తారు? కొంతకాలానికి ముసలి పెద్దలు గంతకుతగ్గ బొంతని ఏరుకొచ్చి గుళ్ళోకి తీసుకెళ్ళి తాళి కట్టమన్నారు. నాకు పల్లకీ ఊరేగింపు కావాలన్నాడు సంగడు. ముసలాడెవడో నెత్తిన మొట్టి 'బాజాలు పల్లకీలు కావాలంట్రా! సేతులమ్ముకుని బతకండ్రా!' అంటూ గుడిసెలోకి తోశాడు.

సంగడు కొంత కాలానికి సుబ్బితో అనేవాడు "మనం ఇంత మందిని పల్లకీలో కూకోబెట్టి మోసేవాళ్ళం గదా! మనకా కోరిక తీరలేదే? మనకు పిల్లాజల్లా పుట్టినాక ఆళ్ళ పెళ్ళిళ్ళకు వూరేగుతారులేయె" అని.

సుబ్బి నవ్వుకుని "కానీ! దేవుడెట్లా రాసిండో!" అనేది. దేవుడు వాళ్ళు కోరుకున్నట్టు రాయలేదు. వాళ్ళకి పిల్లాజల్లా పుట్టలేదు. పెళ్ళిళ్ళు జరగలేదు. ఊరేగింపు సంబరాలు తీరలేదు. అంతకంటే అన్యాయం ఏమిటంటే పదేళ్ళబట్టి ఊళ్ళో ఏ పెళ్ళికీ పల్లకీ పిలవడం లేదు. ఊరేగింపుకి పూలపల్లకీలు, చిన్నకార్లు వచ్చాయి.

సంగడి పల్లకీ బూజుపట్టిపోయింది. దాంతో జీవనాధారం పోయింది. అయితేనేం? సంగడికి ఆశ చావలేదు. ఎక్కడ పెళ్ళి జరిగినా "పల్లకీ ఊరేగింపు సెయ్యండయ్యా" అని సంగడెళ్ళి బతిమాలుకోవడం వాళ్ళు వద్దు పొమ్మంటే ఈసురోమంటూ ఇంటికి రావడం మామూలైంది.

దూరంగా పెళ్ళి సన్నాయితోపాటు తాషా మర్ఫా కూడా మోగుతోంది.

పెళ్ళి పందిట్లో పెళ్ళికూతురు తండ్రితో సంగడు గొప్ప ఆవేశంతో చెప్పాడు: "ఊరేగింపుకి పల్లకీ పెట్టించడయ్యా! మహాజోరుగా వుంటది! కుచ్చుల పల్లకీ! రాజా పల్లకీ! అచ్చొచ్చిన పల్లకీ! అద్దాల పల్లకీ!" పెళ్ళికూతురు తండ్రి మగ పెళ్ళివారిని అడగమన్నాడు. సంగడు విడిదికెళ్ళి చెప్పడం మొదలెట్టాడు. "రాజులెక్కే పల్లకీ అయ్యా! రాణివాసం వెళ్ళే పల్లకీ అయ్యా! పట్టుకుచ్చుల పల్లకీ అయ్యా! పదిమంది మోసే పల్లకీ అయ్యా" పెళ్ళి కొడుకు తండ్రి విసుక్కుని పొమ్మన్నాడు. కడుపులో ఆకలి కవిలిపోతున్నా పెళ్ళికొచ్చిన ప్రతివాళ్ళ దగ్గరకూ వెళ్ళి "ముత్యాల పల్లకీ అయ్యా! ముచ్చటైన పల్లకీ అయ్యా!" అంటూ పందిట్లో అందరికీ చెప్పుకుంటున్నాడు. ఎవరూ వినిపించుకోలేదు. "పల్లకీ! పల్లకీ!" అంటూ పందిట్లో తాటాకులకు, మామిడి తోరణాలకు, గుమ్మాల పసుపులకి, గాలిలో సన్నాయికి చెప్పుకున్నాడు. ఏవీ సమాధానం చెప్పలేదు.

సంగడికి కళ్ళనీళ్ళు కారిపోతున్నాయి. ఆకలి పేగుల నమిలేస్తోంది. "పల్లకీ పల్లకీ" అని గొణుక్కుంటూ దుమ్ములో కాళ్ళీడ్చుకుంటూ ఇంట్లోకొచ్చి కూలబడ్డాడు. ఎదురుగుండా పల్లకీ బొంగు సొంతం కనిపించలేదు. వెళ్ళి చూద్దామంటే ఓపికలేక అలాగే కళ్ళు మూసుకుని కూర్చున్నాడు. సొమ్మసిలి పడిపోయిన సంగడికి సుబ్బి గంజిచిప్ప అందించింది. కళ్ళు తెరిచి నూతిలోంచి అడుగుతూన్నట్టు "ఎక్కడిదే గంజి" అన్నాడు.

"పాములమ్మి తానడుక్కొచ్చిన నూకల్లో కాసినప్పించింది" అంది.

"గంజిలో ఉప్పు లేదే!"

"ఉప్పెక్కడిది? గంజి కాయడానికే పుల్లల్లేక ఆ పుచ్చిపోయిన పల్లకీ బొంగు విరిసి మంటబెట్టినా."

సంగడి గుండె ఏడ్చింది. కళ్ళు ఏడ్చాయి. ఎదురుగా విరిగిన పల్లకీ.

చేతిలో ఉప్పులేని గంజి.

ముత్యాలవాన

# ఇల్లాలి ముచ్చట్లు



మేం ఢిల్లీలో వున్నప్పుడు 'మా వూరు బెజవాడ' అని చెబితే — మీరంతా కమ్యూనిస్టులు బాబోయ్ అని మమ్మల్ని చూసి హిందుస్థానీవాళ్ళు బెదిరిపోయేవాళ్ళు. నెంబర్ టెన్ బారాకంబా రోడ్‌కి గాని, విండ్సర్ ప్లేస్‌కి గాని వెళ్తే యిక మావారి వెంట గూఢచారి పోలీసులు వెంబడించేవాళ్లు. బెజవాడ పేరు చెబితే నార్తులో హడల్ అంటే హడల్! బెజవాడ రైల్ స్టేషన్ కెళ్ళే దారిలో ఏలూరు కాలవ లాకులకు పెడగా నాపరాళ్ళు, రోళ్ళు, రుబ్బురోళ్ళు, తిరగళ్ళు అమ్మే చోటు వుండేది. ఇప్పటికీ ఆ చోట్లో రాతి వస్తువులు అమ్ముతారు. అక్కడ మేం చిన్న చిన్న రోళ్ళు, తిరగళ్ళు కొని పరుపు చుట్టల్లో చుట్టి రైల్లో సీట్లకింద పెట్టి ఢిల్లీ తీసుకుపోయి తెలుగు ఫ్రెండ్స్‌కి తెలుగు రుబ్బురోళ్ళు, తెలుగు తిరగళ్ళు ఫ్రీగా ప్రజంట్ చేసేవాళ్లం. ఒక్క రుబ్బు రోళ్ళేనా, ఆవకాయ జాడీలు, మాగాయ తొక్కుడు పచ్చళ్ళు, బంగినపల్లి మామిడిపళ్ళు, చెరుకురసాలు బుట్టలకు బుట్టలు మోసుకుపోయేవాళ్ళం! కేవలం పళ్ళే కాదు బెజవాడ నుంచి గుంటూరు గోంగూర, కొరివి కారం, చింతకాయ పచ్చడి, నక్క దోసకాయలు, బత్తాయి, నారింజకాయలు తీసుకెళ్ళే వాళ్ళం. అర వ్వాళ్ళు వీబూదిపళ్ళు, సాంబారు పొడుం తెచ్చుకునే వాళ్ళు. రైలు బెజవాడ వస్తుందంటే ఎంత హుషారుగా వుంటుందో, సెలవులయిపోయి బెజవాడ వదలాలంటే రైలు ముందుకీ, మనస్సు వెనక్కీ పరుగెత్తేది. బెజవాడంటే సంతోషం, బెజవాడంటే సరదా, బెజవాడంటే కొండలు, బెజవాడంటే ఎండలు, బెజవాడంటే ఎర్రజెండా, బెజవాడంటే విశ్వనాథ.

ఆ రోజుల్లో రేడియో స్టేషన్ లేదు, సిటీబస్సులు లేవు. ఇన్ని కార్లూ లేవు. మా సూరి బావకు అక్షరాభ్యాసం చేసినప్పుడు చుండూరి వెంకట రెడ్డిగారి గుర్రపు సార్టులో వూరేగింపుగా స్కూలుకు తీసుకెళ్ళారు.

మా బెజవాడత్తయ్యగారు చెప్తూండేవారు నవ్వుతూ — మా వారికి చిన్నప్పుడు పోలీసు అంటే చాలా భయంట. నీళ్ళు పోసి చక్కా తల దువ్వి నిక్కరు చొక్కా వేసి బూడ్సులు మేజోళ్ళు తొడిగి కొత్తావారింట్లో గుమ్మం ముందు కూచోపెడితే, ఎదురుగా ఏలూరు రోడ్ సెంటర్లో పోలీసు కనపడగానే భయపడిపోయి గుమ్మంమీంచి దొర్లి కింద ప్రవహిస్తూన్న తూము కాలువలో పడిపోయి వళ్ళు బట్టలూ అన్నీ మురికి చేసుకుని అమ్మా—అమ్మా అని ఏడిస్తే — పిల్లాడి యేడుపు విని మా అత్తయ్యగారు వచ్చి మళ్ళీ తలంటి నీళ్ళు పోసి మళ్ళీ ఓపిగ్గా ముస్తాబు చేసేవార్ట! దొరబాబులా ముస్తాబుచేసి పంపిస్తే బురదలో పడిపోవటం, మట్టిలో ఆడటం, మోకాళ్ళకూ మోచేతులకూ దెబ్బలు తగుల్చుకోవడం- యిలా వుండేదట శ్రీవారి బాల్యం.

ఫిబ్రవరిలో కాబోలు ఏటా రథసప్తమికి రథోత్సవం జరిగేది. ఆ రథోత్సవంలో ముఖ్యంగా అరిటిపళ్ళు దేవుడిమీదకు, పూజారి గుండుమీద తగిలేలా జనం విసురుతూ వుండేవారు. ఆ జనంలో ఎంత ఉత్సాహం

## బెజవాడ వింతలు

ఎంత సరదా—కార్తీక మాసంలో తెల్లారే లేచి జట్కా బండి మీద టకటకా కృష్ణ స్నానానికి వెళ్ళేవాళ్ళం. ఆ చలిలో కష్ణలోకి దిగంగానే ముందు చలిచలిగా వున్నా' తరువాత తల్లి కడుపులోలా వెచ్చగా వుండేది. నీళ్ళలోంచి బయటకు రాబుద్ధి పుట్టేదేకాదు. నీళ్ళమీద వెండి మబ్బుల్ని ఏకినట్లు పొగమంచు—ఆ పొగమంచు తెరల్లోంచి జనం నదిలోకి వదిలిన దీపాలు దీపాలు దీపాలు కార్తీక దీపాలు! ఆ దీపాల వెలుగంతా నింపుకున్న కళ్ళతో యిళ్ళకు మళ్ళేవాళ్ళం. ఆ రోజుల్లో మా యింటికెవరొచ్చినా, యిప్పటికీ కృష్ణస్నానం ముందూ, తర్వాత దుర్గ గుడికీ, సాయంత్రం కళామందిరానికో సరస్వతీ టాకీసుకో మళ్ళీ టకటకా జటకామీద సినిమాకి వెళ్ళాల్సిందే.

మొగల్రాజపురం కొండ గురించి మావారిలా చెప్పేవారు—విశాఖపట్నం — ఎ.వి.ఎన్. కాలేజీలో, క్లాసులో కూర్చుంటే సముద్రం కనిపించినట్లు, యస్.ఆర్.ఆర్. కాలేజీలో క్లాసులో కూచుంటే ప్రతి కిటికీ ఒక లాండ్ స్కేప్ పెయింటింగులా ప్రకృతి దృశ్యాలతో గొప్పగా వుండేదిట. అంతేగాక క్లాసు కిటికీల్లోంచి మొగల్రాజపురం కొండ పలకరిస్తూ న్నట్లు కనిపించేదిట. పాఠాలు మానేసి ఆ కొండ ఎక్కి దిగడం చాతకాక కాళ్ళు దడదడలాడగా వుసూరు మంటూ యింటి కొచ్చి మూడ్రోజుల్దాకా నిద్రే నిద్ర. అలాంటి కొండని మనిషి దొలిచేస్తుంటే వీడి దుర్మార్గానికి అంతులేదుకదా అని ముక్కు మీద వేలేసు గుంటాం. ఇప్పుడయితే కొండచుట్టూ వూరు మొలి చింది గాని అప్పుడు అటు ఎవరూ వెళ్ళేవారేకాదు, పైగా దొంగల భయం. ఇప్పుడు కొండమీదకు ఎక్కేసాయి యిళ్ళు. జబర్దస్తీని ఆక్రమించేసి మునిసిపాలిటీ గుమస్తాకి లంచాలిచ్చేసి పట్టా రాయించుకోకుండానే పన్నులు కట్టేసేవాళ్ళు. రవీస్ కాలవమీద, మరే కాలవమీద కూడా ఒకటో అరో తప్ప—యిప్పుడున్నన్ని వంతెనలుండేవా? లేవు?

మావార్ని కూరలు తెమ్మని మా అత్తయ్యగారు కాళేశ్వరరావు మార్కెటుకి పంపిస్తే కూరలు కొని అందులో పావలా బేడా కమీషను కొట్టేస్తూ వుండేవారట. ఓ వయసులో స్టూడెంట్ కుర్రాళ్ళంతా యిట్లాగే మదర్స్ దగ్గర చిల్లర కమీషన్లు కొట్టేస్తూ వుంటార్ట. అది వాళ్ళ జన్మహక్కట.

శ్రీరామనవమికి గాని, వినాయకచవితికిగాని, దసరాలకుగాని చలువ పందిళ్ళు వేస్తే వూరంతా పండుగ చేసుకున్నట్లు ఎంతో సరదాగా వుండేది. ఆ సందర్భంలో హరికథలూ, నాటకాలూ, ఉపన్యాసాలూ, భజనలూ, కూచిపూడి వారి నాటకాలూ, నృత్య కార్యక్రమాలూ జరిగేవి. ఇప్పుడవన్నీ మాయమైనాయి ఒక్క దసరా వేషాలు తప్ప. ఆ తాటాకు పందిళ్ళలోంచి నడుస్తూంటే మావిడాకు తోరణాలు పసుపు కుంకు మార్చనల వాసనలతో ఎంతో మంగళప్రదంగా తోచేది. ఇప్పుడవన్నీ లేవు. పాటకచేరీలు అసలే లేవు. రికార్డ్ డాన్సులు, లవుడ్ స్పీకర్లతో సినిమా యాక్టర్ల డైలాగులు, వీడియో సినిమాలు, సినిమాలే సినిమాలు. అప్పుడు మగపిల్లలు పెద్దవాళ్ళు కూడా చక్కగా నుదుటను బొట్టు పెట్టుకునేవాళ్లు. ఇప్పుడన్నీ తేభ్యం మొహాలే— రామనవమి పందిళ్ళలో కనిపించకుండా ఆంజనేయ స్వామి తిరగుతూ వుంటాడని హరిదాసుగారు చెబితే నమ్మేవాళ్ళం.

అసలు బెజవాడకు ఒక గొప్ప చమత్కారం వుంది. ఈ వూరు ఒక పక్క నుంచి చూస్తే పల్లెటూర్లానూ వుంటుంది. మరో సైడు నుంచి చూస్తే సిటీ లక్షణాలూ కనిస్తాయి. పట్నం ముస్తాబులు చేసుకున్న పల్లెటూరి అమ్మాయిలా వుంటుంది. ఈ వూరి వీథుల్లో కారాకిళ్లీ వేసుకుని స్నేహితుల్తో విశ్వనాథ సత్యనారాయణగారు నడిచేవారు. తెల్ల చొక్కా తెల్ల లుంగీ కట్టుకుని చేతికి మల్లెపూలు చుట్టుకుని రవీస్ కాలువ వంతెన క్రాసు చేసేవారు గుడిపాటి వెంకటాచలంగారు. ఈ బెజవాడ యస్.ఆర్.ఆర్. కాలేజీలోనే విశ్వనాథ వారి స్టూడెంట్‌నని చెప్పుకుని ఆయన విగ్రహం టాంక్ బండ్ మీద పెట్టకుండా జాగ్రత్తపడిన యన్.టి.ఆర్. ఇంటర్మీటు చదువుకుని మొదటిసారి వేషం కట్టిందీనూ. ఇంతెందుకు మనం మరువలేని దేవదాసు అక్కినేనివారు కూడా తను సినిమాల్లోకి వెళ్ళిపడ్డానికి బెజవాడ స్టేషన్ కారణమని గట్టిగా చెప్పారు. ఘంటసాల బలరామయ్యగారు యీ అబ్బాయిని చూసి సినిమాలకు పనికొస్తాడని అనుకున్నది బెజవాడ స్టేషన్లోనే కదా!

ఇలాటి బెజవాడ వింతలు ఎన్నో?

పురాణం సీత

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



**Sari Emporium**

**A UNIQUE SARI AND FABRIC STORE**
Serving Central New Jersey
WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

TELUGU FINE ARTS SOCIETY

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

CHILDREN/: DATE OF BIRTH ________ ________
________ ________
________ ________

ADDRESS: ________ No. Street
________ City State/Zip Code

PHONE: ________ Home ________ Office

OCCUPATION: ________ Member's ________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/children's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________ DATE:________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________
Address:____________

City/State/Zip Code____________

## రంగ్ ... రంగ్ ... రంగ్

చీకటిని, నిశ్శబ్దాన్ని చీలుస్తూ దూరంగా చర్చి పదకొండు గంటలు కొట్టింది.

గంట క్రిందట రిక్షాలతో, మనుషులతో, రకరకాల వాహనాలతో గలగలలాడుతూ పెళ్లి పందిరిలా వున్న రోడ్డు, నిర్మానుష్యంగా, నిర్జీవంగా, స్మశానంలా వుంది.

గంట క్రిందట్నుంచీ వెలిగీ వెలగని వీధి దీపపు క్రీనీడల్లో ఓ నీడగా మసలుతున్న రాజమ్మ --

ఆరిన దీపంలా నిశ్చలంగా వుంది.

ఆమె జీవితంలా స్తబ్ధంగానూ వుంది.

నడిరేయి చీకటి మాటున రేపటికి గంజినీళ్ళు వెతుక్కుంటున్న నిర్భాగ్యపు స్త్రీని నిశ్శబ్దంగా గమనిస్తున్న సప్తమి చంద్రుడు చిన్నబోయి ఎరుపెక్కిన ముఖం దించుకుని త్వర త్వరగా పడమటికి జారుకుంటున్నాడు. ఉండి వుండి ఒక రిక్షానో, సైకిలో, ఒకరిద్దరు మనుషులో నిశ్శబ్దంగా సాగిపోతున్నారు.




నడిరేయి చీకటి ...... రేపటి ఆకలి ......

రాజమ్మ కొనిపెట్టుకున్న పదిహేను పైసల, వాడీ వాడని మల్లెల పరిమళాన్ని, ఎండి పీక్కుపోతున్న ముఖానికి దట్టంగా కొట్టుకున్న చవకరకం పౌడరు వాసనల్ని -- గాలి ఈసడించుకుంటూ మోసుకు పోతూనే వుంది తప్పదన్నట్లుగా.

పెట్టుకున్న పూలలా, కొట్టుకున్న పౌడరులా, కట్టుకున్న చిరుగుల చీరలా రాజమ్మ కూడా కారు చవక ... డామ్ చీప్ ...

రాజమ్మ గుండెల్లో గుబులు ఊరేతూనే వుంది సమయం గడిచే కొలదీ.

నిన్న కూడా సరిగ్గా యిలాగే ...

చర్చి పదకొండు కొట్టినా ఎవరూ కుదరలేదు.

ఆ చీకటిలో ఆకలిని మోసుకుంటూ నడిచే శవంలా స్మశానం లాంటి కొంపకెల్లిపోయింది.

ఫలితం -- మధ్యాహ్నం గంజి నీళ్ళకు కరువు.

ఇవ్వాళకూడా నిన్నటిలాగే అయితే...అ..యి..తే..

రాజమ్మకు ఆ పైన ఊహించటానికే భయమేసింది. కనుల ముందు ఆకలి రక్కసికరాళ నృత్యం మెదిలింది. వెన్నెముకలో చలి పుట్టింది.

రాజమ్మ కళ్లు మిలమిల మెరిశాయి.

దూరంగా ఆశ ... తూలుతూ నడిచి వస్తున్న ఆశ...

నడుస్తూ ప్రేలుతూ వస్తున్న ఆశ ... ప్రేలుతూ నాటుసారా వాసనతో కదిలివస్తున్న ఆశ...

కొట్టువాడు బేరగాన్ని చూసి నవ్వు ముఖానికి తగిలించుకున్న సంరంభం..

చీట్లాటాడి, త్రాగి నడిరేయి యింటికొచ్చిన భర్త కోసం -- భార్య బలవంతంగా ముఖాని కతికించుకున్న చిరిగిన చిరునవ్వు

ఆకర్షించాలి ...

ఒకర్నొకరు రక రకాలుగా ఆకర్షించుకుని పాలిష్డ్‌గా మోసం చేసుకోవటాలు -- నటన .. నటన .. అడుగడుగునా జీవితంలో నటన ... డామ్యిట్ ... బ్లడీ లైఫ్...

రేపటి ఆకలి రాజమ్మను బొమ్మను చేసి ఆడిస్తోంది.

కనబడకుండా - ఆ బొమ్మనాడించే దారాలను తన గుప్పిట్లో బిగించుకున్న కుళ్లిన వ్యవస్థ...

'వాళ్లు' దగ్గరయ్యారు. సారావాసన గాలిని నింపేసి మల్లెల వాసనలను కప్పేస్తోంది.

రాజమ్మ 'అదోమాదిరిగా' కదిలింది.

రాజమ్మ రాని పొడి దగ్గును 'అదోలా' దగ్గింది.

ఒళ్ళంతా ఓ వింత భంగిమలో 'అదోలా' విరుచుకుంది.

బేరాన్ని ఆకర్షించటానికి తాపత్రయం. వ్యాపారం ... చీకటి వ్యాపారం ... ఆకలి వ్యాపారం...

'వాళ్ళ' చూపు రాజమ్మ ముఖంపై బడి -- క్షణాల్లో క్రిందికి జారింది.

అవును. రాజమ్మ ఆశించింది కూడా అదే. సరిగ్గా అదే అదే-

తాగుబోతులు చూపులతో మాట్లాడుకున్నారు. క్షణంలో వెయ్యో వంతులో. తడబడుతూ నడుస్తున్న కాళ్లు ఆగిపొయ్యాయి. ఆడగాలిని వాసన బట్టిన సారా శరీరంలో అప్పుడే రక్తం వేడెక్కటం ప్రారంభించింది.

'వత్తావేటి' ఆడకోరిక మాటిడిస్తోంది.

రాజమ్మ తలాడించింది. అదే మహా భాగ్యమన్నట్టు.

'మున్దే రేటెంతో సెప్పవే గుంటా... ఆనక పేచీ లెడితే నాకు మా సెడ్డ సిరాకు -'

'ఒకరొస్తారా ... యిద్దరా - ' ఆకలి అడుగుతోంది.

'యిద్దరమైతే కన్‌సెక్సనిత్తాదేమోరా గుంటది -' రెండో తాగుబోతు ఈ జోకుకు పగలబడి నవ్వుతున్నాడు.

'పది -'

'సాల్సాల్లే ... నోర్మూసుకనెల్లు ... నీదగ్గరేటుందని పది రూపాయలొల్లుకుంటామే ... కాకి పీకటానిక్కూడా కండ లేదొంటిమీద ... ఆ మొగం సూడు మున్సిపాలిటి మురికి డబ్బాలాగుంది...'

నిజమే.

రాజమ్మ అందం ఆరిన దీపం.

దీపం ఆరిన తరువాత శలభాలు రావు మరి!

'ఆకరి మాట ... యిద్దరం కల్సి ఆర్రూపాయిలిస్తాం-'

తాగుబోతులు కదిలారు. రాజమ్మ గుండెలు ఝల్లుమన్నాయి. కళ్లముందు రేపటి ఆకలి కరాళ నృత్యం చేస్తోంది.

'రాంఢ్రి' - దీనంగా కదిలింది రోడ్డు చీకట్లోకి.

ఆ ప్రాంతంలో కాలనీ ఒకటి వెలుగులోకి వస్తోంది. ఇప్పుడు సగం సగం లేచిన ఆ కట్టడాలే -ఎందరెందరు రాజమ్మలకో ఆకలి తీర్చే పడకటిండ్లు. సుఖాల పేరుతో రోగాల్ని కొనుక్కునే దురదృష్టవంతులకు ప్రేమనగరులు ...

రాజమ్మ శరీరానికి కట్టిన వెలను చూడడానికిప్పుడు నింగిలో చందమామ కూడా లేడు.

రాజమ్మలాగే నలిగి నలిగి చిరగటానికి సిద్ధంగా వున్న రూపాయి నోట్లు చెమట వాసనలు గక్కుతూ - చేతులు మారాయి.

వాళ్ల 'ఆకలి' తీరింది.

కానీ రాజమ్మ కడుపులో ఆకలి వీరవిహారం చేస్తోంది. దాని ప్రతాపం అక్కడ కాక మరెక్కడ-?!

రాజమ్మ నీరసంగా నడుస్తోంది - చీకట్లో, నిశ్శబ్దంలో శవంలా.

ఎక్కడయినా ఎర్ర టోపి తారస పడుతుందేమోనన్న భయం. తలగొట్టి వెలేస్తాడని కాదు-శరీరాన్నమ్మి కూడ బెట్టుకున్న ఆ నికృష్టపు పైసల్లో కూడా భాగం పడతాడని భయం.

ఇల్లు చేరింది....

నాగరికత తొంగి చూడటానికి, ఆరోగ్యం అడుగు పెట్టటానికి, దర్పం పరామర్శించటానికి, ఐశ్వర్యం రెప్పలు తాటించైనా చూడటానిక్కూడా అసహ్యించుకునేలా వున్నాయి ఆ పరిసరాలు.

ఆ మురికి వాతావరణంలోనే రూపు దిద్దుకుంటున్న కోట్లాది భావి పౌరులు -

ఆ కుళ్లు పరిసరాల్లో తమ బతుకులు వెళ్ళబెట్టుకుంటున్న కోట్లాది ప్రస్తుత పౌరులు-

రాజమ్మ కుండలు వెతికింది ఆశగా. ఉట్టి మీదున్న గిన్నె దించుకుంది ఆబగా. పొయ్యి మీదున్న చట్టి మూత తీసింది ఆకలిగా

ఖాళీ...ఖాళీ...ఖాళీ...

నిర్భాగ్యపు బ్రతుకులానే అన్నీ ఖాళీ... అంతటా ఖాళీ...

వచ్చే కన్నీళ్లు దిగిమింగి గబగబ నీళ్ళు త్రాగింది. కడుపు నిండా. ఖాళీ కడుపులో నీళ్లు బీద అరుపులు చేస్తున్నాయి కీదిలినప్పుడల్లా.

చింకి చాప మీద నగ్నంగా పడుకున్న చంటి దాన్ని కాస్తంత జరిపి - దాని ఒళ్ళు నిమిరింది. పెనంలా కాలుతున్న ఆ పిల్లి ఒంటి మీద - తియ్యని బీద ప్రేమ స్పర్శ. ఆ మూల నేల మీద పడున్నారు పన్నెండేళ్ల పెద్ద పిల్ల, దాన్ని కావిలించుకున్న నాలుగేళ్ల బుడతడు. అందరి మీదా ఆకలి, అనారోగ్యం, ఆధికారికంగా తాండవిస్తూంది.

కుక్కి మంచంలో మొండి కాళ్లతో పడుకొని, ఆరిపోబోతున్న దీపం బుడ్డికేసి అత్యంత నిర్లిప్తంగా చూస్తున్నాడు నర్సిమ్ములు. ఆ చూపుల్లో ఏ భావమూ లేదు....ఈ ప్రపంచమే తనది కాదన్న భావం తప్ప. ఆసుపత్రివాళ్లు తమ ఔదార్యం చాటుకోవడానికి ఎంతో ఆర్భాటం చేసి యిచ్చిన 'కర్రకాళ్లు' మంచం క్రింద మౌనంగా వున్నాయి తమ యజమాని లాగే.

ఆ అవిటి వ్యక్తి రాజమ్మ భర్త.

ఆయన-

నడిరేయి నలిగి నలిగి శవంలా గుడిసెకొచ్చిన కట్టుకున్న భార్యను గుండెల్లో యింకిన కన్నీళ్లతో నిర్లిప్తంగా చూచే అవిటి భర్త -

తమ దాంపత్యం పండించిన పసిపిల్లల ఆకలి కళ్లలోకి సూటిగా చూడలేక నిర్భాగ్యపు బీద తండ్రి.

రాజమ్మ, నర్సిమ్ములు ఒకరినొకరు మౌనంగా చూసుకున్నారు.

రాజమ్మ కడుపులో మండే ఆకటి చిచ్చు నర్సిమ్ములుకు తెలుసు. కానీ - పిల్లలకే చాలీ చాలని గంజి మెతుకులు - నర్సిమ్ములు కడుపులోనూ ఆకటి చిచ్చునే మిగిల్చాయని రాజమ్మకే తెలియదు.

రాజమ్మ జ్వరంతో ఒళ్ళు తెలియని జ్వరంతో ఒళ్ళు తెలియని పసిదాని ప్రక్కలో పడుకుని, అలసటగా కళ్లు మూసుకుంది. ఎంతకు నిద్దుర పట్టలేదు.

నిదుర పట్టని వందల వేల ఆకటి, చీకటి రాత్రుల్లో యిదొకటి!

ధన మదాంధుల గర్వంలా 'గీ'మని కేకేస్తూ - గుడిసెల ప్రక్క రైలు వేగంగా పరిగెడుతున్న శబ్దం.

బీద బ్రతుకులా మౌనంగా పట్టాలు!

నిదుర పట్టని రాజమ్మ మనసు ఆలోచనల పట్టాల వెంట చాలా చాలా దూరం వెళ్లింది.

సంజ రంగులు పడమటి దిక్కుకు వింత సోయగాన్ని పంచి పెడుతున్న చల్లని వేళ.

గువ్వలు గూటికి రివ్వు రివ్వున సాగిపోతున్న రాగాల వేళ.

గత రాత్రి మధుర స్మృతుల్ని మౌనంగా గుండెలో దాచుకుని, ఈ రాత్రికై వేగిర పడుతున్న హృదయాన్ని పదిలంగా కడ కన్నుల దాచుకుంటున్న కొత్తపెళ్లి కూతురు రాజమ్మ తోటలో పని ముగించుకుని లేచింది....

'నిన్ను రెడ్డిగోరు పిలుత్తుండారు -'

'న...న...న్నా...' రాజమ్మ గుండెల్లో తెలియని భయం రెడ్డిగారి గురించి రాజమ్మ విన్నది చాలు - ఆమె బీద గుండెల్లో కలవరం పుట్టించడానికి.

ధనంతో, అధికార దర్పంతో, ఒంటి కొవ్వుతో మదించిన కామందు రాజశేఖర రెడ్డి గారు -తోట మధ్య కొత్తగా కట్టించిన ఖరీదైన గెస్ట్ హవుస్‌లో -పడక్కుర్చీలో విలాసంగా పడుకుని సిగరెట్ కాల్చుకుంటున్నారు.

గుమ్మం దగ్గర - ఎదురు చూస్తున్న గాజుల సవ్వడి.

కానీ - రాజమ్మ బీద గుండె అలజడి ఆ కోర చూపుల కేం తెలుసు - ?

'ఇదిగో - అక్కడే నుంచుంటావేటే - రా - నీకేం భయం లేదు. నీ అందం నా కంటికి నచ్చిందే రాజీ - ఇదిగో ఈ పూటకే కాదు - పెర్మనెంటుగా వుంచేసుకుంటాను - ఆ పాలేరు నర్సిమ్ములు గాడు నీ అందానికి తగినోడు కాదే రాజీ ... రా యిటు - '

ఆ మాటలంటున్నది రాజశేఖర రెడ్డి గాదు - ధనం పొగరు, కులం బలం - అధికార దర్పం -ఒంటి మదం - అలా మాటాడిస్తోంది.

బాటిల్ లోని ఎర్రని ద్రవం మళ్లీ ఓ గ్లాసు వంచుకున్నాడు.

'రా...రాయిటు...రాయే లం...మర్యాదగా రాయే లం....'

రాజమ్మ రెడ్డిగారి మాటలకు వణికి పోతోంది -తుపానుకు చిక్కిన తీగలా.

ఆ చూపుల వేడికి వాడికి గిజ గిజ లాడి పోతోంది. - పులి నోటికి చిక్కిన మేకలా.

పులి పడక కుర్చీ నుండి లేచింది. పంజా విప్పింది. మేక మీద గబుక్కున దూకింది.

భయంతో వణికిపోతున్న రాజమ్మ కళ్ల ముందు నర్సిమ్ములు మెదిలాడు. తీయని మొగుడు ప్రేమ మనసులో కదిలింది. రెడ్డిగారి కౌగిలి కాలనాగై చుట్టుకొని కాటు వేయించుకున్న మంగమ్మ మెదిలింది. చెరువులో దుమికి కుళ్లును కడుకున్న రంగమ్మ మెదిలింది. కట్టుకున్న వాడికి, కన్న వాళ్లకూ దూరమై పిచ్చిదయిన సావిత్రి మెదిలింది.

మంగమ్మ ... రంగమ్మ ... సావిత్రి...

తనూ మరో మంగమ్మ, రంగమ్మ, సావిత్రి కాకూడదు ... కా...కూ...డ...దు.

అంతే!!!

నడుముకు కట్టుకున్న కొడవలి సర్రున లాగింది.

రుద్ర కాళియై కండ్ల చండ్ర నిప్పులు కురిపించింది.

అనుకోని, కలలో కూడా ఊహించని ఈ సంఘటనకు రెడ్డిగారు ఖంగు తిన్నారు. బీద జనంలో లొంగుబాటు తప్ప తిరుగుబాటు చూడని కామందుకు కాళ్లు వణికాయి.

పులి పంజా ముడిచి పడక కుర్చీలో కూల బడింది.

అవును. అది పులి కాదు. కేవలం కాగితం పులి.

రాజమ్మ తిరిగి చూడకుండా ఉరుకులు పరుగుల మీద గుడిశెకొచ్చి పడింది. రాజమ్మకు యింకా గుండె దడ తగ్గనేలేదు. తను ధైర్యం చేసి కొడవలి తీయకుంటే – 'అమ్మో ... తన బ్రతుకు బండ లయ్యేది. నర్సిమ్ములు మావ కన్నేయం జర్గి పోయేది...'

'ఈ సంగతి మొగుడికి జెప్పటమా ... మానటమా'– చెపితే ఒక బాధ! చెప్పకుంటే మరొక బాధ...

ఎంత రాత్రి గడిచినా నర్సిమ్ములు గుడిశెకు రానేలేదు. ఈ పాటికి రావసిందే. రాజమ్మ మనసు కీడును శంకిస్తోంది.

'రెడ్డి గోరి పొలం కాడే మాసూలుకు కాపలున్నా డేమో....!' మళ్లీ అదే మనసే తనకు తానే సర్ది చెప్పుకుంటోంది.

కాపలాలు, కష్టాలు బీదలవి! ధాన్యాలు, దర్జాలూ కామందులవి!!

రాజమ్మ నర్సిమ్ములు కోసం అలా ఎదురు తెన్నులు చూచి చూచి.. అలసిన మనసూ, శరీరమూ, నిద్రలోకి జారుతున్నాయి.

అర్ధరాత్రి పల్లెమాటు మనిగినవేళ– ఎవరో రాజమ్మను హఠాత్తుగా మెడరెక్కలు విరిచికట్టారు. క్షణంసేపు రాజమ్మ పీడకలేమోననుకొంది. కాదు... కాదు... భయంకర వాస్తవం.

ఎవరు.... ఎవరు....

దీపం 'ఫువ్' మని ఊదారు. చీకటి ... కారు చీకటి.

అమానుషంలాటి, అత్యాచారం లాటి కటిక చీకటి.

మరుక్షణం రాజమ్మ నోట గుడ్డలు కుక్కారు. అపుడు ఎలుగు బంటు బయట కెళ్లి – బయటి పులి లోపల కొచ్చింది.

దారుణం...మహా దారుణం ... అమానుషం ... రాక్షసం... మానవ జాతి చరిత్ర సిగ్గుతో తల వంచుకోవాల్సిన దౌర్భాగ్య క్షణం...

ధనం దోచుకుంది బీదత్వాన్ని!

దారుణం...మహా దారుణం ... అమానుషం ... రాక్షసం... మానవ జాతి చరిత్ర సిగ్గుతో తల వంచుకోవాల్సిన దౌర్భాగ్య క్షణం...

ధనం దోచుకుంది బీదత్వాన్ని!

దౌర్జన్యం దోచుకుంది అసహాయతను!!

మదం కొల్లగొట్టింది మాన ధనాన్ని!!

పురుషాహంకారం కాటేసింది స్త్రీత్వాన్ని!!!

రాజమ్మ ఆ క్షణంలో నిజంగా నిస్సహాయురాలు .. అబల.

రాజమ్మ ఆ క్షణంలో నిజంగా నిస్సహాయురాలు .. అబల.

చరిత్రలో మరో పుట రక్త పంకిలమయింది.

సిగరెట్ వెలిగించాడు విలాసంగా.

ఆ వెలుగులో పంజా విప్పిన పులి..రా..జ..శే..ఖ..ర..రె..డ్డి!

పులి రాజమ్మ కేసి ఓ చూపు విసిరింది. ఆ చూపు –

మేకను కర్కశంగా చీల్చి చెండాడి చంపి కసి తీర్చుకున్న పులి లాటి చూపు.

తిరుగుబాటును బలవంతంగా లొంగదీసుకుని గర్విస్తున్న విషపు చూపు.

ఎదురుగా నేలమీద దిగంబరంగా, దీనంగా, కొల్లగొట్టబడిన స్త్రీత్వంలా, పురుషాహంకారానికి బలి పశువులా – నిర్భాగ్యురాలు రాజమ్మ!

పులి వెళ్లిపోయింది పగదీర్చుకుని.

రాజమ్మకు దుఃఖం ఒక్కసారిగా కట్టలు తెంచు కుంది. అయినా – ఎగజిమ్ముకుని వస్తున్న దుఃఖోద్వేగము నోటకుక్కిన గుడ్డల వెనుక ఆగక తప్పింది కాదు.

ఇవుడో మరు క్షణంలోనో నర్సిమ్ములు వస్తాడు. జరిగిన దారుణం కళ్ళ ముందు చూసి–గుండె మండి–నిజంగా ఉగ్రనరసింహుడై పోతాడు. పగ బట్టిన వీరునిలా తిరగబడతాడు.

కానీ–

గొర్రె కొండను ఢీకొంటే ఫలితం ?

రాజమ్మలో దుఃఖం, తన పరిస్థితికి అవమానం, . . నర్సిమ్ములకు ఏమవుతుందోనన్న భయం . . . తన బ్రతుకు యిలా బండలయినందుకు బాధ . . . దిగులు . . కసి . . కోపం . .

రాజమ్మ ఏడ్చి, ఏడ్చి పడిపోయ్యింది అలానే అర్ధనగ్నంగా. అలానే నిస్సహాయంగా. అలానే బలి పశువుగా . . . . .

తెల్లవారింది.

తొలి వెలుగు రాజమ్మ బలైన దారుణాన్ని క్షణాల్లో ఊరందరికీ చెప్పింది.

మలివెలుగు ఆ దారుణంతో పాటు మరో దారుణాన్ని మోసుకొచ్చింది.

రాజమ్మకు జరిగిన అన్యాయానికి, అమాను షానికీ కడుపు మండి – గుండె రగిలి – ఉగ్ర నరసింహుడై రెడ్డిగారి యింటి మీదకురికిన నరిసి మ్ములును . . . రెడ్డిగారు 'మెపుడు కుక్కల' కట్టి పడేసి– కొరడాతో చర్మం చిట్లేలా, రక్తం కాల్వలు కట్టేలా చావబాది–ఇంకా కసిచావక జుట్టూ, మీసం గొరిగించి గాడిద పైన ఊరేగించారని.

ఆ క్షణంలో–

అన్యాయానికి కడుపు మండినా–ఎన్నో బీద గుండెలు కన్నీళ్లు దిగమింగుకున్నాయి. పొంగులెత్తె రక్తం – సంఘటిత శక్తి లేక – కేవలం పిడికిళ్లు బిగుసుకున్నాయి.

ఆ రాత్రి–

ఊరంతా మాటుమనిగిన వేళ–

సరిగ్గా గతరాత్రి అన్యాయం రెక్కలు విప్పి ప్రళయ నృత్యం చేసిన వేళ–

ఒక నిండు జీవితం బలిపశువుగా మారిన వేళ–

సరిగ్గా అదే వేళకు–రాజమ్మ, నర్సిమ్ములు ఊరొదిలేశారు తరగని కన్నీళ్లతో, మరువలేని అవమానంతో, తిరిగిరాని మానధనంతో.

విరిగిన బ్రతుకు బండిని గతుకుల బాటలో లాగుకుంటూ పట్నం చేరుకున్నారు.

నర్సిమ్ములు రిక్షా యెక్కాడు.

రాజమ్మ – తనను వెంటాడే – వేటాడాలని చూసే మగచూపుల్ని జాగ్రత్తగా ఎదుర్కొంటూ రెక్కలు ముక్కలు చేసుకుంది.

అర్ధాకలితో సరిపెట్టుకోకతప్పని కరకు పగల్తో–

పస్తులతో ఎప్పటికీ తెల్లవారని కాళరాత్రులతో–

అనారోగ్యం శరీరాన్ని మోసంగా కొరుక్కు తిన్న నెలలు – సంవత్సరాలతో – కాళ్లు విరిగిన కాలం క్షణమొక యుగంలా. . . . . . . పదేళ్లు తిరిగింది.

ఈ పదేళ్లలో –

రాజమ్మ నలుగురు పిల్లలకు తల్లయ్యింది.

ఆకలీ పెరిగింది . . అవసరాలూ పెరిగాయి. కానీ ఆదాయం పెరగలేదు. అందుకే –

రెండు పూటల తిండి – ఒంటి పూటకూ,

గంజి మెతుకులు – గంజి నీళ్లకూ,

ఇరుకువాడ నుంచి – మురికివాడకూ –

ఇదీ పదేళ్లలో రాజమ్మ, నర్సిమ్ముల ప్రగతి.

. . . . . . . . అప్పుడప్పుడు విడిచీ . విడిచీ వస్తున్న జ్వరం – వరుసగా నాలుగు రోజులుగా కుక్కి మంచంలో పడేసింది నర్సిమ్ములును.

ఏరోజుకారోజు రిక్షా చక్రం తిరుగుతునే తప్ప – బ్రతుకు చక్రం తిరుగని బీదబ్రతుకులు వరుసగా నా . . లు . . గు రోజులు మంచమెక్కితే – యింకే ముంది ?

'ఇయ్యాల కొంచం నెమ్మదిగున్నాది . . రికిసా యేత్తానే–' నీరసంగా లేచి, కుక్కి మంచంలొంచి దిగాడు నర్సిమ్ములు. తల కాస్తాంత తిప్పిన ట్లయ్యింది.

భార్యగా వారించాలని వున్నా, మరింత విశ్రాంతి తీసుకోమని చెప్పాలని వున్నా–ఆకలితో అలమటించే నలుగురి పిల్లల తల్లిగా'వద్దని'చెప్ప లేకపోయింది.

– ఆకలికి తోడు రెండో పిల్లకు జ్వరం – నాల్గోవాడికి విరేచనాలు . . వాళ్ల మందు . . మాకులకూ పైసలు కావాలి.

ఆకలీ, అవసరమూ నర్సిమ్ములును నీరసంతో కూడా రిక్షా యెక్కించాయి !

అదే ఆకలీ . . అవసరమూ రోగిష్టి పిల్లలను నిర్దయగా వదిలి రాజమ్మనూ పనిలోకి పంపించాయి!

ఐదంతస్తుల హోటల్ మేడ దగ్గర యిసుక తట్టలు మోసే పనికి వెళ్లింది రాజమ్మ – మిగతా ముగ్గురు పిల్లల్నూ పూరి గుడిసెనూ, ఆకలినీ, అనారోగ్యాన్నీ పెద్దపిల్ల సంరక్షణకు వదిలేసి

మేస్త్రీ 'మగ కోరికను'సుతారంగా తిరస్కరించి నందులకు, అహం దెబ్బతిని – రాజమ్మ రక్త మాంసాలు తింటున్నాడు పనిమీరుతో.

నిప్పులు చెరిగే మధ్యాహ్నం వేళ, గుండెలు మండే కబురు మోసుకొచ్చాడు ఆదెయ్య.' ఇగో రాజమ్మోవ్! గోరం జరిగిపోనాది తల్లీ– ! వోవరు బిడిజి డౌసల్ల మన నర్సిమ్ములు రిగిసా పట్టుదప్పి –యెదరగుండా జోరుగా వత్తున్న లారీకి సి గుద్దె సిందు– యెవరో దర్మమెవులు పెద్దాసుపత్రికి తీస్కె ల్లినారు – నేనిటు వురికి వచ్చినానే తల్లీ – '

'ఆ !!!'

రాజమ్మ ఇసుక గంప జారిపోయింది. తలనిండా, చిరిగిన చీరనిండా యిసుకే. నీరసంగా కుక్కి మంచం దిగిన నర్సిమ్ములు మెదిలాడు. రక్తపు మడుగులో మాంసపు ముద్దగా మారిన కట్టుకున్నవాడు మన సులో కదిలాడు.

రాజమ్మ పిచ్చిగా ఏడుస్తోంది. ఏడుస్తూ పరుగెడుతోంది ఆస్పత్రికేసి

దిక్కులేని రాజమ్మ. ఏ దిక్కూ తోచని పిచ్చి తల్లి రాజమ్మ.

ఏడుస్తూ దయనీయంగా పరిగెడుతున్న తల్లి వెంట – బిక్క మొగాలతో, వెక్కిళ్లతో ఆ బీద తల్లి సంతానం.

రిక్షా చక్రం తిప్పి – సంసార శకటాన్ని యీడ్చే నర్సిమ్ములు – రెండు కాళ్లు విరగ్గొట్టుకొని – రెండు నెలలు ఆస్పత్రి మంచ మెక్కాడు.

ఆరు ఆకలి కడుపులు –

ఒక్కొక్క కడుపులో లావాలను చిమ్మే అగ్ని పర్వతాల్లా ప్రజ్వరిల్లే ఆకలి. కానీ – ముక్కలు చేసుకునే రెండు రెక్కల్లో ఓ రెక్క శాశ్వతంగా విరిగింది. అయినాసరే – బ్రతకాలి ! బ్రతకాలి !! బ్రతకాలి !

ఎలా ? ఎలా ? ? ఎ . . లా ?

అప్పుడే –

రాజమ్మ రాజేశ్వరయింది.

చిరుగు చీరల రాజమ్మ టెరిలిన్ చీరల రాజేశ్వరయ్యింది.

చెమట వాసనలు సెంటు వాసనలుగా మారాయి.

కలిమి కలిగిన కామందు కన్నుమిన్ను గానక రమ్మన్నందుకు – కాళికావతారియై కొడవలెత్తిన రాజమ్మ – రాజేశ్వరిగా మారి కాసులకు శరీరాన్ని అమ్ముకుంటోంది.

పూరిగుడిశె – మొగుడు – పిల్లలు – ఆకలి – అనారోగ్యం – కూలిబతుకు తప్ప మరోలోకం తెలియని రాజమ్మ – రాజేశ్వరిగా 'రంగనాయకమ్మ కంపెనీ' లో జీవితానికి మరో అంచు చూస్తోంది.

సమాజంలో నిత్యం అడుగడుగునా జరుగుతున్నట్లుగానే – శరీరాలకు విలువ కడుతున్న ఆ కంపెనీలోనూ అణువణువునా దోపిడీయే.

క్షణం క్షణం హింస – – వర్ణన కందని మానసిక వ్యధ . . కుళ్లు . . కంపు.

అక్కడ నడత, నగువు, తనువు .. సర్వం కృత్రిమం. ఆ జీవితమే కృత్రిమం.

ఈరెండు నెలల్లో రాజేశ్వరి – ముప్ఫైఏళ్ల రాజమ్మ కంటే వేల రెట్లు జీవితాన్ని చదివింది. కానీ – గుండె లోతుల్లో రాజమ్మగానే మిగిలింది.

తను ఆస్పత్రి మంచమెక్కిన తర్వాత సంసారం యెలా గడుస్తున్నదీ అని నర్సిమ్ములు నోరువిప్పి అడగనూ లేదు – రాజమ్మ పెదవి విప్పి చెప్పనూ లేదు.

కానీ – మారుతున్న రాజమ్మ రూపమే అడగని ప్రశ్నకు చెప్పని జవాబు.

నర్సిమ్ములు కర్రకాళ్లతో గుడిసెకు వచ్చాడు. ఇపుడు నర్సిమ్ములుకు ఏ పనీపాటా లేదు. ఏ మాటా మందలింపు లేవు. ఏ నవ్వూ ఏడుపూలేదు.

నిశ్శబ్దం – నిర్లిప్తత. భావరాహిత్యం – శూన్య దృక్కు.

కాలం బరువుగానే మరింత ముందుకు జరిగింది.

ఇపుడు రాజమ్మ రాజేశ్వరి కాదు – వట్టి రాజమ్మే.

స్థలం రంగనాయకమ్మ కంపెనీ కాదు – శ్రీ నీడల్లో రోడ్డుప్రక్క.

రాజమ్మదిపుడు మగచూపుల్ని నిలవేసే అందం కాదు. ఆకలి కోరికలకు చిక్కిన రూపం.

అందం లేదు. ఆరోగ్యం లేదు. శాంతి లేదు. సుఖం లేదు.

ఉన్నదల్లా ఒక్కటే. ఆకలి . . ఆకలి.

ఆరుగురినీ వేటకుక్కలా తరుముతూ నిర్దాక్షిణ్యంగా వెంటాడుతున్న ఆకలి. . . . . . . . . . .

రాజమ్మ ఆలోచనలతో అలసి సొలసి మూగన్నుగా కన్నుమూసింది. పాపం ఆ కలత నిద్రలోనే ఆ జీవికి కాస్తంత విశ్రాంతి.

'దన్ __ '

బూటుకాలి తోపుకు గుడిశె తడికవాకిలి పెళ్లున వూడిపడింది. రాజమ్మ హఠాత్తుగా కన్ను తెరిచింది.

ఎదురుగా రెండు ఎర్ర టోపీలు – – ఎర్ర టోపీల క్రింద కాకీ బట్టలు.

'రాయే లం . . . టోజోరుగా మారానిలా పడుకున్నావ్ – '

'లెగులెగే పోకిరి లం . . . అట్టా సూస్తావేమే పత్తిత్తులా– '

ఎర్ర టోపీలు ఆనందంగా బూతులు తిడుతున్నాయి.

రాజమ్మ జీవితంలోనూ యిది మామూలయి పోయింది. రాజమ్మ రోడ్డుప్రక్క తన శరీరాన్నమ్మి సంపాదించుకున్న ఆ 'నికృష్టపు సొమ్ములో' – మహారాజుల్లా భాగం పడుతూనే అప్పుడప్పుడూ యిలా వచ్చి స్టేషనుకు తీసుకెళ్లి – దొంగ కేసులు బనాయించి, కోర్టులకు లాక్కెడుతుంటారు. అలా వాళ్లు కేసులు చూపాలని చట్టమట.

ఆ చట్టానికి యిలా ఎందరెందరో రాజమ్మలు బలి !

పిల్లవాడు లేచి ఏడుపు లంకించుకున్నాడు. రాజమ్మ తల్లి గుండె కరిగింది. గభాలున లేచి వాన్ని గుండెల కదుముకుంది. బీదతల్లి మనసు ఆ స్పర్శకు పులకించింది.

'పిల్లనాయాలి మీద అంత పేముండేదానవు – రోడ్డు కెందుకెక్కినావే గుంటా – 'కాకీ చొక్కాల వికవికలు – ఎర్ర టోపీల పక పకలు.

రోడ్డెక్కింది ఆ కన్నతల్లికి ప్రేమ లేక కాదు – తను కన్నవారి ఆకలి చూడలేకని ఆ టోపీలకు వివరంగా చెప్పినా అర్థం కాదు. . . అర్థం చేసుకోరు.

రాజమ్మ పోలీసులతో బయటకు నడిచింది. నడుస్తూ కుక్కి మంచంలో పడుకున్న అవిటి భర్తకేసి చూసింది.

నిశ్శబ్దంగా చూస్తున్న శూన్యం నిండిన ఆ కళ్లలో ఏదో తడి.

రాజమ్మకు గుండె కదిలింది ఆవేదనతో, అనురాగంతో. కన్నీళ్లతోనే పిల్లలకూ, భర్తకూ వీడ్కోలు చెప్పి తడబడే అడుగులతో – కాకీ దుస్తుల నడుమ నిర్లిప్తంగా నడచింది.

కటకటాలు . . . . .

ఇనుప కటకటాలల వెనుక రాజమ్మలు మంగమ్మలు, సీతమ్మలు, అనసూయలు. . . . ఒక్కొక్కరికీ ఒక్కో చరిత్ర వుంది. వినేవాళ్ల గుండెలు – రాతివైనా సరే కరిగించగల దయనీయగాధ వుంది.

దోపిడీకి, దౌర్జన్యానికి గురైె చరిత్ర పుటలకెక్కని దీనగాధ వుంది.

సంఘటనలు వేరువేరుగా వున్నా, పుట్టి పెరిగిన గడ్డలు దూర దూరంగావున్నా – అందరి జీవితాలకూ ఓ సంబంధం వుంది. అందరి కథలకూ ఓ అనుబంధం వుంది.

ప్రారంభం ఏదైనా అన్ని కథలకూ ముగింపు ఒక్కటే.

ఆకలి . . ఆకలి. . తీరని ఆకలి.

కాళ రాత్రి తెల్లవారింది.

కోర్టులో ఎవరెవరు ఏ అబద్ధాలు దేవుడి పేరు మీదుగా చెప్పాల్సింది పోలీసు స్టేషన్లో రిహార్సల్సు జరిగాయి. అలా చెప్పమని ఎదురు తిరిగితే – ? ఏమవుతుందో వారందరికీ తెలుసుకాబట్టి ఎదురు తిరగరు. అది అంతే !

పోలీసు వ్యాను కోర్టుకు చేరింది.

వరుసగా బోనెక్కారు. పవిత్రమైన న్యాయస్థానంలో – స్టేషన్లో చేయించిన రిహార్సల్సు బుద్ధిగా, పొల్లుపోకుండా ఒప్పచెప్పారు.

న్యాయమూర్తి ఆశ్చర్యంగా విన్నారు.

తీర్పు – ఒక్కొక్కరికీ పదిరోజులు జైలుశిక్ష. తీర్పు విని ఎవ్వరూ గుండెలు బాదుకోలేదు. కనీసం ఏడవనూ లేదు. పోనీ సంతోషించారా ? వారి జీవితాల్లో ఏడుపుకూ నవ్వుకూ మధ్యనున్న సరిహద్దు చెరిగి చాల కాలమయింది.

కోర్టు ఆవరణలో తలవంచుకు నిలబడ్డారు.

చుట్టూ జనం. నవ్వులు. . వెక్కిరింతలు. . కారుకూతలు. . బూతులు. . రోత జోకులు. వారెటువంటివారో మధ్యన తలవంచుకు నిలబడ్డ వారందరికీ బాగా తెలుసు. కాని వారు గట్టుమీద నున్నారు.

రాజమ్మ మనసులో గుడిశె, పిల్లలు, అవిటి భర్త మెదిలారు.

కళ్లు చెమరాయి. కన్నీరు తుడుచుకుని వ్యాను ఎక్కుతూ అటు చూసింది. ఎదురుగుండా మనస్సును కలచివేసే భయంకర దృశ్యం.

కాళ్లూ వేళ్లూ, చేతులూ, ముఖమూ వికృతంగా తినేసిన కుష్టు...

అసహ్యం . . . చీదర. . . రోత.

జనం ఛీ ఛీ అంటూ చీదరించుకుంటుంటే – ఆకలి కోరలకు చిక్కి అడుక్కుంటున్నారు.

'వారెవ్వరో' రాజమ్మకు తెలుసు. మంగమ్మకూ, సీతమ్మకు, అనసూయమ్మకూ తెలుసు.

పదేళ్ల క్రితం రంగనాయకమ్మ కంపెనీలో. . .

ఐదేళ్ల క్రితం చీకటి వెలుగుల శ్రీ నీడల్లో. . .

ఇపుడు ఈభయంకర రోగంతో జీవచ్ఛవాల్లా. .

రేపు. . రేపు. . నికృష్ట శవాలుగా కుళ్లి. . కుళ్లి నడిరోడ్లపై దిక్కులేకుండా. . . అందరి గుండెలూ భయంతో గుబగుబలాడాయి.

రేపు. . రేపు. . తామూ అలానే . అ. . లా. . నే. .

ఊహకే . . కేవలం ఊహకే సుడిగాలిలో ఒగుడాకులా వణికిపోయింది రాజమ్మ.

వ్యాను జైలు కేసి కదిలింది. జైల్లో పది రోజులు. .

జైలు బయట పదిరోజులు గుడిశెలో ఐదు ఆకలి ప్రాణులు –

కొరుక్కు తినే రక్కసి కోరల ఆకలికి బక్క చిక్కిన శరీరాల్ని ఆహుతి చేసుకుంటూ ఐదు జీవులు –

లేదా ? లేదా ?? ఆ జీవుల ఆకలి తీరేదారే లేదా.

. లేదా – ??

ఉంది !!

రాజమ్మ పెద్ద కూతురి వయస్సు పధ్నాలుగు.

అవునవును. . ప. ధ్నా. . లు. . గు.

ఆ కుటుంబం ఆకలికి ఆహుతి కాకుండా వుంచటానికి ఆ వయస్సు చాలదూ ? !

చాలు ! ! !

●



"ఈ స్పేర్ పార్టుల వ్యాపారం ఎప్పట్నుండి మొదలు పెట్టారు?" సతీష్‌ను అడిగాడు హరీష్.

"నా కారు చెట్టుకు గుద్దేసినప్పటి నుండి!" బదులిచ్చాడు సతీష్

—కె. జనార్దన్

Youth forum

K.V.Rao

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. Originating from the word 'sati', which in sanskrit language means 'a strip of cloth', and anglicised from 'sadi',(which in Prakrit language is refered to 'sadia'), the origin of the saree is shrouded in antiquity.
2 Innumerable references of this draped garment and style have been made at every stage of Indian civilisation and history. In Mahabharat, circa 900 BC, mention of Draupadi's saree is a significant clue about the existance of this apparel.
3. It is the 'dhoti', the male attire which is believed to have preceded the saree or rather is an inspiration behind this apparel.
4. Sculptured remains at Karla, Khajuraho and Konark show that in ancient times, the Indian woman's saree was of a shorter form. It covered the lower part of the body and the rest shielded by an odhni decorated with jewellery. It was the increasing length of the traditional odhni which took the shape of the saree. In the Amaravati and Nagarjunakonda statue women wore sarees with girdles ("vaddanam"), while Gandhra sculptures reveal saree worn in two pieces - one part wrapped around the waist, pleated and tucked at the back, while the other had a free end thrown over the shoulder, generally referred as the chadar.
5. Literary sources substantiate the fact that Benarsi saree was first worn by Noorjehan, the bride of Jehangir. Noorjehan also demonstrated her talent in embroidery on Benarsi silks as a hobby. The art of weaving Benrasi sarees was encourged by Muslim rulers of India.
6. Women in India are traditionally clad in sarees. The saree in every region differs in texture, weave, colour, workmanship and its mode of being draped. This gives the woman a distinctive identity, representing the community she belongs to. Rajasthani women have a long skirt, sleeved tunic and a dupatta thrown over the shoulder from behind to cover the head, known as ghunghat - essentially a 3 piece apparel.
7. Gujarathi women wear the saree in the usual way except that the pallu is brought over the shoulder to the front.
8. Tamil Brahmins and the Maharashtrians wear traditional 9 yard saree. A portion of this is draped between the legs like a man's dhoti.
9. Keralite style is called Mundu Veshti and it is a 2 piece saree. One is draped around the waist, while the other is taken over the shoulder.
10. Coorgi method literally is a reverse of the usual style with the pleats at the back.
11. Bengalees wear a very long pallu thrown over the left shoulder, taken across the back, brought forward from under the right arm and thrown over the left shoulder again.
12. Assameese women wear two piece mekhala-chadar. The lower half is pleates arou the waist. The upper half is tucked at the waist band and draped across from the front and thrown over the left shoulder.
13. Sarees are best made up of silk or/and cotton. Harappa excavations have indicated the existance of cotton cloth in those days. Various syntheti materials like nylons etc can be used to make sarees.
14. Some special sarees from Paithan in Aurangabad have a distinct style of its own in silk with exquisite gold ornamentation on the pallus with silk brocaded motifs, like the frescoes of Ajanta. Hence the name.
15. Silk sarees are produced all over India, but notably in Benares, Assam Karnataka (Mysore etc), Andhra (Venkatagiri) etc.
16. Benarsi sarees are known for their brocades (kinkhab)-usually of gold colored and silk threads with very attractive floral designs. The Benarsi brocades are India's most gorgeous and most fascinating silk sarees
17. Chikan sarees date back to the golden age of King Harshavardhana and are from Lucknow, Benares and Allahabad. Mostly plain colored with white embroidery that shows up in relief.
18. If you don't know the answer ask the ladies in the house !
19. Venkatagiri, Peddapuram, Pochampalli, Dharmavaram, Gadwal, Uppada, Sangareddy, Armoor, Narayanapet etc are from Andhra Pradesh.
20. Mysore silk sarees are still considered the 'queen' of all Indian saree



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam
Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'S & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**